తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM విజయవాడ : fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 87 పేజీలు: 10+4 వెల: 6.50






సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా పద్మ పురస్కారం అందుకుంటున్న నటుడు అజిత్, డా దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి

# 'పద్మా' పురస్కారాలు

>> మందికి పద్మశ్రీ పురస్కారాలను కేంద్రం ప్రకటించిన విషయం తెలిసిందే. వీరిలో నేడు దాదాపు సగం మందికి పురస్కారాలను ప్రదానం చేశారు. మిగతా వారికి త్వరలో ప్రదానం చేసే అవకాశం ఉంది.

**బాలకృష్ణను అభినందించిన, సినీ,రాజకీయ ప్రముఖులు**

సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మభూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము చేతుల మీదుగా బాలయ్య పద్మభూషణ్ పురస్కారం అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. పద్మ అవార్డుల ప్రదానోత్సవానికి బాలకృష్ణ తెలుగుదనం ఉట్టి పడేలా పంచె కట్టుతో హాజరయ్యారు. మరోవైపు నటుడిగా సినీ రంగానికి బాలకృష్ణ సేవలను గుర్తించి కేంద్రం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించింది. ఈ సందర్భంగా పలువురు రాజకీయ,సినిమా ప్రముఖులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎం.ఎల్.ఏ నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ పురస్కారాన్ని రాష్ట్ర పతి ద్రౌపది ముర్ము చేతులమీదుగా అందుకున్న సందర్భంగా పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నరసింహులు, అరవింద్ కుమార్ గౌడ్ తమ శుభాకాంక్షలను తెలియజేసారు.సాంఘిక, పౌరాణిక, జానపద చిత్రాలలో తన నటనతో అన్ని తరాల ప్రేక్షకులను మెప్పించి, తనకు తానే సాటి అని నిరూపించు కొంటూ ముందుకు సాగుతున్న నట సింహం నందమూరి బాలకృష్ణ అని అన్నారు.

# వచ్చే మార్చి నాటికి పూర్తి

>> కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఫిషింగ్ హార్బర్ పనులు వేగంగా ముందుకు కదులుతున్నాయని స్పష్టం చేశారు. ఆ క్రమంలోనే పోర్టులో, ఫిషింగ్ హార్బర్ల పురోగతిపై తాము ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక మంత్రి కొల్లు రవీంద్ర,జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని మంత్రి వివరించారు. ఒక సీ మౌత్ సమస్యను టెక్నికల్‌గా పరిష్కరించేందుకు చెన్నైకి పంపించాం...అది మరో 45 రోజుల్లో వస్తోందన్నారు. అది వచ్చిన తర్వాత సీ మౌత్‌ను సైతం పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మచిలీపట్నంలోని జిల్లా కలెక్టరేట్‌లో ప్రధాని పర్యటన సందర్భంగా ఏర్పాట్లపై మంత్రులు వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,బిసి జనార్ధనరెడ్డి,వాసంశెట్టి సుభాష్‌తో పాటు జిల్లాలకు చెందిన ఎంఎల్ఎల సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర,వాసంశెట్టి సుభాష్,బిసి జనార్ధనరెడ్డిలు మాట్లాడుతూ మే 2వ తేదీన జరిగే అమరావతి పున:ప్రారంభ పనులకు ప్రధాని నరేంద్రమోడీ శంఖుస్థాపన చేయనున్నారన్నారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిపై కుట్రలు చేశారని మండిపడ్డారు. ప్రజల ఆకాంక్షల మేరకు మళ్లీ అమరావతి పనుల్ని వేగవంతం చేస్తున్నామన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి ప్రజలు పెద్ద ఎత్తున ప్రధాని కార్యక్రమానికి తరలి రానున్నారన్నారు.

కృష్ణాజిల్లా నుండి లక్ష మంది జనం వస్తారని అంచనావేస్తున్నామన్నారు. సభకు విచ్చేసిన ప్రజలకు అన్ని రకాల సదుపాయాలు కల్పించేలా అధికారుల్ని సన్నద్ధం చేస్తున్నామని చెప్పారు. రాజధాని అమరావతి నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. గతంలో విశాఖ కేంద్రంగా ప్రధాని లక్ష కోట్ల పెట్టుబడులకు శ్రీకారం చుట్టారన్న విషయాన్ని ఈ సందర్భంగా మంత్రులు గుర్తు చేశారు. ఇప్పుడు ప్రజా రాజధాని మన రాజధాని అమరావతి నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతున్నారని చెప్పారు. అన్ని ప్రాంతాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు.రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో రాష్ట్రానికి మంచి రోజులు వచ్చాయన్నారు. మహిళలు ముందుకు వచ్చి రాజధాని కోసం పోరాటం చేశారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. గత సిఎం వైఎస్ జగన్...వారిపై పోలీసులతో దారుణంగా దాడులు చేయించారని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ అమరావతి రావడం శుభపరిణామమని చెప్పారు. రాజధాని లేని రాష్ట్రంగా మన రాష్ట్రం ఉందని తెలిపారు. జగన్ మూడు రాజధానుల పేరుతో అమరావతిని నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అమరావతి పనర్నిర్మాణం కార్యక్రమంలో ప్రజలందరూ భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా మంత్రి అనిత పిలుపునిచ్చారు.

# శ్రీవారి సేవకుల్లో వినూత్న మార్పులు

>> టిటిడి తీసుకువచ్చింది. ఈ మార్పులు ఈనెల 30న కొత్తగా రూపొందించిన అప్లికేషన్ ద్వారా అమలులోకి రానుంది.

**రేపు జూన్‌నెల కోటా విడుదల:**

శ్రీవారిసేవ స్వచ్ఛందసేవ జూన్‌నెలకు సంబంధించి ఆన్‌లైన్ కోటాను టిటిడి రేపు విడుదల చేస్తోంది. తిరుమల, తిరుపతిలో జనరల్ శ్రీవారిసేవ చేయడానికి ఉదయం 11గంటలకు ,నవనీతసేవ మహిళలకు మాత్రమే మధ్యాహ్నం 12గంటలకు, పరకామణిసేవ పురుషులకు మాత్రమే మధ్యాహ్నం 1గంటకు, గ్రూప్‌లీడర్ సేవ కొత్తగా ప్రవేశపెడుతున్నారు-రేపు మధ్యాహ్నం 2గంటలకు విడుదల చేస్తున్నారు.

**గ్రూప్ లీడర్లుగా సీనియర్ సేవకులు:**

టిటిడిలో కొత్తగా ప్రవేశపెడుతున్న ఈ సేవలో గత రెండుసంవత్సరాలుగా పదవీవిరమణ చేసిన ప్రభుత్వ ఉద్యోగులు సేవలో పాల్గొంటున్నారు. 45సంవత్సరాల నుండి70సంవత్సరాల వరకు వున్న వాళ్లు నమోదు చేసుకోవచ్చు. వీరిని 'గ్రూప్‌లీడర్లు'గా పిలుస్తారు. వీరు 15రోజులు, ఒకనెల,లేదా మూడునెలలు వ్యవధిలో సేవ చేయడానికి ఆన్‌లైన్‌లో దరఖాస్తు ఎంపికచేసుకోవచ్చు. గ్రూప్‌లీడర్లుగా నమోదు చేసుకున్న వాళ్లు శ్రీవారి సేవకుల సేవలను పర్యవేక్షించడం, సేవకు వారి హాజరు తీసుకోవడం, ప్రతి ఒక్క సేవకునికి/సేవకురాలి పనితీరును మూల్యాంకనం చేయడం వంటి బాధ్యతలు నిర్వహిస్తారు. ఇదిలా ఉండగా పరకామణిసేవలో ఇదివరకు కంటే ఇప్పుడు పదవతరగతి చదివిన పురుషులకు అవకాశం కల్పించారు. ఈ సేవలో పాల్గోనేందుకు ఆన్‌లైన్‌ద్వారా దరఖాస్తుచేసుకుని అప్లికేషన్ నమోదు చేయాలి. వారివారి పేర్లు బుక్‌చేసుకోవాలి.

# సిఐడి అధికారులు

>> సోమ,మంగళ వారాల్లో ఆయన్ను సిఐడి కస్టడీకి అనుమతిస్తూ ఇటీవల విజయవాడ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ముంబయికి చెందిన సినీనటి కాదంబరి జెత్వానీ,ఆమె కుటుంబ సభ్యులపై అక్రమ కేసు బనాయించి వేధించిన కేసులో పిఎస్ఆర్ ఆంజనేయులు అరెస్టయ్యారు. ప్రస్తుతం విజయవాడలోని జిల్లా జైల్లో రిమాండు ఖైదీగా ఉన్నారు.

# 3 రోజులు వర్షాలు

>> లతో కూడిన వర్షాలు పడొచ్చని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండి కూర్మనాథ్ పేర్కొన్నారు. రేపుఅనగా మంగళవారం రోజు శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడు, ఏలూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురుస్తాయని అంచనా వేస్తున్నారు. ఇక,ఎల్లుండి కూడ పలు జిల్లాల్లో ఇదే పరిస్థితి కొనసాగుతోంది పేర్కొన్నారు. మరో వైపు నిన్న అనకాపల్లి జిల్లా రావికమతం, వైఎస్సార్ కడపజిల్లా వేంపల్లిలో 41.4, విజయనగరం జిల్లా గుర్లలో 41.2,తూర్పు గోదావరి జిల్లా మురమండ,నంద్యాల జిల్లా ఆళ్లగడ్డలో 41 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఎండ తీవ్రత, ఉక్కపోతతో ప్రజలు అల్లాడిపోతున్నారు.

# పీలా శ్రీనివాసరావు

>> అధికారి మాట్లాడుతూ జివిఎంసి మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని తెలిపారు. ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం జివిఎంసి మేయర్ ఎన్నికలకు సంబంధించి కూటమి అభ్యర్థిగా బి ఫారమ్ టికెట్ 96 వార్డు కార్పొరేటర్ పీలా శ్రీనివాసరావు సమర్పించారని, పీలా శ్రీనివాస రావు మేయరు అభ్యర్థిగా విశాఖపట్నం దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రతిపాదించగా, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణు కుమార్ రాజు బలపరిచారని, ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు మొత్తం 73 మంది హాజరు కాగా మేయర్ ఎన్నికకు సరిపోయిన కోరం ఉన్నందున మరోఅభ్యర్థి పోటీలో లేనందున మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికైనట్లు ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ ప్రకటించారు. అనంతరం మేయరుగా పీలా శ్రీనివాసరావుచే ఎన్నికల ప్రెసైడింగ్‌అధికారి ప్రమాణా స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కూటమి శాసన సభ్యులు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, వంశీక్రిష్ణ శ్రీనివాస్ యాదవ్, విష్ణుకుమార్ రాజు, పంచకర్ల రమేష్ బాబు, పి.గణబాబు, ఎమ్మెల్సీ వేపాడచిరంజీవి, మాజీ శాశన సభ్యులు మరియు జివిఎంసి ప్రత్యేక ఆహ్వానితులు పీలా గోవింద సత్య నారాయణ, వి.ఎమ్.ఆర్.డి.ఎ చైర్ పర్సన్ ప్రణవ్ గోపాల్, సిబ్బంది నూతన మేయర్‌కు అభినందనలు తెలిపారు.

# మాజీమంత్రి రఘురామ్‌కు ఎన్‌టిఆర్ జిల్లా బ్యాంక్ అధ్యక్ష పదవి

**జగ్గయ్యపేట, ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** "ఆయన అడగడు.. ఈయన ఇవ్వడు" ఇది సీనియర్ నేత నెట్టెం రఘురామ్, సిఎం చంద్రబాబు నాయుడుల మధ్యగల విచిత్ర వైఖరి. తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్‌టి రామారావు జీవించి ఉండగా క్లిష్టపరిస్థితుల్లో కృష్ణాజిల్లాలో తెలుగుదేశం పార్టీ నాయకత్వాన్ని ఏకీకృతంచేసి, నారా చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన వ్యవహారంలో రఘురామ్ పాత్ర, చేసిన పరిశ్రమ సామాన్యమైనది కాదు.

ఆ సందర్భంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎకై ్సజ్ శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించి, అసెంబ్లీ ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయ పరంపర కొనసాగించినసీనియర్ నేత, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీమంత్రి నెట్టెం రఘురామ్‌కు సిఎం చంద్రబాబు నాయుడు కెడిసిసి చైర్మన్ పదవిని కల్పించటంపట్ల రాజకీయ విశ్లేషకులు విస్మయం వ్యక్తంచేస్తు న్నారు. ఎక్కడైనా సీనియార్టీ ఆరోహణగా ఉండాలి.. ఇక్కడ చమత్కారంగా అవరోహణగా పరిణమిస్తోంది.

# ప్రధాని మోడీతో రక్షణ మంత్రి భేటీ

>> శిక్ష తప్పదని ఆదివారం ఆకాశవాణిలో ప్రసారమైన మన్ కీ బాత్‌లో ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. బాధితులకు తప్పక న్యాయం జరుగుతుందని, ఉగ్రదాడి ఘటనతో దేశ ప్రజల రక్తం మరుగుతోందన్నారు. ప్రధాని మోడీ వ్యాఖ్యల నేపథ్యంలో జరుగుతున్న ఈ భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. అంతకుముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సిడిఎస్) జనరల్ అనిల్ చౌహాన్ భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్ర దాడి తర్వాత సమస్యాత్మక ప్రాంతాలతో పాటు సరిహద్దు వెంట తీసుకుంటున్న చర్యలను వివరించినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ముఖ్యంగా ఆ సమావేశంలో సైన్యం తీసుకున్న కొన్ని కీలక నిర్ణయాలపైనా చర్చించినట్లు సమాచారం. ఇంకా బీఎస్‌ఎఫ్ డైరెక్టర్ జనరల్ దల్జీత్ సింగ్ చౌధరీ నార్త్ బ్లాక్‌కు రావటం ప్రాధాన్యం సంతరించుకుంది.మరోవైపు పహల్గాం ఉగ్ర దాడితో సరిహద్దుల్లో గందరగోళ వాతావరణం నెలకొంది. భారత్ వైపు నుంచి దాడి ఉండొచ్చన్న అంచనాలతో పాక్ ముందస్తు చర్యలు చేపట్టింది. ఇప్పటికే సరిహద్దుల్లో అదనపు బలగాలను మోహరించినట్లు వార్తలు రాగా, తాజాగా తుర్కియేకు చెందిన పలు సీ130 హెర్క్యులస్ విమానాలు పాక్‌లో ల్యాండ్ అయినట్లు తెలుస్తోంది. ఈ విమానాల్లో సైన్యానికి అవసరమైన కార్గోను తీసుకొచ్చినట్లు సమాచారం అందుతోంది.

**రూ.64వేల కోట్ల రఫేల్ యుద్ధవిమానాల కొనుగోళ్లు**

భారత్‌ఫ్రాన్స్ మధ్య 26 రఫేల్ మెరైన్ యుద్ధ విమానాల కోసం రూ. 64 వేల కోట్ల విలువ చేసే ఒప్పందం జరిగింది. ఈ మేరకు ఇరు దేశాల అధికారుల మధ్య సంతకాలు జరిగాయి. భారత ప్రతినిధిగా రక్షణశాఖ కార్యదర్శి రాజేశ్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. దీనికి ఇరుదేశాల రక్షణమంత్రులు వర్చువల్‌గా హాజరైనట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా రక్షణ మంత్రిత్వశాఖ అధికారులు, ఫ్రాన్స్ రాయబారి హాజరైనట్లు పేర్కొన్నాయి. ఇది పూర్తిగా భారత్‌ఫ్రాన్స్ ప్రభుత్వాల మధ్య జరిగిన ఒప్పందమని వివరించాయి. భారత్‌ఫ్రాన్స్‌ల మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారం బలోపేతమే లక్ష్యంగా ఇరుదేశాల ప్రభుత్వాల మధ్య, ఇంకా ప్రభుత్వం, వ్యాపారాల మధ్య అనేక అనుబంధ ఒప్పందాలు జరిగినట్లు తెలుస్తోంది. 26 రఫేల్ మెరైన్ జెట్లను విమాన వాహకనౌకలపై వెంటనే మోహరించాల్సిన అవసరం ఉంది. వీటిల్లో 22 సింగిల్ సీటర్ జెట్లు కాగా మరో నాలుగు ట్విన్ సీటర్ ట్రైనర్లు ఉన్నాయని, వీటి డెలివరీలు 2031 నాటికి పూర్తవుతాయని అంచనా వేస్తున్నారు. అయితే, ఈ విమానాలను ఐఎన్ఎస్ విక్రాంత్, ఐఎన్ఎస్ విక్రమాదిత్యపై మోహరించనుంది భారత్. ప్రస్తుతం వాడుతున్న మిగ్ 29ల స్థానంలో వీటిని భర్తీ చేయనునుంది. అంతకుముందు ఐఎన్ఎస్ విక్రాంత్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కోసం యుద్ధ విమానాల కోసం ఫ్రెంచ్ డిఫెన్స్ సంస్థ డస్సాల్ట్ ఏవియేషన్ నుంచి భారత్ కొనుగోలు చేసింది. రెండు వారాల క్రితం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జరిగిన భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశంలో వీటిని కొనుగోలుకు ఆమోద ముద్ర పడింది. కాగా, ప్రస్తుతం భారత వాయుసేన మొత్తం 36 రఫేల్ యుద్ధ విమానాలను వినియోగిస్తోంది. తాజాగా నేవీ కూడా వీటిని కొనుగోలు చేయనుండటం వల్ల రెండు దళాల మధ్య సమన్వయం పెరుగుతుందని నిపుణులు భావిస్తున్నారు. బడ్డీబడ్డీ రీఫ్యూయలింగ్‌కు అవకాశం ఉంటుందని అంటున్నారు. ఓ ఫైటర్ జెట్ రీఫ్యూయలింగ్ పాడ్ సాయంతో మరో ఫైటర్ జెట్‌లో ఇంధనం నింపడాన్ని బడ్డీబడ్డీ రీఫ్యూయలింగ్ అంటారు. అప్పుడు భారీ ఫ్యూయల్ ట్యాంకర్ విమానాల అవసరం ఉండదు.



సోమవారం జమ్ము కాశ్మీర్ బారాముల్లా జిల్లా గుల్మార్గ్‌లో గండోరా కేబుల్ కార్ స్టేషన్ వద్ద బారులు తీరిన పర్యాటకులు

# అభివృద్ధిలో ముందడుగు

# రాజధాని నిర్మాణం

## అమరావతి రైతులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి పనుల పున: ప్రారంభ కార్యక్రమానికి రావాలంటూ రాజధాని రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ రాష్ట్ర చరిత్రలో కీలక మలుపుకాబోతుందని...రాజధాని నిర్మాణం రాష్ట్ర అభివృద్ధిలో కీలక అడుగు అవుతుందని సిఎం అన్నారు. రాజధాని రైతుల త్యాగం కారణంగానే నేడు ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేసుకుంటున్నామన్నారు.ఎప్పటికీ రైతుల మంచి మనసును రాష్ట్ర ప్రజలు గుర్తుంచుకుంటారని అన్నారు. రాజధానిలో జరిగే ప్రతి కార్యక్రమం, పనుల్లో భాగస్వామ్యం కావాలని రాజధాని గ్రామాల రైతులను సీఎం చంద్రబాబు ఆహ్వానించారు. మే 2వ తేదీ ప్రధాని చేతుల మీదుగా క్యాపిటల్ పనుల రీ స్టార్ట్ కార్యక్రమం, రైతుల సాధకబాధకాలపై వారితో చర్చించారు. రాజధాని పరిధిలోని వివిధ గ్రామాల రైతులు ఉండవల్లిలోనివాసంలో ముఖ్యమంత్రి ఆహ్వానంతో సిఎంతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై రైతులతో సిఎం చంద్రబాబు చర్చించారు. అమరావతి రాజధాని నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ప్రభుత్వం తిరిగి కేటాయించే ప్లాట్లకు బ్యాంకుల ద్వారా రుణం పొందేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అమరావతి దేవతల రాజధాని 2014లో రాజధాని ప్రకటన తర్వాత రైతులు భూములివ్వకుండా ఉండేందుకు వైఎస్సార్సీ నేతలు అపోహలు సృష్టించి రెచ్చగొట్టారు. అయినా మాపై నమ్మకంతో రైతులు ముందుకొచ్చి 34 వేల ఎకరాలు ఇచ్చారు. రాష్ట్రం కోసం, మీ జీవితాలు బాగుపడతాయన్న ఉద్దేశంతో కొత్త నగర నిర్మాణానికి భూములు ఇచ్చారు. రాజధానికి భూములిచ్చిన రైతులు వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బంది పడ్డారు. వైఎస్సార్సీ అధికారంలోకి వస్తే రాజధానిని కొనసాగిస్తామని చెప్పి తర్వాత మూడు రాజధానులు, స్మశానం, ఎడారి అని మాట్లాడారు. ఐదేళ్ల మీ పోరాటం, స్థలబలం కారణంగానే అమరావతిని ఏమీ చేయలేకపోయారు. దేవుతల రాజధాని కాబట్టే కదిలించలేకపోయారు. మే 2న రాజధాని నిర్మాణ పనులు పున:ప్రారంభానికి ప్రధాని మోదీ వస్తున్నారు. ప్రతిగ్రామం, ప్రతి ఇంటి నుంచి ఈ సభకు ప్రజలు తరలిరావాలి. మే 2 తరువాత రాజధాని నిర్మాణం వేగవంతం అవుతుంది. రైతులకు కేటాయించిన ప్లాట్లు కూడా అభివృద్ధి చేస్తాం" అని సీఎం చంద్రబాబు కోరారు. ఎయిర్ పోర్టు, స్టేడియం నిర్మాణంతో పెరగనున్న భూముల విలువ రైతులతో సమావేశంలో రాజధాని అవసరాలకు అదనంగా భూసేకరణ అంశంపైనా చర్చ జరిగింది. ఈ విషయంలో రైతుల అపోహలను సిఎం నివృత్తి చేశారు."గతంలో హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టు నిర్మాణానికి భూ సేకరణ జరిగినప్పుడు 5 వేల ఎకరాలు ఎందుకని కొందరు ప్రశ్నించారు. కానీ ముందు చూపుతో సేకరించబట్టే ఇంటర్నేషన్ ఎయిర్ పోర్టు నిర్మాణంతో పాటు పెద్ద హోటళ్లు, మాల్స్ వచ్చి ఎకనమిక్ యాక్టివిటీ పెరిగింది. దీంతో అక్కడి చుట్టుపక్కల భూములకు విలువ పెరిగి రైతులకు మేలు చేకూరింది. అమరావతిలో కూడా అంతర్జాతీయ విమానాశ్రయం, క్రికెట్ స్టేడియం నిర్మాణాలకు మరికొంత భూమి అవసరం అవుతుంది. వీటి అవసరాలకు అనుగుణంగా భూమిని తీసుకోవాల్సి ఉంటుంది. రాజధాని కోసం స్వచ్ఛంధంగా భూములు ఇచ్చిన రైతుల అభీష్టానికి వ్యతిరేకంగా, వారికి నష్టం జరిగేలా ఏ కార్యక్రమం, నిర్ణయం ఉండదని సిఎం అన్నారు.

కృష్ణానదిపై మరో మూడునాలుగు వారధిలు కూడా వస్తాయి. ఇన్నర్, ఔటర్ రింగ్ రోడ్లు వస్తాయి. ఇతర ప్రాంతాలకు కనెక్టవిటీ పెరుగుతుంది. రాజధాని విస్తరించి పెద్దఎత్తున సంస్థలు, పెట్టుబడులు వస్తాయి. అదనపు భూసేకరణ కారణంగా ఈ ప్రాంతంలో ధరలు పడిపోతాయనే అపోహలకు గురికావద్దు. నాకు, రైతులకు మధ్య దూరం ఉండదు. మీ ప్రయోజనాలకు విరుద్ధంగా ఏమీ జరగదు"అని సీఎం అన్నారు. రాజధాని ఉద్యమంలో ప్రాణాలు కోల్పోయిన రైతుల త్యాగాలకు గుర్తుగా స్మారక చిహ్నం ఏర్పాటు చేయాలని రైతులు కోరగా...శాతవాహన కాలం నుంచి అమరావతి ఉద్యమం వరకు జరిగిన పరిణామాలన్నీ క్రోడీకరిస్తూ మ్యూజియం ఏర్పాటు చేస్తామని సీఎం అన్నారు.అమరావతి దేవతల రాజధాని.ఆ దిశలో నిర్మాణాలు ఉంటాయి. అంతేకాకుండా రాజధాని పరిధిలోని గ్రామ కంఠాల్లో ప్రస్తుతం నివాసం ఉంటూ పట్టాలేని వారికి పట్టాలివ్వాలని వారు కోరగా...ఈ కార్యక్రమాన్ని కూడా త్వరలోనే చేపడతామని సిఎం హామీ ఇచ్చారు.

## వారం - వర్జ్యం

| |
|---|
| తేదీ : 29-04-2025, మంగళవారం |
| శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, |
| వైశాఖమాసం, ఉత్తరాయణం, |
| వసంత ఋతువు, శుక్ల పక్షం |
| శు.విదియ సా.5.35 |
| కృత్తిక సా.6.50 |
| వర్జ్యం ఉ.9.12-10.38 |
| దు.ఉ.8.16-9.07, 2) రా.11.31-12.22 |
| శుభసమయం : ఉ.7.10-7.40 |
| రాహుకాలం - మ.3.00-4.30 |

## వార్తాఫలం

**మేషం :** ఉద్యోగాలలో చిక్కులు ఎదురైన అధిగమిస్తారు. సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

**వృషభం :** గృహ నిర్మాణ ఆలోచనలు స్థిరంగా ఉండవు. పనులలో జాప్యం జరిగినా నిదానంగా పూర్తి చేస్తారు.

**మిథునం:** ఆకస్మిక ప్రయాణాలలో తొందరపాటు వద్దు. వృత్తి, వ్యాపారాలలో స్వల్పలాభాలు పొందుతారు.

**కర్కాటకం:**ఆర్థిక ఇబ్బందులు ఎదురై చికాకులు పెడతాయి. ఋణబాధలు తప్పవు. వాహనయోగం.

**సింహం:** భూవివాదాలు కొంత వరకు తీరుతాయి. ఉద్యోగాలలో అనుకోని మార్పులు వుంటాయి.

**కన్య :** విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు. చిన్ననాటి మిత్రులను కలుస్తారు.

**తుల :** ఆర్థిక లావాదేవీలు సంతృప్తి కరంగా ఉంటుంది. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి.

**వృశ్చికం:** ఉద్యోగాలలో పదోన్నతులు, హెూదాలు పొందుతారు. పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**ధనుస్సు:** దూర ప్రాంతాల నుండి శుభ ఆహ్వానాలు అందుతాయి.స్థిరాస్తి వివాదాలు తీరి ఊరట చెందుతారు.

**మకరం:** సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా "సాగుతాయి. వస్తులాభం.

**కుంభం:** ఉద్యోగాలలో అనుకూల వాతావరణం. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కారించుకుంటారు. ప్రయాణాలు.

**మీనం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. బంధువుల నుండి సహాయ సహకారాలు అందుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# సస్పెన్షన్ 4 నెలలు పొడిగింపు

>> ర్యాల్లో అనుమతి పొందినా, ఆ దేశాలకు కాకుండా వేరే దేశాలకు వెళ్లారు. ఆయన తరచుగా దుబాయికి రాకపోకలు సాగించారు. ఇవన్నీ అనుమతి లేని పర్యటనలే.జార్జియా వెళ్లేందుకు అనుమతి తీసుకొని....నేరుగా యూఎఇలో వాలిపోయారు. అమెరికా వెళ్లేందుకు అనుమతి పొంది యూకేలో పర్యటించారు. 2019 డిసెంబరు నుండి 2024 మార్చి మధ్య మొత్తం ఆరుసార్లు పివి సునీల్‌కుమార్ ఇలా విదేశాల్లో పర్యటించినట్లు కూటమి ప్రభుత్వ విచారణలో తేలింది. దీంతో ఆయన్ను సస్పెండ్ చేస్తూ సిఎస్ కె.విజయానంద్ ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు. తాజాగా సోమవారం సస్పెన్షన్‌ను పొడిగించారు.

# కుప్పం మున్సిపాలిటీ టిడిపి కైవసం

>> మొదలయ్యాయి. గతేడాది తొలుత ఐదుమంది మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ వ్యూహంతో సిఎం చంద్రబాబునాయుడు సమక్షంలో టిడిపిలో చేరారు. వారిలో ఓ కౌన్సిలర్ మరలా వైఎస్సార్సీ గూటికి చేరి తాజాగా మళ్లీ టిడిపికి మద్దతు పలికాడు. కాగా మున్సిపల్ ఛైర్మన్‌గా ఉన్న డా॥ సుధీర్ గతేడాది తన ఛైర్మన్ పదవికి, కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి సిఎం చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన విషయం విదితమే. దీంతో ఒక్క వార్డు ఖాళీ కాగా వైఎస్సార్సీకి 14, టిడిపికి 10మంది కౌన్సిలర్లు ఉండేవారు. తాజాగా సోమవారం జరిగిన ఛైర్మన్ ఎన్నికలో మరోమారు వైఎస్సార్సీ కౌన్సిలర్లు ఆ పార్టీకి షాక్ ఇచ్చారు. ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ ఈ ఎన్నికల్లో ఛైర్మన్ గిరి కైవశం కోసం చేసిన ప్రయత్నాలు ఫలించాయి. నలుగురు మంది వైఎస్సార్సీ కౌన్సిలర్లు టిడిపి ఛైర్మన్ అభ్యర్థికి మద్దతు పలకడంతో పాటు ఇద్దరు కౌన్సిలర్లు ఎన్నికకు గైర్హాజరు అయ్యారు. దీంతో కుప్పం మున్సిపాలిటీ తెదేపా కైవశం కావడంతో పాటు సభ్యుల బలం 14కు చేరింది.

**సిఎం చంద్రబాబుకు గిఫ్ట్ :**

కుప్పం మున్సిపాలిటీని సిఎం చంద్రబాబునాయుడుకు కానుకగా ఇస్తున్నట్లు ప్రభుత్వ విప్ డా॥ కంచర్ల శ్రీకాంత్ పేర్కొన్నారు. మున్సిపల్ ఛైర్మన్ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం కుప్పంలో టిడిపి శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నాయి. పట్టణంలో పసుపు జెండాలతో భారీ రా య్యలీ నిర్వహించారు. కార్యక్రమాల్లో ఆర్టీసీ వైస్‌ఛైర్మన్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, టిటిడి బోర్డుసభ్యుడు వైద్యం శాంతారాం, మున్సిపల్ ఛైర్మన్ సెల్వరాజ్, పార్టీ అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, బాబు, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'రెవెన్యూ' అవినీతి గుట్టురట్టు

>>లోని పలు కార్యాలయాల్లో అవినీతి తారాస్థాయికి చేరినట్లు ఇటీవల సాక్షాత్తు శాసనసభ్యుడే అధికారిని నిలదీయటం గమనించదగ్గ విషయం

**లంచం తీసుకుంటూ పట్టుబడ్డారు: విమల కుమారి**

శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో పని చేస్తున్న సర్వేయర్ పురుషోత్తం ఓ ప్రైవేటు ఐటిఐ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి దగ్గర పాతిక వేల రూపాయలు లంచం తీసుకుంటూ పట్టుబడినట్లు ఎసిబి ఎయస్‌పి విమలకుమారి మీడియాకు వివరించారు.ప్రిన్సిపల్‌గా పని చేస్తున్న చంద్రశేఖర్‌రెడ్డి తనకున్న 0.75 సెంట్ల వ్యవసాయభూమిని కన్వర్ట్ చేసుకోవటానికి దరఖాస్తు చేసుకోగా రెండు సార్లు తిరస్కరించబడ్డాయని వివరించారు. ఈ సమస్యకు సంబంధించి డిటిని కలిస్తే ఆయన సర్వేయర్‌ను కలవండని చెప్పినట్లు తమకుఫిర్యాదు చేసారని తెలిపారు.సర్వేయర్ వద్దకువెళ్లగా ఆయన మొదట రూ.30వేలు ఖర్చు అవుతుందని తెలిపి చివరకు రూ.25వేలకు ఒప్పందం కుదుర్చుకున్నారని ఈ మేరకు చంద్రశేఖర్‌రెడ్డి తమకు ఫిర్యాదు చేసారని ఆయన సర్వేయర్‌కు రూ.25వేలు ఇస్తుండగా పట్టుకున్నామని తెలిపారు. గతంలో తాము చిత్తూరుజిల్లాలోని సదుంలో కూడా ఇలాగే ఆకస్మికదాడి జరిపి పట్టుకున్నట్లు విమలకుమారి వివరించారు.

**ఫిర్యాదు అందితే దాడులు జరుపుతాము:**

తమపరిధిలో ఎక్కడ అవినీతి ఆరోపణలు తమ దృష్టికి వచ్చినా తాము స్పందిస్తామని విమల కుమారి వివరించారు.ప్రజలు బాధితులు చైతన్యవంతులై తమ దృష్టికి తెస్తే తప్పక దాడులు జరిపి బాధితులకు న్యాయం చేస్తామని వివరించారు. ప్రస్తుతం శ్రీకాళహస్తి తహాశీల్దార్ కార్యాలయంలో విచారణ కొనసాగుతుందని అధికారి వివరించారు.

ఆదివారం
గత నారంతోజుల్లో పై ప్రత్యేక
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
: fb.com/vaartha Digital
Published from Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
29-4-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 87 పేజీలు: 10+4 వెల: 6.50


ఏముఖం పెట్టుకుని రాష్ట్ర హోదా అడగాలి?: కాశ్మీర్ సిఎం 5లో

తిరుపతి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం, 5గురు దుర్మరణం 6లో

# ఆత్మగౌరవానికి ప్రతీక 'అమరావతి'

## 42 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు

### ప్రధాని మోడీ పర్యటన విజయవంతం చేద్దాం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి రాజధాని పనుల పునఃప్రారంభానికి మే 2న రాష్ట్రానికి వస్తున్న ప్రధాని నరేంద్రమోడీకి ఘన స్వాగతం పలకడంతో పాటు సభను విజయవంతం చేద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు. అమరావతి రాజధాని తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నేతలు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ప్రధాని మోడీ పర్యటనపై ఎన్డీఏ నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సోమవారం టెలీకాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు.
అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల గర్వకారణం ఒక కుటుంబం నివసించేందుకు మంచి ఇల్లు ఉండాలని ఎలా అనుకుంటామో ప్రజలు గర్వంగా చెప్పుకోవడానికి కూడా రాజధాని ఉండాలి. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీఏ విధానం కాబట్టే 2014 నుంచి కేంద్ర విద్యా సంస్థలు ఉత్తరాంధ్ర, కోస్తా, సీమ జిల్లాల్లో ఏర్పాటు చేశాం. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేస్తాం. తెలంగాణకు హైదరాబద్, కర్నాటకకు బెంగళూరు, తమిళనాడుకు చెన్నై రాజధానుల ద్వారా 70 శాతం ఆదాయం వస్తోంది. మనకుకూడా మంచి నగరం ఉంటే రాష్ట్రానికి సమృద్ధిగా ఆదాయం సమకూరుతుందని అమరావతిని నిర్మిస్తున్నాం. రాష్ట్రానికి అమరావతి ఆత్మ వంటిదన్నారు.
రాజధాని నిర్మాణానికి రైతులు స్వచ్ఛందంగా భూములు ఇచ్చారు. వారు ఇచ్చిన భూముల్లోనే రాజధాని నిర్మించడంతో పాటు తిరిగి వారికి రెసిడెన్షియల్, కమర్షియల్ ప్లాట్లు అభివృద్ధి చేసి ఇస్తున్నాం. రాజధానిలో రైతులను భాగస్వాములను చేస్తున్నాం. రాష్ట్రానికి పరిశ్రమలు వస్తే యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయి. రోడ్ల నిర్మాణం జరిగితే రవాణా సౌకర్యం పెరగడంతో ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుంది. కానీ కొన్ని వ్యతిరేక శక్తులు కుట్రతో ప్రజలను కావాలనే తప్పుదోవ పట్టిస్తాయి. అభివృద్ధిపై బురద జల్లే ప్రయత్నం చేస్తుంటాయి. మనం ప్రజలను అప్రమత్తం చేయడంతోపాటు చేస్తున్న మంచి పనులను గురించికూడా వివరించాలి. ఎమ్మెల్యేలు, మంత్రులు బాధ్యత తీసుకుని ప్రజలకు తెలియజేయాలి. ఇబ్బందులను అధిగమిస్తూనే సంక్షేమం, అభివృద్ధి బాటను వీడటం లేదు.
అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ ముందుకెళ్తున్నాం. పోలవరానికి నిధులు, విశాఖ రైల్వేజోన్ మంజూరు, స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కేంద్రం కేటాయించింది. యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా పరిశ్రమల ఏర్పాటుకు శ్రీకారం చుట్టాం. సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే మత్స్యకారుల సేవలో, ఎస్సీ వర్గీకరణ, అన్నక్యాంటీన్లు, పింఛన్లు, 3 గ్యాస్ సిలిండర్లు అందించడంతో పాటు 16,347 ఉపాధ్యాయ పోస్టులకు డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేశాం. వచ్చేనెల రైతులకు అన్నదాత కింద పెట్టుబడి సాయం అందిస్తాం. >>2



## ప్రధాని మోడీతో
# రక్షణ మంత్రి భేటీ
### పాక్‌కు తుర్కియే యుద్ధవిమానాలు

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** పహల్గాం ఉగ్రదాడి ఘటన తర్వాత ఢిల్లీలో జరుగుతున్న వరుస భేటీలు ఉత్కంఠ రేపుతున్నాయి. ఉదయం 11గంటలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సమావేశమయ్యారు. ప్రస్తుతం జమ్ము కశ్మీర్‌లో నెలకొన్న పరిస్థితులపై మోడీకి రాజ్‌నాథ్ వివరించారు. ఈ క్రమంలోనే భద్రతా పరిస్థితులతో పాటు సైన్యం తీసుకున్న నిర్ణయాలను మోడీకి వివరించినట్లు తెలుస్తోంది. ప్రధాని మోడీ నివాసంలో దాదాపు 40 నిమిషాలపాటు ఈ సమావేశం జరిగింది. కాగా, ఈ భేటీలో ఆయనతో పాటు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్ కూడా పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడి బాధ్యులకు కఠిన >>2

## పిఎస్ఆర్‌ను కస్టడీలోకి తీసుకున్న సిఐడి అధికారులు



**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి ఇంటిలిజెన్స్ మాజీ ఛీఫ్ పిఎస్ఆర్ ఆంజనేయులును సిఐడి అధికారులు కస్టడీకి తీసుకున్నారు. ఆదివారం ఆయనకు బిపిలో హెచ్చుతగ్గులు రావడంలో విచారణ జరగలేదు. ఈ క్రమంలో సోమవారం ఆయన్ను అధికారులు విజయవాడ జిల్లా జైలు నుండి కస్టడీలోకి తీసుకున్నారు. ఇక ఈ రోజు ఆయనను తిరిగి విచారణకు సిఐడి నిర్ణయం తీసుకుంది.దాంతో ఆయనను సిఐడి తిరిగి కస్టడీలోకి తీసుకుంది.అంతకుముందు ఆయనను నగరంలోని జిజిహెచ్‌కు తరలించారు. వైద్య పరీక్షల అనంతరం తాడిగడప సిఐడి కార్యాలయంలో విచారిస్తున్నారు. ఆది, >>2



సోమవారం న్యూఢిల్లీలో రాష్ట్రపతి చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న బాలకృష్ణ

## రాష్ట్రపతి చేతులమీదుగా
# 'పద్మా' పురస్కారాలు

**హైదరాబాద్,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** దేశంలోని పలు రంగాల్లో విశేష సేవలందించిన ప్రముఖులకు భారత గణతంత్ర దినోత్సవం (రిపబ్లిక్ డె సెలబ్రేషన్స్) వేళ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మ అవార్డుల (పద్మా అవార్డులు (2025) ప్రదానోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్లో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము సోమవారం సాయంత్రం. ఈ అవార్డులను అందజేసి గ్రహీతలను గౌరవించారు. తెలుగు రాష్ట్రాల నుంచి వైద్య విభాగంలో పద్మవిభూషణ్ పురస్కారానికి ఎంపికైన డాక్టర్ దువ్వూరు నాగేశ్వర్ రెడ్డి, కళా రంగంలో పద్మ భూషణకు ఎంపికైన సినీ నటుడు బాలకృష్ణ, పద్మశ్రీకి ఎంపికైన మాడుగుల నాగఫణిశర్మ రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ విశిష్ఠ పౌర పురస్కారాలను అందుకున్నారు.
అలాగే, సినీ నటుడు అజిత్, క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ తదితరులు నేడు పద్మ అవార్డులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్ ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, శివరాజ్సింగ్ చౌహాన్, జితేంద్రసింగ్‌తో పాటు ఎపి మంత్రి నారా లోకేశ్, ఆయన సతీమణి బ్రాహ్మణి, పలువురు ప్రముఖులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ ఏడాది ఏడుగురికి పద్మ విభూషణ్, 19 మందికి పద్మభూషణ్, 113 >>2



సోమవారం బందరు హార్బర్ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మంత్రులు జనార్దనరెడ్డి, కొల్లురవీంద్ర తదితరులు

## బందరు ఫిషింగ్ హార్బర్
# వచ్చే మార్చి నాటికి పూర్తి
### మంత్రి బిసి జనార్ధనరెడ్డి

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** మార్చి నాటికి మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్‌ను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేస్తామని మంత్రి బిసి జనార్ధనరెడ్డి స్పష్టం చేశారు. మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పూర్తి చేయాలనే లక్ష్యంతో కాలపరిమితిని వరుసగా రెండోసారి పొడిగించామని ఆయన తెలిపారు. సోమవారం మచిలీపట్నంలోని ఫిషింగ్ హార్బర్ పనులను మంత్రులు బిసి జనార్ధనరెడ్డి, వంగలపూడి అనిత,కొల్లు రవీంద్ర,వాసంశెట్టి సుభాష్‌లు పరిశీలించారు. అనంతరం మంత్రి బిసి జనార్ధనరెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ హయాంలో ఫిషింగ్ హార్బర్ పనులు నిలిచిపోయాయని గుర్తు చేశారు. ఈ హార్బర్ పనులను త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనతో దాదాపు రూ.442 కోట్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. ఇప్పటికే ఈ హార్బర్ పనులు దాదాపు 57 శాతం పూర్తయ్యాయని వివరించారు. కాని కొన్ని కీలకమైన పనుల్లో జాప్యం జరిగిందని చెప్పారు. దాదాపు రూ.3500 కోట్లతో ఈ తొమ్మిది ఫిషింగ్ హార్బర్లను పూర్తి చేస్తున్నామని వివరించారు. ఈ హార్బర్ పూర్తయిన అనంతరం ఈప్రాంతాన్ని ట్యూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలనిమంత్రి కొల్లు రవీంద్ర >>2

# రాజ్యసభకు బిజెపి అభ్యర్థి సత్యనారాయణ

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రం నుంచి రాజ్యసభకు పోటీ చేసే అభ్యర్థి ఎవరన్న ఉత్కంఠకు తెరపడింది.ఈ స్థానానికి బిజెపి అభ్యర్థిని నిలపాలని టిడిపి,జెఎస్పీ,బిజెపి కూటమి ఇప్పటికే నిర్ణయించింది.ఈ క్రమంలో ఎపి నుంచి రాజ్యసభ స్థానానికి అభ్యర్థి ఎవరో బిజెపి ఖరారు చేసింది. ఎపి నుంచి రాజ్యసభ స్థానానికి అభ్యర్థిగా బిజెపి నేత పాక వెంకటసత్యనారాయణను ఎంపిక చేసినట్లు ఆపార్టీ అధిష్టానం ప్రకటన చేసింది.దీనిపై బిజెపి అధిష్టానం అధికారికంగా కీలక సమాచార పత్రాన్ని విడుదల చేసింది. కూటమి అభ్యర్థిగా పాక వెంకటసత్యనారాయణ రేపు నామినేషన్ దాఖలు చేయనున్నారు. సత్యనారాయణ పేరుని ఖరారు చేస్తూ బిజెపి ఏపీ కోర్ గ్రూప్ సమావేశంలో నిర్ణయంతీసుకున్నారు. భీమవరానికి చెందిన సత్యనారాయణ బిసి(గౌడ) సామాజికవర్గానికి చెందిన నాయకుడు. ప్రస్తుతం ఎపి బిజెపి ఎలక్షన్ ఇంచార్జ్‌గా ఆయన ఉన్నారు. రేపు మధ్యాహ్నం 3 గంటలకు నామినేషన్ల గడువు ముగియనుంది. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభ స్థానం ఖాళీ అయింది. బిజెపి అభ్యర్థి ఎవ్వరన్నఅంశంపై పలుఊహాగానాలు వెలువడ్డాయి, తొలుత పాక వెంకటసత్య నారాయణ విస్తృతంగా ప్రచారంలోకి వచ్చినా తరువాత మందా కృష్ణ మాదిగ, తమిళనాడుకుచెందిన అన్నమలై,ఏపీకి చెందిన విష్ణు వర్దన్‌రెడ్డిపేర్లు విన్పించాయి.చివరికి సత్యనారాయణనే అభ్యర్థిగా బిజెపి ఖరారు చేసింది.



## విశాఖ మేయరుగా పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం, ఏప్రిల్ 28:** మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌గా పీలా శ్రీనివాసరావు ఎన్నికయ్యారని విశాఖ జాయింట్ కలెక్టర్, ఎన్నికల ప్రెసైడింగ్ అధికారి మయూర్ అశోక్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ప్రకారం మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ మేయర్ ఎన్నిక సోమవారం ఉదయం 11 గంటలకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని కౌన్సిల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి మేయర్‌ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు ఎన్నికల ప్రెసైడింగ్ >>2

## రాష్ట్రంలో 3 రోజులు వర్షాలు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో ఓ వైపు ఎండలు దంచి కొడుతున్నాయి. మరోవైపు వర్షాలు కూడ కురుస్తున్నాయి. అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతూ వస్తున్నాయి. ఇదే సమయంలో భారీ వర్షాలు కొన్ని చోట్ల పిడుగుల వర్షం కురుస్తోంది. అయితే రాబోయే 3 రోజుల పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తోంది వాతావరణ శాఖ రానున్న మూడు రోజుల్లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, ఏలూరు జిల్లాల్లో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఇక, ఈరోజు పిడుగు >>2

## శ్రీవారి సేవకుల్లో
# వినూత్న మార్పులు



### ఇకపై 'గ్రూప్' లీడర్లుగా సీనియర్ సేవకులు
### పరకామణిలో 'పది'చదివిన వారికే అవకాశం
### రేపు శ్రీవారిసేవ జూన్ కోటా విడుదల

**తిరుమల,ఏప్రిల్ 28 ప్రభాతవార్త ప్రతినిధి:** దేశవిదేశాలనుండి తిరుమలకు ప్రతిరోజూవస్తున్న లక్షలాది మంది భక్తులకు ఇతోధిక సేవలందిస్తూ, వారిలో భగవంతుడ్ని చూస్తున్న శ్రీవారిసేవకుల్లో సీనియర్ సేవకులను 'గ్రూప్' లీడర్లుగా పరిగణించేలా టిటిడి నిర్ణయించింది. కొత్తగా ఈ గ్రూప్‌లీడర్ సేవను టిటిడి ప్రవేశపెడుతోంది. తిరుమలలో శ్రీవారి సేవకుల సేవలను అభినందిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు టిటిడికి పలు సూచనలు చేసిన విషయంవిదితమే. ఇప్పటికే శ్రీవారిసేవకుల సేవలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీవారి సేవను మరింతగా ఉపయోగించుకుని భక్తులకు మెరుగైన నాణ్యమైన సేవలందించాలని సూచించడంతో మరిన్ని సేవలు అందించే లక్ష్యంతో వారికి శిక్షణనిస్తున్నారు. సత్యసాయి సేవా సంస్థ పుట్టపర్తి, ఇషా ఫౌండేషన్ కోయంబత్తూర్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ బెంగుళూరు ప్రఖ్యాత సంస్థను సందర్శించి అధ్యయనం చేశారు. శ్రీవారిసేవకుల సేవల నాణ్యతను మెరుగుపరిచి భక్తులకు మరింత మెరుగైన సేవలందించాలని లక్ష్యంగా నిర్ణయించారు. ఈ అధ్యయనం ఆధారంగా శ్రీవారి సేవలో కొన్ని ముఖ్యమైన మార్పులను >>2


## పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్ మరో
# 4 నెలలు పొడిగింపు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** సిఐడి మాజీ ఛీఫ్ పివి సునీల్‌కుమార్ సస్పెన్షన్‌ను మరో 4 నెలల పాటు పొడిగించారు. 2025 ఆగస్టు 28 వరకు సస్పెన్షన్‌ను పొడిగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. రివ్యూ కమిటీ సిఫార్సుల మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. అఖిల భారత సర్వీసు నిబంధనల ఉల్లంఘన అభియోగంపై సునీల్‌కుమార్‌పై వేటు పడింది. అనుమతి లేకుండా విదేశాలకు వెళ్లినట్లు ఆయనపై ఆరోపణలున్నాయి. వైఎస్సార్సీ హయాంలో సిఐడి విభాగాధిపతిగా పనిచేసి వివాదాస్పదుడిగా ముద్రపడ్డ సునీల్ కుమార్ జగన్ జామానాలో ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోకుండా తరచూ విదేశాల్లో పర్యటించారు. ఒకటి, రెండు సంద >>2

# 'రెవెన్యూ' అవినీతి గుట్టురట్టు
## డిటి పరారీ, పట్టుబడిన సర్వేయర్

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త:** ఎంతో కాలంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న అవినీతి వ్యాపారం సోమవారం ఎసిబి అధికారులు రట్టుచేసారు.ఎసిబి అడిషనల్ డిఎస్పి విమలకుమారి సారధ్యంలో వారి బృందం ఆకస్మిక దాడి జరిపి రూ.25వేలు లంచం తీసుకుంటున్న సర్వేయర్ పురుషోత్తంను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పరిస్థితి గమనించిన డిటి పలాయనం చిత్తగించగా తహశీల్దార్‌ను అధికారులు రప్పించారు. రికార్డులు ఇవ్వలేదని ఓ దశలో కోపగించుకున్నారు. సోమ వారం ఉదయం నుంచి కార్యాలయంలో తిష్టవేసి తనిఖీలు చేసారు.ఇక్కడ వివిధ సమస్యలతో సతమతమౌతున్న బాధితులు, రెవెన్యూ శాఖ అధి కారుల వేధింపులు తిప్పుకోవటానికి సంబంధించి గోడు విన్నవించుకున్నారు.

**రేట్లు ఖరారు చేసి వసూళ్లు:**
శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో గత కొంత కాలంగా అధికారులు ఒక్కొక్క సర్టిఫికేట్‌కు ఒక్కొక్క రేటు ఖరారు చేసి వసూలుచేసుకుంటున్నట్లు తీవ్ర ఆరోపణలున్నాయి. ముఖ్యంగా రెవెన్యూశాఖకు 'రాజీవ్‌నగర్' ఓ కల్పతరువుగామారింది. ఇక ఈ కార్యాలయంలో ఇష్టారాజ్యంగా కంప్యూటర్‌లో నమోదులు సాగుతున్నాయి. టెన్‌వన్‌లో ఒక పేరు ఎంజాయ్‌మెంట్‌లో మరో పేరు నమోదు చేసి అధికారులు ఇష్టారాజ్యంగా దండుకుంటున్నట్లు తీవ్ర విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇటీవల సాక్షాత్తు శాసనసభ్యుడే శ్రీకాళహస్తి రెవెన్యూ కార్యాలయంలో అవినీతిపై శివమెత్తారు. ఈ నేపధ్యంలో కొంత కాలం అధికారి సెలవులపై వెళ్లారు. రాజీవ్‌నగర్‌లో 'రీ సర్వే బూచి' చూపుతూ విచ్చల విడి వ్యాపారానికి తెర తీసారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత సర్వే జరిపి అనర్హులను గుర్తించిన తరువాత కూడా చర్యలు తీసుకోకుండా తహశీల్దార్ మళ్లీ సర్వే అంటూ నిర్ణయం తీసుకోవటంలో కాలయాపన చేయటం ఈ ముసుగులో తమ వ్యాపారం సాగించినట్లు గుప్పుమంది.రాజీవ్‌నగర్‌లో అక్రమాలంటూ కైలాసగిరి,టైలర్స్ కాలనీల్లో కూడా సర్టిఫికేట్లు, విద్యుత్ కనెక్షన్ కోసం వెళితే సర్వే సాకు చూపి జనాల్ని ఇబ్బంది పెడుతూవచ్చారు. ముఖ్యంగా టెన్‌వన్‌అడంగల్స్‌లో 'రెవెన్యూ మాయాజాలంతో కనకవర్షం కురిపించుకున్నారు.' ఇలా శ్రీకాళహస్తి >>2



పట్టుబడ్డ సర్వేయర్ పురుషోత్తం

# కుప్పం మున్సిపాలిటీ టిడిపి కైవసం




కుప్పం మున్సిపల్ ఛైర్మన్‌గా డిక్లరేషన్ అందుకుంటున్న సెల్వరాజ్

**కుప్పం, ఏప్రిల్ 28 ప్రభాతవార్త :** సిఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో కుప్పం మున్సిపాలిటీ గడ్డపై అధికార తెలుగుదేశం పార్టీ జెండా ఎగిరింది. 14మంది కౌన్సిలర్ల మద్దతుతో ఛైర్మన్ పీఠాన్ని కైవశం చేసుకుంది. కుప్పం మున్సిపల్ ఛైర్మన్‌గా సిఎం చంద్రబాబునాయుడు సూచించిన ఐదో వార్డు టిడిపి కౌన్సిలర్ సెల్వరాజ్ ఎన్నికయ్యారు. దీంతో కుప్పంలో వైఎస్సార్సీకి గట్టి షాక్ తగిలింది. 2021 నవంబర్‌లో జరిగిన కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో అప్పట్లో అధికారంలో ఉన్న వైఎస్సార్సీ 25 వార్డులకు గాను 19 వార్డులు గెలుచుకుంది. టిడిపి తరపున 6మంది కౌన్సిలర్లు ఎన్నికయ్యారు. అప్పట్లో ఎన్నికల సందర్భంగా దేశం శ్రేణుల్ని వైఎస్సార్సీ శ్రేణులు భయభ్రాంతులకు గురిచేయడం, కేసులు బనాయించడం వంటి చర్యలకు దిగాయి. భారీగా నగదు పంపిణీ చేయడంతో వైఎస్సార్సీ విజయం సాధించింది. తదనంతరం 2024లో సిఎం చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి అయ్యాక కుప్పంలో వైఎస్సార్సీ నుంచి చేరికలు >>2

వార్త

జీవితం అంటే ఒక సమస్య నుంచి మరొక సమస్యకు ప్రయాణం మాత్రమే. ఏ సమస్యలూ లేని జీవితం ఉండదు.

-వాల్టర్ స్కాట్

# అవినీతిని మట్టుపెట్టగలమా?


ఒర్లి ఒర్లి వారుపోతారు వండకతిని మనం పోదామన్నట్లుగా ఉంది అవినీతిపరులైన అధికారుల వ్యవహారశైలి. ఒకపక్క అవినీతి ఎక్కడ, ఏ రూపంలో ఉన్నా కూకటివేళ్లతో పెకలించివేస్తామని, అటు కేంద్ర, ఇటు రాష్ట్ర పాలకులు అరిచికేకలు పెడుతున్నా అవినీతి అధికారులు ఇవేమీ పట్టించుకోవడం లేదు. అవినీతి యధేచ్ఛగా విజృంభించిపోతున్నది. పరాకాష్ఠకు చేరుకుంటుందని చెప్పొచ్చు. ఆదాయానికి మించి ఆస్తుల కేసుల్లో అరెస్టు అయిన కాళేశ్వరం ఇంజినీరింగ్ చీఫ్ ఆస్తుల విలువ ఇప్పటికి జరిగిన దర్యాప్తు ప్రకారం దాదాపు రెండువందల కోట్లకుపైమాటేనని అధికారవర్గాలు అంచనా వేస్తున్నట్లు తెలిసింది. ఇంకా ఆయన బంధువులు, మిత్రుల పేర్లపై బినామీ ఆస్తులు ఎన్నో ఉన్నట్లు తెలుస్తున్నా అవి రుజువు చేసేందుకు కావాల్సిన ఆధారాల కోసం లోతైన దర్యాప్తు చేస్తున్నారు. దీంతో ఆయనను కస్టడీకి తీసుకొని విచారణ చేపట్టాలని భావిస్తున్నట్లు సమాచారం. ప్రధానంగా కాళేశ్వరం ప్రాజెక్టుతోసహా నీటిపారుదల శాఖలో ముఖ్యమైన ప్రాజెక్టులలో ఆయన కీలకపాత్ర వహించారు. ఆయన చేతుల మీదుగా వేలాది కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టుల పనులు కొనసాగాయి. ఇప్పుడే కాదు ఇంతకుముందు కూడా ఆదాయానికి మించిన ఆస్తులున్నవారిపై ఆకస్మిక దాడులు చేసి కేసులు పెట్టిన సందర్భాలెన్నో ఉన్నాయి. అలాంటి వారిని జైళ్లకు పంపుతున్నారు. అయినా ఇవి ఆగడం లేదు. మొన్న ఆ మధ్య హైదరాబాద్‌లో రేరా కార్యదర్శిగా, మెట్రోరైలు ప్రణాళికా విభాగం అధికారిగా ద్విపాత్రాభినయం చేస్తున్న అధికారి ఇంట్లో, ఆయన సమీప బంధువుల ఇళ్లల్లో అవినీతి నిరోధక శాఖ అధికారులు చేసినదాడుల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయి. ఏకంగా కోటి రూపాయల నగదు, కళ్లుచెదిరే ప్యాకింగ్‌లో భద్రపరిచినబంగారు ఆభరణాలు యాభైకిపైగా అత్యంత ఖరీదైన గడియారాలు, నలభై వరకు ల్యాబ్‌టాప్‌లు, ఐఫోన్లతో పాటు వివిధ బ్యాంకుల్లో కోట్లరూపాయల్లో డిపాజిట్లు, విల్లాలు, ప్లాట్లు, భూములు, తదితరవెన్నో వెలుగుచూశాయి. అంతకు ముందు కూడా ఎందరో కీలకపోస్టుల్లోఉన్న అధికారులు ఎసిబి దాడుల్లో పట్టుబడ్డారు. ప్రస్తుతం తాజాగా పట్టుబడ్డ కాళేశ్వరం ఇఎన్‌సి కానీ, అటు రేరా అధికారి కానీ ఒక్కరే వ్యవహారాన్ని ఎలా నడపగలిగారు? ఇంత భారీ ఎత్తున అవినీతికి పాల్పడుతుంటే పర్యవేక్షించాల్సిన అధికారులు, పాలకులు ఏంచేశారు. అందులో వారికి కూడా భాగస్వామ్యం ఉందా? పైవారికి కూడా ముడుపులు అందుతున్నాయా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు అధికారుల అండదండలు లేకుండా ఇన్ని కోట్ల రూపాయలు లంచాల రూపంలో భోంచేయడం సాధ్యమయ్యేపనికాదు. ఈ దాడులు కానీ, జైళ్లు కానీ చట్టాలు కానీ ఈఅవినీతి అధికారుల అక్రమాలకు అడ్డు కట్ట వేయలేకపోతున్నాయి. అవినీతికి పాల్పడేవారి సంఖ్య దేశవ్యాప్తంగా చూస్తే కోట్లలో ఉండవచ్చు. అవినీతి నిర్మూలనకు దశాబ్దాల తరబడి ప్రయత్నాలు చేస్తున్నామని నేతలు చెప్పుకుంటున్నా అది అంతకంతకు పెరుగుతున్నదే తప్ప తగ్గడంలేదు. అవినీతికి పాల్పడినట్లు రుజువు అయితే ఎంతటి వారినైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ముఖ్య మంత్రులు, కేంద్ర మంత్రులు, చివరకు ప్రధాన మంత్రితో సహా అందరూ పదేపదే హెచ్చరిస్తూనే ఉన్నారు. అవినీతి నిర్మూలన విషయంలో రాజీలేని పోరాటం చేస్తామని పెద్ద పెద్ద ప్రకటనలు ఇస్తున్నారు. దశాబ్దాలుగా కొనసాగుతున్న ఈ భారీ అవినీతి దేశానికి పెనుసవాలుగా మిగులుతుందని, చెదలపురుగులా పట్టితొలచి వేస్తుందని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పలు సందర్భాల్లో తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మొన్న ఆమధ్య నేషనల్ కాన్ఫరెన్స్ ఆఫ్ విజిలెన్స్ యాంటి కార్పొరేషన్ సదస్సును ఉద్దేశించి ప్రసంగిస్తూ వారసత్వంగా మారిన కుంభకోణాలు, అవినీతి కొన్ని రాష్ట్రాల రాజకీయాల సంస్కృతిలో అంతర్భాగమైపోయయాని అక్రమాలకు పాల్పడినవారికి సరైన శిక్షలుపడకపోతే అది మరింతగా రెచ్చిపోతుందని ఆయన హెచ్చరించారు. ఆయనే కాదు, మాజీ ప్రధానులు లాల్‌బహదూర్ శాస్త్రి, గుల్జారీలాల్ నంద, తదితర జాతీయ నాయకులెందరో అవినీతి జిడ్డు తమకు ఏమాత్రం అంటకుండాఎంతో ఆదర్శంగా ఉంటూ అవినీతిని నియంత్రించేందుకు తమవంతు కృషిచేశారు. అయితే అవినీతిముందు ఓడిపోయామని చెప్పలేం కానీ విజయం మాత్రం సాధించలేకపోయారు. ఫలితంగా భారత్‌లో అవినీతి పొగమంచులా విస్తరించిపోతున్నది. దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లతో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారు. అవినీతి అదే స్థాయిలో చొచ్చుకుపోతున్నది. గతంలో లేదనికాదు. ఇప్పుడు అది శృతిమించిపోతున్నది. దేనికైనా హద్దుపద్దు ఉండాలి. దారులుకొట్టి బతికే బంధిపోటు దొంగలకుకూడా దోపిడీకి, దోపిడీకి మధ్య కొంతవ్యవధి ఇస్తుంటారు. కానీ కొందరు అధికారులు ఆ సమయం కూడా ఇవ్వడం లేదు. ఇటు రాష్ట్రాల్లోని ఎసిబిలు కానీ, అటు కేంద్ర పరిధిలోని సిబిఐని కానీపెద్దగా పట్టించుకోవడం లేదు. గతంలోఅంతో ఇంతో భయభక్తులుండేవి. పట్టుబడి అరెస్టు అయి జైలుకు వెలితే సమాజంలో జంకు, బిడియం ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితులు మారిపోయాయి. వీరికి కొందరు రాజకీయ నాయకులు రక్షకులుగా నిలబడుతున్నారు. అందుకు వీగిపోతున్న కేసులు బలం చేకూరుస్తున్నాయి. ఏదిఏమైనా అవినీతిని నియంత్రించకుండా ఆశించిన మేరకు అభివృద్ధి సాధించడం అసాధ్యం. కానీ అవినీతిని కూకటివేళ్లతో పెకలించడం అంతసులభంకాదు. దానికి ఎంతో ధైర్యం, త్రికరణశుద్ధి, వీటన్నింటిని మించి రాజకీయాలకు అతీతంగా నిర్ణయం తీసుకోగలిగిన గుండె కావాలి.

ఈప్రపంచంలో సాధ్యం కానిదంటూ ఏదీ ఉండదు. అయితే అందుకు అవలంబించే విధానం లోపభూయిష్టంగా ఉండరాదు.




ఎల్లెన్ గ్లాస్గో

కష్టాలనేవి కలకాలం ఉండవు. క్లిష్టసమస్యలు వచ్చినప్పుడు స్థిరచిత్తులై నిలవండి.



గోల్డ్‌స్మిత్

# ప్రజావాక్కు



## గ్రంథాలయాలకు మంచి రోజులు ఎప్పుడు?

రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి కానీ ఇంకా మనకు గ్రంథాలయవిధానం ప్రత్యేకంగాతయారు కాలేదు. ఉన్నత పదవుల్లో ఆంధ్రఅధికారులే ఉన్నారు. ప్రభుత్వాలు మంచి తలపెట్టినా అధికారులు నిర్లక్ష్యంగా ఉన్నారు. చైర్మన్లు గ్రంథాలయ పరిషత్ అధ్యక్షులు ఉత్సవ విగ్రహాల్లా తయారయ్యారు. అధికారులచేతుల్లో కీలుబొమ్మల్లా తయారయ్యారు. తోక జాడిస్తే తమకు వచ్చే రెమ్యూనరేషన్లు రావనే బెంగ కూడానూ! గ్రంథాలయ ఉద్యోగ సంఘాలు అధికారుల కనుసన్నల్లో వారిఆగ్రహాలకు ఆనందాలకు తలుపుతూ పనిచేస్తున్నారు. అలా కాకుండా అందరూ మంచే చేస్తే?! కొత్తఉద్యోగాలు రాలేదు. గ్రంథాలయ విధానంలేదు. ఆంధ్రాఅధికారుల పెత్తనంపోలేదు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులజీవితాలు మారలేదు. సాంకేతికంగా లైబ్రరీలు 1శాతం కూడా ఆధునీకరణ కాలేదు.

-కిరణ్, హైదరాబాద్

## సీనియార్టీ ప్రాతిపదికగా ప్రమోషన్లు ఇవ్వాలి

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో విద్యాశాఖకు సంబంధించిమే, జూన్ నెలల్లోస్కూల్స్ ప్రారంభమయ్యేనాటికి టీచర్లకు ప్రమోషన్లు ఇవ్వడానికి, ట్రాన్స్ఫర్లుచేయడానికి ప్రభుత్వం సమాయత్తమవుతుంది. ఈనేపథ్యంలో ఎవరు ప్రాతినిధ్యంవారు చేస్తూ ఉన్నారు. ప్రమోషన్లు ప్రాతిపదిక సీనియారిటీ అవ్వాలి. కానీ గత కొన్నిదశాబ్దాలుగా అలా జరగడంలేదు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు, కుంటి ,గుడ్డి మొదలగు అంగవైకల్యం ఉన్నవారు, మనోవైకల్యం ఉన్నవారు, ఆటగాళ్లు పాటగాళ్లు అనేకరకాల వాళ్లు, చట్టాలలోని లోపాలను అడ్డుగా పెట్టుకొని ప్రమోషన్లు పొందుతూ ఉన్నారు. ప్రమోషన్ల ప్రక్రియ ప్రారంభించినప్పుడు ఆ ప్రక్రియ పూర్తయ్యే వరకు డైరెక్ట్ రిక్రూట్మెంట్ వాళ్లకి పోస్టింగ్ ఇవ్వరాదు.

- వీరగంట భాస్కర్ రావు, విజయనగరం జిల్లా

## ఎదురుకాల్పులు ఆమోదయోగ్యంకాదు

మావోయిస్ట్, పోలీస్ బలగాల మధ్య కర్రెగుట్టలలో జరుగుతున్న ఎదురుకాల్పులు ఎంతమాత్రం ఆమోదయోగ్యమైన పని కాదు. మావోయిస్ట్ల సమస్యను ఆర్థిక సామాజిక కోణంలో కాకుండా శాంతి భద్రతల సమస్యగా చూడడం వల్లనే ఈఘర్షణ పూర్వవాతావరణం ఏర్పడింది. అయితే పౌర సమాజం ముఖ్యంగా తెలంగాణ పౌర సమాజం 2004లో చర్చల పేరుతో ఒక ప్రయోగం చేసింది.

- భారత అవినాష్, జనగామ

## రికార్డులలోనే వ్యవసాయ భూమి?

ప్రభుత్వ ఆర్థిక సహాయంతో పేద ప్రజలకు కొని ఇచ్చిన కాలనీలలో ఇండ్లస్థలాల భూమి అక్రమాలు ఒకచోట జరుగుతుండగా కాలనీ భూమి కొంతమంది రైతుల పేరిట ఉంది వారికి రైతుబీమా, రైతుబంధుప్రభుత్వ ఆర్థికసహాయం అందుతుంది. వ్యవసాయ శాఖ, రెవిన్యూ శాఖ అధికారుల ప్రకారం అట్టి కాలనీఒక రైతుకు చెందినదిగా రికార్డులలో నమోదు అయింది. రియల్‌గా ఫీల్డ్ మీద చూస్తే కాలనీలలో పేద ప్రజలు ఇల్లు కట్టుకొని ఉన్నారు. కొన్ని రిజిస్ట్రేషన్ అయినాయి. మరి కొన్ని కాలేదు. ఇట్టి వారికి స్థానిక గ్రామపంచాయతీ, రెవిన్యూ శాఖ ఇండ్ల యజమానుల హద్దులు నిర్ణయించి ఇంటి నెంబర్లు ఇవ్వాలి. ఇండ్లకు కరెంటు, మంచినీటి వసతికి గ్రామపంచాయతీ నల్లా నీళ్ల సరఫరా చేయాలి. రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ ఎవరి స్థలాలు వారికి ఉండే విధంగా తగిన చర్యలు తీసుకోవాలి.

- రాపాక రవీందర్, జనగాం

## నష్టపోయేది పాక్ మాత్రమే..

సిమ్లా ఒప్పందానికి ఒకచారిత్రక నేపథ్యం ఉంది. 1971 బంగ్లాదేశ్ అవతరణ జరిగిన తరువాత వచ్చిన ఒప్పందం ఇది. కేస్ ఫైర్ లైన్ అని బోర్డర్ లైన్ అని పిలువాల్సిందని ఇందిరాగాంధీ పైన విమర్శలు వచ్చినా ఓపిక వహించిన ఘనత మన దేశానికి దక్కుతుంది. మరి సిమ్లాఒప్పందం రద్దు తరవాత నియంత్రణ రేఖలు చెరిగిపోతాయి. అలాగే ఆధీన రేఖలు మలిగిపోతాయి. 1960-70లలో దక్షిణాసియా దేశాలలో సంపన్న దేశంగా వెలుగొందిన పాక్ నేడు ప్రపంచం ముందు తలదించుకుని పరిస్థితి ఉన్నది అంటే అతిశయోక్తి లేదు. పరిస్థితి ఏది ఎమైనా సిమ్లా ఒప్పందం రద్దుతో నష్టపోయేది పాక్ మాత్రమే.

- భారత అవినాష్, జనగామ

## నూతన విద్యా సంస్కరణలు

ఏపి రాష్ట్ర అధికార తెలుగు దేశం పార్టీ వివిధ శాఖల్లో పనితీరు మార్చే విధానాల్లో విద్య విధానంలో అవసరమైన మార్పులకు నిర్ణయం తీసుకున్నారు. వాటిలో అన్ని అంశాలు చాలా విలువైనవి. అమలులో చాలా ఉన్నత ప్రమాణాలు సాధించవచ్చు. విద్యార్థులపై పుస్తకాల ఒత్తిడి తొలగింపు, మానవతా విలువల బోధన, స్వతంత్ర పోరాట వీరుల చరిత్రలు, ఫ్లాష్ కార్డులు, ఇంటి పనుల్లో పిల్లల తోడు, లింగ సమానత్వం ప్రధానమైనవి. రాజకీయ జోక్యం లేకుండా అన్ని స్థాయిలలో జరిగేటట్లుచేస్తే విద్యాస్థాయిదేశంలో మంచిప్రగతి పథంలో ఉంటుంది.

-బొల్లోజు మేఘానాధమ్, విశాఖపట్నం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpagevaarta@gmail.com)

# ఉగ్రవాదానికి ఊతం డ్రగ్స్

**ప్రభుత్వాలు సరిహద్దు రాష్ట్రాలపై నిఘా ఉంచాలి. ఫెడరలిజాన్ని గౌరవించాలి. రాష్ట్రాలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండాలి. వివక్షత అణిచివేత ధోరణులు శ్రేయోస్కరం కాదు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉండాలి. సంకుచిత ధోరణులు, వివక్షత, అణిచివేతతో కూడిన పాలన ఎల్లప్పుడూ ప్రమాదమేనని పాలకులు గ్రహించాలి. దేశంలో ఉన్న అలజడులు, ఉగ్రవాద కార్యకలాపాలకు ఉన్న ప్రధాన కారణాలు ఇకనైనా పాలకులు గ్రహించి, అందరితో చర్చించి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం ద్వారా నిర్మూలన చేయవచ్చు. నిఘా సంస్థలు మరింత పారదర్శకంగా పని చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగం ప్రకారం వ్యవహరిస్తే అందరికి సమ న్యాయం జరుగుతుంది అని గ్రహించాలి. మన దేశానికి నష్టం కలిగించే విధంగా ప్రవర్తించే దేశాలపై అంతర్జాతీయ సంస్థల ద్వారా చర్యలు తీసుకునే విధంగా ఒత్తిడి తేవాలి. అవసరమైతే మన సత్తా చాటాలి.**

ఐ.ప్రసాద రావు

నేడు ప్రపంచవ్యాప్తంగా సవాలుగా ఉన్న పెను ప్రమాదం ఉగ్రవాదం. వివిధ దేశాల్లో ఉన్న అసమానతలు, అణచివేతలు, వివక్షతలు, రాజకీయ ఆర్థిక సామాజిక పరిస్థితులు, ముఖ్యంగా జాతి, మత సంఘర్షణలు, వేర్పాటువాదం, సంకుచిత ధోరణులు, దోపిడి వంటి పలు కారణాల వల్ల ఉగ్రవాదం మర్రిచెట్టు వలే వివిధ దేశాల్లో విస్తరించి ప్రాణ, ఆస్తి నష్టాలకు కారణం అవుతుంది. గత వారంలో మనదేశంలో కాశ్మీర్, పెహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడుల్లో సుమారు 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడంతో ప్రపంచవ్యాప్తంగా మరల ఉగ్రవాదం అంశం మరింత సీరియస్‌గా అందరి దృష్టి సారించే విధంగా చేసింది. ముఖ్యంగా భారత్‌పై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదం దశాబ్దాలుగా అనేకసార్లు వివిధ ప్రాంతాల్లో దాడులు చేయడం జరిగింది. సాక్షాత్తు దేశ ప్రజాస్వామ్య నిలయంగా భావించే పార్లమెంటుపై కూడా తీవ్రవాదులు దాడిచేసిన ఘటన జరిగింది. పైన తెలిపిన వివిధ కారణాలతోపాటు అసలు ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదం పెరగడానికి కావలసిన అత్యంత ప్రధానమైన వనరు ఆర్థికపరిపుష్టత, ఈ ఆర్థిక వనరు సులభంగా ఉగ్రవాదులకు 'డ్రగ్స్ వ్యాపారం' ద్వారా లభిస్తుంది అని వివిధ దర్యాప్తు సంస్థలు, నిఘాసంస్థలు తమ తమ నివేదికల ద్వారా కోర్టులకు, ప్రభుత్వాలకు, ప్రపంచానికి తేటతెల్లం చేస్తున్నాయి. అదే సమయంలో వివిధ దేశాలు ఉగ్రవాదులకు ఆశ్రమం కల్పిస్తూ, పెంచి పోషిస్తున్నాయి. ముఖ్యంగా మన దేశంలో ఉగ్రవాదం దశాబ్దాలుగా వెంటాడుతూనే ఉంది. దీనికి ప్రధాన కారణం మన సరిహద్దు దేశం పాకిస్థాన్ ప్రోద్బలంతో జమ్మూ కాశ్మీర్‌లో ఉగ్రవాదం తరచూ బుసలు కొడుతోంది. అనేకమంది అమాయక ప్రజల ప్రాణాలు, సైనికుల జీవితాలను బలితీసుకుంటోంది. ఇక ఈశాన్య రాష్ట్రాల్లో అస్సాం, మణిపూర్, త్రిపుర, మేఘాలయ మిజోరాం వంటి రాష్ట్రాల్లో మయన్మార్ బంగ్లాదేశ్ ఆఫ్ఘానిస్థాన్ వంటి దేశాల ద్వారా వివిధ రకాల మత్తు పదార్థాలు దేశంలోకి అక్రమ రవాణా జరగటం తద్వారా ఉగ్రవాదులకు ఆర్థిక సహకారం దొరకడం ద్వారా ఉగ్రవాదం మరింత బలపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే, కాశ్మీర్‌లో సుమారు 40శాతం మంది యువత మత్తు పదార్థాలకు బానిసలైనారు అని పలు నివేదికలు చెబుతున్నాయి. ఈ నార్కోటిక్స్ వ్యాపారం ద్వారా అనేకఉగ్రవాద సంస్థలు లష్కరే ఈ తోయిబా (ఎల్.ఈ.టి) వంటి సంస్థలు ఆర్థికంగా బలపడంతోపాటు, మత్తులకు బానిసలైన యువతను ఉగ్రవాదం వైపు మళ్లిస్తూ, తర్ఫీదు ఇస్తూ అనేక దాడులు చేయించడం జరుగుతుంది. అనేక రకాలైన అత్యాధునికమైన తుపాకీలు, డ్రోన్లు, బాంబులు, ఎలక్ట్రానిక్ పరికరాలు, యుద్ధ సామాగ్రి, నిఘా వ్యవస్థ సమకూర్చుకుంటూ ప్రభుత్వాలకు, ఆయా దేశాల సైనిక శక్తికి ఛాలెంజ్‌గా ఉండుట గమనార్హం. దీంట్లో భాగంగానే, కాశ్మీర్‌లో, ఇతర సరిహద్దు రాష్ట్రాల్లో ఉగ్రవాదులకు స్థానికులు ఆశ్రయం అందిస్తున్నారు. స్థానికప్రజలకు అవగాహన కల్పించేందుకు కృషి చేయాలి. దేశానికి సంబంధించిన బడ్జెట్‌లో ఎక్కువ భాగం సైనిక రంగానికి కేటాయించడం జరుగుతుంది. ఇకనైనా యువతపై ప్రత్యేక శ్రద్ధవహించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు చేపట్టాలి. మతోన్మాదశక్తులుగా, యుద్ధోన్మాద శక్తులుగా మారకుండా చూడాలి. ఇక ఒడిసా, ఆంధ్రప్రదేశ్‌లోని మన్యం ప్రాంతాలలో, జార్ఖండ్, బీహార్, ఉత్తరాఖండ్‌లోని డెహ్రాడూన్ వంటి



ప్రాంతాల్లో 'గంజాయి' పండిస్తూ దేశవ్యాప్తంగా పెద్దఎత్తున అక్రమ రవాణా చేస్తూ డబ్బులు సంపాదిస్తున్నారు. అనేక అక్రమాలకు, దోపిడీలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా యువతను చెడువ్యసనాలకు బానిసలుగా మారి సమాజంలో అనేక రుగ్మతలకు కారణం అవుతున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మత్తుకు అలవాటైన యువత కారణం అవుతున్నారు. మన దేశంలోకి సరిహద్దు దేశాలైన చైనా, పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఆఫ్ఘానిస్థాన్ మయన్మార్, భూటాన్ వంటి దేశాల ద్వారా అనేక విధాలుగా అనేక రకాలైన మత్తుపదార్థాలు హెరాయిన్, గంజాయి, నల్లమందు వంటివి అక్రమ మార్గంలో దళారుల ద్వారా వివిధరూపాల్లో ఘన, ద్రవ, పౌడర్ రూపాల్లో వివిధరకాల ఏజెంట్లద్వారా కావలసిన వారికి సురక్షితంగా చేరుతుంది. కోట్లరూపాయలు అక్రమార్కులకు, ఉగ్రవాదులకు, ఉగ్రవాద సంస్థలకు చేరుతుంది. ఐ.యస్.ఐ వంటిసంస్థలు సహకారం పుష్కలంగా ఉంటుంది అని నిఘాసంస్థలు తేల్చిచెబుతున్నారు. ఈ నార్కోటిక్స్ వ్యాపారం ద్వారా లభించే ఆదాయం ద్వారా పలు ఉగ్రవాద సంస్థలు అనేకమంది యువకులను ఆకర్షించి, తర్ఫీదుఇస్తూ ఉగ్రవాదులుగా మారుస్తూ, మారణహోమం సృష్టించడానికి, ఆస్తినష్టం వాటిల్లించడానికి వివిధ దేశాలకు పంపుతున్నారు. నిరుద్యోగంతో బాధపడుతున్న యువత, మత్తు పదార్థాలకు బానిసలైనారు ఎక్కువగా ఉగ్రవాదులుగా, నార్కోటిక్ టెర్రరిజం వైపు ప్రయాణం చేస్తున్నారు. దీంతో సరిహద్దు రాష్ట్రాల్లో ఎదో రూపంలో భారతదేశంలో ఉగ్రవాద దాడులు జరుగుతున్నాయి. దీనికి తోడు పాలకులు, ప్రజా ప్రతినిధులు ప్రసంగాలు కొన్నివర్గాల్లో, మైనారిటీల్లో ఆందోళన కలిగిస్తోంది. 'విద్వేష ప్రసంగాలకు' ఇకనైనా స్వస్తి పలకాలి. భారత రాజ్యాంగం ప్రకారం అందరినీ సమానంగా చూడాలి. ప్రాథమిక హక్కులు కాపాడాలి. సరిహద్దు రాష్ట్రాల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలి. యువతను ఉపాధి రంగాల్లో భారీఎత్తున తరలించాలి. గిరిజన ప్రాంతాల్లో అటవీ హక్కుల చట్టం ద్వారా గిరిజనులకు లబ్ధి కల్పించేందుకు కృషి చేయాలి. ముఖ్యంగా మన దేశంలో ఉన్న మైనారిటీ ప్రజల రక్షణకు భరోసా కల్పించాలి. మెజారిటీ ఉంది కదా అని, పాలకులు రాజ్యాంగ నియమాలు పాటించకుండా, గిరిజన, మైనారిటీ ప్రజల రక్షణకు విరోధమైన చట్టాలు చేసి, వారిలో ఆగ్రహావేశాలు రగిలించరాదు. కార్పొరేట్ వ్యక్తులకు, సంస్థలకు గిరిజన ప్రాంతాల్లో అటవీ ప్రాంతంలో ఉన్నఅపారమైన ఖనిజ సంపద దోచిపెట్టరాదు. ముఖ్యంగా దేశంలో ఉన్న మావోయిస్టులు ప్రభావం, ఇతర దేశాల ద్వారా మన దేశంలో ప్రవేశించే ఉగ్రవాదులను అరికట్టాలంటే ముఖ్యంగా దేశంలో ఉన్న'యువతను' సరైన మార్గంలో ఉంచాలి. ముఖ్యంగా విద్యతోపాటు సమానమైన అవకాశాలు అందించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. తల్లిదండ్రులు తమ పిల్లల పెంపకంపై దృష్టి సారించాలి. ప్రభుత్వాలు సరిహద్దు రాష్ట్రాలపై నిఘా ఉంచాలి. ఫెడరలిజాన్ని గౌరవించాలి. రాష్ట్రాలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండాలి. వివక్షత అణిచివేత ధోరణులు శ్రేయోస్కరం కాదు. భిన్నత్వంలో ఏకత్వం అనే భావనకు కట్టుబడి ఉండాలి. సంకుచిత ధోరణులు, వివక్షత, అణిచివేతతో కూడిన పాలన ఎల్లప్పుడూ ప్రమాదమేనని పాలకులు గ్రహించాలి. దేశంలో ఉన్న అలజడులు, ఉగ్రవాద కార్యకలాపాలకు ఉన్న ప్రధాన కారణాలు ఇకనైనా పాలకులు గ్రహించి, అందరితో చర్చించి శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం ద్వారా నిర్మూలన చేయవచ్చు. నిఘా సంస్థలు మరింత పారదర్శకంగా పని చేసేవిధంగా చర్యలు తీసుకోవాలి. రాజ్యాంగ ప్రకారం వ్యవహరిస్తే అందరికి సమ న్యాయం జరుగుతుంది అని గ్రహించాలి. మన దేశానికి నష్టం కలిగించే విధంగా ప్రవర్తించే దేశాలపై అంతర్జాతీయ సంస్థల ద్వారా చర్యలు తీసుకునే విధంగా ఒత్తిడి తేవాలి. అవసరమైతే మన సత్తా చాటాలి. ●

# సింధుజలాలు జీవనాధారాలు

తరిగోపుల నారాయణస్వామి

సింధు జలాలు భారతదేశం, పాకిస్థాన్ దేశాల జీవనాధారాలు. హిమాలయ పర్వతాలలో జన్మించిన సింధు నది పంజాబ్, సింధ్ ప్రాంతాలను గమిస్తూ అరేబియా సముద్రంలో కలుస్తుంది. దీని ఉపనదులు జీలం, చినాబ్, రవి, బియాస్, సట్లెజ్ కలిసి విస్తృతమైన నదీ వ్యవస్థను రూపొందిస్తాయి. ఈ నదుల నీరు వ్యవసాయం, తాగునీటి అవసరాల కోసం భారతదేశం, పాకిస్థాన్ రెండూ అధికంగా వినియోగిస్తున్నాయి. సింధు జలాల ప్రణాళిక రెండు దేశాల అభివృద్ధికి కీలకమైనది. సింధు నది పరివాహక ప్రాంతంలో పాకిస్థాన్ జనాభాలో సుమారు 60శాతం మంది నివసిస్తున్నారు. పాకిస్థాన్ మొత్తం వ్యవసాయంలో సింధు జలాలపై ఆధారపడే ప్రాంతం 80శాతం వరకు ఉంటుంది. భారతదేశంలోనూ ప్రత్యేకంగా పంజాబ్, జమ్ముకాశ్మీర్ రాష్ట్రాల్లో పెద్ద సంఖ్యలో ప్రజలు సింధు ఉపనదులపై ఆధారపడి వ్యవసాయం కొనసాగిస్తున్నారు. సింధు జలాలు లేకపోతే ఈ ప్రాంతాల్లో సాగు నష్టపోయి, ఆహార ఉత్పత్తి తీవ్రంగా తగ్గిపోతుంది. 1960లో సంతకం చేసిన సింధు జలాల ఒప్పందం ప్రకారం, ప్రధాన నదులైన సింధు, జీలం, చినాబ్ నదులపై పాకిస్థాన్ అధికారం పొందింది, నీటిని పూర్తిగా వినియోగించకపోవడం వలన పెద్దఎత్తున నీరు పాకిస్థాన్‌కు వెళ్లిపోయేది. ప్రస్తుతం భారత్ తన హక్కును వినియోగించుకునేందుకు చర్యలు చేపట్టింది. పాకిస్థాన్‌కు




భారత్ నీరు ఇవ్వడం తగ్గించినచో, అక్కడి వ్యవసాయ వ్యవస్థ తీవ్రఇబ్బందులు ఎదుర్కొనవచ్చు. ఇటీవల భారత దేశం తన వాటాలోని సింధుజలాలను పాకిస్థాన్‌కు ఇవ్వకూడదని నిర్ణయం తీసుకుంది. పాకిస్థాన్ తరచుగా భారత్‌పై శత్రుధోరణి అవలంబించడం, ఉగ్రవాదానికి మద్దతు ఇవ్వడం వంటి పరిస్థితుల దృష్ట్యా, భారత్ తన నీటిహక్కులను పూర్తిగా వినియోగించుకోవాలని నిర్ణయించింది. భారతదేశం ఇప్పుడు జలాశయాలు నిర్మించి, డ్యాములు ఏర్పాటు చేసి, సింధు జలాలను నిల్వ చేసుకునే ప్రణాళికలను వేగవంతం చేస్తోంది. ఈ నిర్ణయం వల్ల భారత్‌కు సాగునీటి విస్తరణ, విద్యుత్ ఉత్పత్తి పెరుగుదల వంటి ప్రయోజనాలు లభించనున్నాయి. భారతదేశం తనవాటా సింధు జలాలను సక్రమంగా వినియోగించుకోవడం దేశ ఆర్థిక వ్యవస్థను మరింత బలపరిచే అవకాశం ఉంది. నూతన నీటి నిల్వ ప్రణాళికలు, మైక్రోఇరిగేషన్ పద్ధతులు, వ్యవసాయ ఆధారిత ప్రాజెక్టులు సక్రమంగా అభివృద్ధి చేయాలి. తాగునీటి అవసరాలనుతీర్చడంలో, విద్యుత్ ఉత్పత్తి పెంపులో, దేశీయ ఆహార భద్రతను మెరుగుపరచడంలో సింధుజలాలు కీలకపాత్ర పోషించగలవు. సమర్థవంతమైన నీటి నిర్వహణ ద్వారా భారత్ జలవనరులను భవిష్యత్‌తరాల కోసం సంరక్షించగలదు. సింధు జలాల పరిరక్షణ వినియోగంపై భారతదేశం తీసుకుంటున్న కొత్త దిశ దేశ భద్రత, ఆర్థికాభివృద్ధి, జలవనరుల స్వావలంబనను పెంపొందించేందుకు కీలకమవుతోంది. హిమాలయాల నుంచి ప్రవహించే ఈపవిత్ర నదులు భారతదేశ భవిష్యత్తుకు వెలకట్టలేని వనరులు. శాస్త్రీయ జల వనరుల నిర్వహణ, ప్రజల అవగాహన పెంపు, నదీ కాలుష్య నివారణచర్యలు కలిసివచ్చినప్పుడు మాత్రమేసింధు జలాల విలువను గౌరవిస్తూ భవిష్యత్తులో ముందుకునడవగలం. ●

# తెలుగు వన్నెచిన్నెలు ఏమాత్రం?

కోట దామోదర్

విద్యావంతులు మాతృభాష సమస్యను ఎదుర్కొంటే మనం కలలు కంటున్న స్వేచ్ఛా భారతాన్ని సాధించలేమని, అన్ని స్థాయిలలో మాతృభాషను ప్రభుత్వ భాషగా, బోధనా భాషగా కొనసాగించాలని మహాత్ముడు ఆనాడే కోరారు. నేటికీ మహాత్ముడి మనోవ్యధను చిత్రించే పరిస్థితులు ఎందుకున్నాయో అందరూ ఆలోచించాల్సిన విషయమే. భారత రాజ్యాంగం (ఆర్టికల్ 350) కొఠారి కమిషన్ ప్రాథమిక స్థాయిలో మాతృభాషా మాధ్యమం అనివార్యమైన అవసరం అని సూచించారు. యునెస్కోతో పాటు అనేక అభివృద్ధి చెందిన దేశాలుకూడా పిల్లలకు మాతృభాషలోనే చదువు చెప్పాలని చెబుతున్నాయి. ఉత్పత్తిలో అత్యున్నత స్థాయి అభివృద్ధి సాధించిన జపాన్ దేశీయ మాధ్యమాన్ని అత్యున్నత స్థాయిలో అమలు చేస్తోంది. భారత ప్రభుత్వం 2010లో ప్రాథమిక స్థాయి నుంచి మాతృభాషా మాధ్యమాన్నే అమలు చేయాలని నిర్ధేశించినప్పటికీ ఎలాంటి ఫలితం ఇవ్వకపోవడం బాధాకరమైన విషయం. చాలా దేశాలు మాతృభాషకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తుండగా, మన దేశం మాత్రం ఆంగ్ల భాషకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం విచారకరం. యువత ఇంగ్లీషు భాషపై ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుండటంతో అన్ని రాష్ట్రాల్లో మాతృభాషా మాధ్యమాన్ని బోధించే ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి ఏర్పడింది. తెలుగు వద్దు ఆంగ్లం ముద్దు అంటూ ప్రైవేట్ పాఠశాలలు యువతను, తల్లిదండ్రులను విశేషంగా ఆకర్షిస్తున్నా, అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వం వారిపై చర్యలు తీసుకోకపోవడం శోచనీయం. భాష ఒక దేశం నాగరికత, సంస్కృతి ప్రజాజీవితాన్ని ప్రతిబింబిస్తుంది. భాష అనేది భావాన్ని వ్యక్తీకరించడానికి మాత్రమే కాకుండా, భావాలు ఏకీకృతం చేయడానికి భిన్నత్వంలో ఏకత్వాన్ని సాధించడానికి సహాయపడుతుంది. మనం తల్లి నుండి మొట్టమొదటగా నేర్చుకునేది, ఎక్కువగా మాట్లాడేదీ, భావోద్వేగ లేదా హృదయాను గత సంబంధం కలిగినదీ, ప్రతిచర్యలో ఉపయోగించేది మాతృభాష. చదువు సమయంలో పిల్లలకు ఆసక్తి, అవగాహన పెంపొందించేందుకు మాతృభాషలో బోధన తప్పనిసరి. విద్యార్థులకు కొత్త విషయాలపై అవగాహన కల్పించడంలో మాతృభాష ముఖ్య పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో బోధించడం వల్ల పిల్లల్లో ఆత్మవిశ్వాసం, దేశభక్తి పెంపొందుతాయి. మాతృభాషలో వ్యక్తీకరించడం, బోధించడం నేర్చుకోవడం వంటి ప్రక్రియలు సులభతరం అవుతాయి. వ్యక్తిత్వ వికాసం, కళాపోషణ, సాహిత్య అభినయం, సృజనాత్మకత, తీర్పు మొదలైన వాటిలో మాతృభాష ప్రధాన పాత్ర పోషిస్తుంది. మాతృభాషలో చదువుకోవడం వల్ల ప్రతి పాఠాన్ని కంఠస్థం చేయకుండా సులభంగా అర్థం చేసుకోవచ్చు. అర్థం చేసుకున్న పాఠం మరచిపోలేం. అంతేకాదు సందేహాలను నివృత్తి చేసుకోవచ్చు. అవగాహన భావాలు స్వేచ్ఛగా వ్యక్తీకరించడానికి వీలు కల్పిస్తుంది. విద్యార్థి మాతృభాషలో జ్ఞానాన్ని పెంపొందించుకుని స్వీయ రచనకు సిద్ధమవుతాడు. మాతృభాషలో విద్యాబోధన చేస్తే విషయం బాగా అర్థమవుతుంది. ఇంగ్లీషు మీడియంలో చదివే పిల్లలు పాఠంపై పట్టు సాధించలేరు. ఇంగ్లీషు మీడియంలో చదివిన వారిని, మాతృభాషా మాధ్యమంలో చదివిన వారిని పరిశీలించినప్పుడు మాతృభాషా మాధ్యమంలో చదివే వారికి పాఠ్యాంశాలపై




ఎక్కువ అవగాహన ఉంటుంది. ఇప్పటివరకు ఏ పార్టీ అయినా ప్రాథమిక విద్యను ఇంగ్లీష్ మీడియానికి మార్చుతామని, తెలుగుని ఒక సబ్జెక్టుగా మాత్రమే ఉంచుతామని హామీలు ఇవ్వడం జరిగింది. అంతేతప్ప ప్రాథమిక విద్యను తెలుగు మాధ్యమంలో ఉంచి ఇంగ్లీష్‌ని ఒక సబ్జెక్టుగా ఉంచుతామని ఏ ఒక్కపార్టీ కూడా ఇంతవరకు హామీ ఇవ్వలేదు. తెలుగు మాధ్యమంలో చదువుకు, ఉపాధికి ఏ పార్టీ కూడా హామీలు ఇవ్వకపోవడమే కాదు గత మూడేళ్ల నుంచి అనేక ప్రాథమిక పాఠశాలలను ఆంగ్ల మాధ్యమంగా మార్చారు. దీంతో పాటు మిగిలిన పాఠశాలలను కూడా మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇకనుంచి అన్ని పాఠశాలలు ఇంగ్లీష్ మీడియం అవుతుందనడంలో సందేహం లేదు. ఇందుకు కారణం విద్యార్థుల తల్లిదండ్రులు ఆంగ్లమాధ్యమంపై మక్కువ చూపుతున్నారనే ఒక్కకారణం చూపుతూ తెలుగు మాధ్యమాన్ని లేకుండా తీసిపారేస్తున్నారు. అందువల్ల విద్యార్థులకు మాతృభాషపై పట్టు కోల్పోవడమే కాక గురువులు చెప్పే పాఠంలోని సందేహాలను నివృత్తి చేసుకునే అవకాశం లేకుండా పోయింది. ఒకానొక సందర్భంలో మహాత్మాగాంధీ మాతృభాషలో విద్య ఉంటె స్వరాజ్యం ఎప్పుడో వచ్చేది అన్నారట. ఇది మాత్రం అక్షర సత్యమే, భాషా చాతుర్యం ఉంటే ఏదైనా సంక్లిష్టమైన విషయాన్ని సులభంగా పరిష్కరించగలం. మనం చెప్పదలుచుకున్న ప్రతిదాన్ని క్షణాల్లో వివరించగలం. ఊహాత్మక ఆలోచనకు, ఊహాత్మక శక్తికి, సృజనాత్మకతకు మూలం మాతృభాష. మాతృభాషను విస్మరించి పరభాషకు పట్టం ఎందుకు కడుతున్నారంటే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా పరభాషలోనే దొరుకుతున్నాయి. కాబట్టి అందుకు విద్యార్థుల తల్లిదండ్రులు వారి పిల్లలను ఆంగ్ల మాధ్యమంలోనే చదివించడానికి ఆసక్తి చూపుతున్నారు. మాతృభాషలో ప్రాథమిక విద్య లేనందున విద్యార్థుల్లో సృజనాత్మక నైపుణ్యం కోల్పోతున్నారు. ఆంగ్ల మాధ్యమం వల్ల పిల్లలు మానసిక ఒత్తిడికి గురవుతున్నారు. అంతేకాకుండా ఆంగ్లమాధ్యమంలో చదివిన విద్యార్థులు తెలుగు మాట్లాడితే అందులో చాలావరకు తప్పులు ఉంటున్నాయి. అంటే వారు కనీసం మాట్లాడటానికి కూడా విముఖత చూపుతున్నారు. రాబోవు రోజుల్లో తెలుగుమాట్లాడేవారి సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశముంది. ఆంగ్ల మాధ్యమానికి ఉన్నంతగా ప్రోత్సాహకాలు తెలుగుమాధ్యమానికి లేకపోవడంతో ప్రజలు కూడా తమ పిల్లలు ఉన్నత ఉద్యోగాలలో స్థిరపడాలని మార్పు కోరుకుంటున్నారు. అభివృద్ధి చెందిన దేశాలన్నీ మాతృభాషకే మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారు. తెలంగాణలో ప్రభుత్వ బడులు మూసివేయడం బాధాకర మైన విషయం. అందుకు కారణం బడుల్లో పిల్లలు లేకపోవడంవల్లే మూసివేస్తున్నామని ప్రభుత్వం చెబుతుంటే విద్యార్థుల తల్లిదండ్రులు మాత్రం పాఠశాలలో టీచర్స్ కొరతవల్లే పిల్లలను పంపలేకపోతున్నామని చెబుతున్నారు. కానీ ఆయా ప్రభుత్వ బడుల్లో పిల్లలుచేరకపోవడానికి, తల్లిదండ్రులు చేర్పించకపోవడానికి గల అసలు కారణాలను తెలుసుకోవడానికి అధికారికంగా, శాస్త్రీయంగా ఒక్కప్రయత్నం కూడాజరగలేదు. పిల్లలను తెలుగు మీడియం చదివిస్తే రాబోవు రోజుల్లో సరైన ఉద్యోగ అవకాశాలు ఉండవేమో అనే ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం చదువుకొరకు ఊరిబడిని వదిలి, కిక్కిరిసిన బస్సుల్లో తమపిల్లలను పేరెంట్స్ దూరప్రాంతాల్లో ఉన్న ప్రైవేటు బడులకు పంపడానికి అనేక కారణాలున్నాయి. ఆంగ్ల మాధ్యమ బోధన అందులో మొదటిది. కాగా సర్కారుబడుల్లో ముఖ్యంగా ప్రైమరీస్థాయిలో ఒకటి లేదా రెండుగదుల్లో అన్ని తరగతులు ఒకరు లేదా ఇద్దరు టీచర్లునిర్వహించాల్సి రావడం మరొక ప్రధాన కారణం. ప్రభుత్వ పాఠశాలలు మూతపడకుండా, ఉపాధ్యాయులకొరత నివారించేందుకు రాష్ట్రప్రభుత్వం తగుచర్యలు తీసుకోవాలి. తెలుగు భాషను ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. ●

# అఖిలపక్ష భేటీకి మోడీ గైర్హాజర్..

## ఏఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఫైర్



జైపూర్, ఏప్రిల్ 28: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. పహల్గాం ఉగ్రదాడిపై చర్చించేందుకు ఏప్రిల్ 23న ఢిల్లీలో ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశానికి మోదీ గైర్హాజరు కావడాన్ని ఆయన తప్పుబట్టారు. అన్ని పార్టీల ముఖ్య నేతలు ఆ సమావేశానికి వచ్చారు. కానీ ప్రధాని మోదీ రాకపోవడం బాధా కరం. బీహార్‌లో రాజకీయ ప్రసంగం ఇవ్వడానికి మాత్రం ఏప్రిల్ 24న మోదీజీ వెళ్లారు. అఖిలపక్ష సమా వేశానికి హాజరై ప్రభుత్వ వద్దన్ను ప్రణాళికను ప్రధాని వివ రించి ఉండాల్సింది. మా నుంచి ఎలాంటి సహకారం కావాలో అడిగి ఉండాల్సిందని ఖర్గే వ్యాఖ్యా నించారు. సోమవారం రాజస్థాన్‌లోని జైపూర్ లో కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన 'సంవిధాన్ బచావో' ర్యాలీలో పాల్గొని పార్టీ చీఫ్ ప్రసం గించారు. కాంగ్రెస్ పార్టీలోని ప్రతీ నేతకు భారతదేశమే ముఖ్యం. అదే పరమావధి. దేశం తర్వాతే పార్టీలు, మతాలు. దేశం కోసం మనమంతా ఏకమై నిలవాలి. దేశం కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలను అందరం సమ ర్థించాలి. కాంగ్రెస్ పార్టీ ఐకమత్యం గురించి చెబుతుంటే బీజేపీ విభజన వాదంతో ముందుకుపోతోంది. భారత దేశం లో రాజ్యాంగమే అత్యున్నత మైంది. దాని ప్రకారమే దేశం లోని ప్రజాస్వామిక వ్యవస్థలు నడుస్తాయి. అంబేడ్కర్ రాసిన రాజ్యాంగ శక్తి వల్లే టీ అమ్ముకునే వ్యక్తి కూడా ప్రధానమంత్రి కాగలిగారు. పహల్గాం ఉగ్రదాడితో మన దేశం ప్రతిష్టకు భంగం కలిగింది. అటువంటి కష్టకా లంలో ప్రధాని మోదీ బీహార్‌లో ఎన్నికల ప్రచారం చేయడం దారుణం. మోదీ సర్కారు వల్ల మన దేశానికి ద్రవ్యోల్బణం, నిరుద్యోగమే మిగిలాయి. అలాంటి పాలకులు దేశాన్ని బలహీనపరుస్తారు. మోదీజీ 56 ఇంచుల ఛాతీ చిన్నదై పోయిందని ఖర్గే వ్యాఖ్యానిం చారు. కేంద్ర సర్కారు దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేస్తోంది. వాటిని వాడుకొని కాంగ్రెస్ నేతలను వేధిస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఎదగడాన్ని బీజేపీ లాంటి పార్టీలు ఓర్వలేవు. మేం అణచివేతకు కుంగిపోయే రకం కాదు. కాంగ్రెస్ కాస్త బలంగా కనిపించగానే బీజేపీ వాళ్లు కలవరపడతారు. మా పార్టీ నేతలను బలహీనపరిచేందుకు కుట్రలు పన్నుతారు. కొందరు నేతలపై కేసులు పెట్టినంత మాత్రాన యావత్ ప్రజాస్వామిక వ్యవస్థ బలహీన పడదు. బీజేపీ వాళ్లు దేవుడి పేరు స్మరిస్తారో లేదో తెలియదు కానీ, మా నేతల పేర్లనైతే నిత్యం స్మరిస్తారు. మా స్థాయిలో భారత దేశానికి ఏ పార్టీ కూడా సేవలు చేయలేదు. ఎరువుల భద్రత, ఉపాధి హామీ పథకం, విద్యా వసతులను మేమే దేశ ప్రజలకు ఇచ్చాం. తప్పకుండా మేం కేంద్రం లో అధికా రంలోకి వస్తామని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# ఓడరేవు ప్రమాదంలో 40కి పెరిగిన మృతులు



టెహ్రాన్, ఏప్రిల్ 28: దక్షిణ ఇరాన్‌లోని షాహిద్ రజాయీ ఓడరేవులో సంభవించిన పేలుడు ఘటనలో మృతుల సంఖ్య 40కి చేరింది. 1000మందికిపైగా తీవ్రంగా గాయపడ్డారు. వారిలో 197మంది ఆసుపత్రుల్లో చికిత్సలు పొందుతున్నారు. పేలుడు వెయ్యి మంది గాయపడ్డారు. క్షతగాత్రులను ఇరాన్ అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్ పరామర్శించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఆ దేశ అంతర్గత వ్యవహారాలశాఖ మంత్రి తెలిపారు. అణ్వాయుధాలపై ఇరాన్, అమెరికాలు ఒమన్‌లో మూడో విడత చర్చలు జరుపుతున్న సమయంలో బందర్ అబ్బాస్ నగరంలోని షాహిద్ రజాయీ ఓడరేవులో ఈనెల 26న భారీ పేలుడు సంభవించింది. ఈ ఘటన తీవ్రత భయానకంగా ఉంది. పేలుడు సంభవించిన వెంటనే మంటలు ఎగసి పడ్డాయి. అగ్నికీలలు కంటైనర్‌యార్డ్ మొత్తం వ్యాపించాయి. రజాయే పేలుడు ఘటన వెనుక విద్రోహ చర్యఉందా అని పలువురు అనుమానం వ్యక్తం చేశారు. అయితే ఇది దాడి కాదని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ స్పష్టం చేశారు. బాలిస్టిక్ క్షిపణుల్లో ఘనరూప ఇంధనంగా వాడే అమ్మోనియం పెర్క్లోరేట్ రాకెట్ ఫ్యూయల్ గత నెలలో షాహిద్ రజాయీ ఓడరేవుకు దిగుమతి అయిందని అంతర్జాతీయ మీడియా పేర్కొంది. ఇది చైనా నుంచి రెండు నౌకల్లో వచ్చిందని పేర్కొంది. పోర్టులో నిల్వ ఉన్న కొన్ని అమ్మోనియం పెర్క్లోరేట్ కంటైనర్లు పేలడం వల్ల ప్రమాదం జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు.

# మా సైనికులను పంపించాం

## అధికారికంగా ప్రకటించిన ఉత్తరకొరియా



ప్యాంగ్యాంగ్, ఏప్రిల్ 28: ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరఫున ఉత్తర కొరియా సైనికులు పాల్గొంటున్నారంటూ గతంలో వార్తలు వచ్చాయి. ఇప్పటివరకు దీనిపై ఇటూ రష్యా, అటూ ఉత్తరకొరియా రెండు దేశాలు స్పం దించలేదు. అయితే, దీనిపై తొలి సారిగా నార్త్ కొరియా స్పందిస్తూ, రష్యాకు తమ సైనికులను పంపించినట్లు అంగీరించింది. ఈ విష యాన్ని ఉత్తర కొరియా అధికారిక మీడియా సంస్థకు సోమవారం అందించిన ఒక ప్రకటనలో పేర్కొంది. పరస్పర రక్షణ ఒప్పందం కింద యుద్ధసైనికులను రష్యాకు పంపించాలని ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జంగ్ ఉన్ నిర్ణయించినట్లు ప్రకటనలో ఉంది. ఉక్రెయిన్ నయానాజీ ఆక్రమణదారుల విధానాలను అమలు చేస్తూ ఆక్రమించిన కుర్స్క్ ప్రాంతాన్ని విముక్తి చేయ డానికి రష్యన్ సాయుధ దళాలకు సహకరిస్తూ సైన్యాన్ని మోహరించామని తెలిపింది. న్యాయం కోసం పోరాడిన వారందరూ మాతృభూమి గౌరవానికి ప్రతిని ధులు, వీరులని కిమ్ పేర్కొన్నట్లు ప్రకటనలో ఉంది. యుద్ధంలో పాల్గొనేందుకు దాదాపు పదిపన్నెండువేల మంది సైనికులను రష్యాకుపంపినట్లు అమెరికా, దక్షిణకొరియా, ఉక్రెయిన్ నిఘా అధికారులు తెలి పారు.కాగా, దక్షిణకొరియా జాతీయ ఇంటెలిజెన్స్ సర్వీస్‌ప్రకారం జనవరిలో సుమారు 300 ఉత్తర కొరియా సైనికులు మరణించగా, మరో 2,700మంది గాయపడ్డారని తెలిపింది. అయితే మృతులు, గాయ పడిన వారి సంఖ్యదాదాపు 4,000వరకు ఉంటుందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ అన్నారు. అయితే అమెరికా అంచనాల ప్రకారం ఆసంఖ్య సుమారు 1,200కిపైగానే ఉంది.

# పాక్‌కు మద్దతుపలికిన చైనా

## వక్రబుద్ధిని మరోసారి బైటపెట్టుకున్న డ్రాగన్



న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:చైనా మరోసారి తన వక్రబద్ధిని ప్రదర్శిం చింది. ఓ వైపు ప్రపంచ దేశాలు బాధిత దేశమైన భారత్‌కు మద్దతుగా నిలుస్తుంటే, చైనా మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోంది. కుట్రదారు పాకిస్థాన్‌కు వత్తాసు పలుకు తోంది. తమ మిత్రరాజ్యమైన పాకిస్థాన్ సార్వభౌమాధి కారం, భద్రతా ప్రయోజనాలను కాపాడేందుకు తాము అండగా ఉంటామని ప్రకటించి తన వక్రబుద్ధిని మరోసారి బహిరంగపర్చుకుంది. అలాగే పహల్గాం ఉగ్రదాడిపై త్వరగా, న్యాయమైన దర్యాప్తు చేయాలని చైనా వ్యాఖ్యానించింది. చైనా విదేశాంగ మంత్రి వాంగ్‌యి పాకిస్థాన్ ఉపప్రధాని, విదేశాంగ మంత్రి అయిన ఇషాక్ దార్‌తో ఫోన్‌లో మాట్లాడారు. పహల్గాం ఉగ్రదాడి తరువాత భారత్, పాక్‌ల మధ్య పెరిగిన ఉద్రిక్తతల గురించి వాంగ్ యికు ఇషాక్ దార్ వివరించినట్లు చైనా అధికారిక వార్తా సంస్థ జిన్హువా వెల్లడించింది. చైనాభారత్, పాక్‌ల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలను, జరుగుతున్న పరిణామాలను చైనా నిశితంగా గమనిస్తోందని, ఉగ్రవాదాన్ని ఎదుర్కోవడం ప్రపంచ దేశాల ఉమ్మడి బాధ్యత అని వాంగ్ పేర్కొన్నారు. కానీ వెంటనే చైనా వక్రబుద్ధిని స్పష్టంగా బయటపెట్టారు. పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని నిరోధిం చడానికి చేస్తున్న ప్రయత్నాలకు సంపూర్ణంగా చైనా మద్దతు ఉంటుందని పునరుద్ఘాటించారు. పహల్గాం దాడినిమేము తీవ్రంగా ఖండిస్తున్నాం. చైనా అన్ని రకాల ఉగ్రవాదాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ప్రాణాలు కోల్పోయిన వారికి మేము సంతాపం తెలియజేస్తున్నాం. మృతుల కుటుంబాలకు, గాయ పడిన వారికి హృదయపూర్వక సానుభూతిని తెలియ జేస్తున్నాం అని చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి గువో జియాకున్‌అన్నారు. భారతదేశంలోని చైనా రాయబారి ఫీహాంగ్ కూడా ఈ ఉగ్రదాడిని ఖండించారు. పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి నన్ను దిగ్భ్రాంతికి గురిచేసింది. దాడిని మేము ఖండిస్తున్నాం. బాధితులకు ప్రగాఢ సంతాపం తెలియ జేస్తున్నాం. ఉగ్రవాదాన్ని వ్యతిరేకిస్తున్నాం అని జుఫీహాంగ్ ఎక్స్‌లో పోస్ట్ పెట్టారు. కానీ ఇప్పుడు చైనా విదేశాంగ మంత్రి పాక్‌కు మద్దతుగా మాట్లాడడం చూస్తే చైనా వక్రబుద్ధి బయటపడుతోంది.

# అయోధ్యరామాలయానికి హనుమాన్‌గఢీ ప్రధాన పూజారి

అయోధ్య, ఏప్రిల్ 28: అయోధ్యలో మరో అరుదైన ఘట్టం ఆవిష్కృతం కానుంది. అయోధ్యలో ప్రసిద్ధి గాంచిన హనుమాన్ గఢీ మందిరం ప్రధాన అర్చకుడు తొలిసారి ఆలయ ప్రాంగణాన్ని వీడిచి రామాలయానికి వెళ్లను న్నారు. అక్షయ తృతీయ సందర్భంగా ఈనెల 30న ఆయన రామ్ లల్లాను దర్శించుకోనున్నారు. గతేడాది జనవరి 22న అయోధ్య బాల రాముడి విగ్రహం ప్రాణప్రతిష్ఠ జరిగిన తర్వాత ఆయన ఆలయాన్ని దర్శించడం ఇదే తొలిసారి.అయోధ్యలో ఉన్న హనుమాన్‌గఢీ ఆలయం దాదాపు 32 ఎకరాల్లో విస్తరించి ఉంది. శతాబ్దాలుగా వస్తున్న ఆచారాల ప్రకారం ఆలయ అధిపతి (గద్దీ నషీన్) జీవితాంతం మందిర ప్రాంగణం నుంచి బయటకు వెళ్లకూడదు. 18వ శతాబ్దంలో ఆలయ స్థాపనతో మొదలైన ఈ సంప్రదాయం చాలా కఠినమైనదని, కోర్టుల ముందు కూడా హాజరయ్యే వీల్లేదని స్థానికులు తెలిపారు. 70 ఏళ్ల మహంత్ ప్రేమ్ దాస్ ప్రస్తుతం ఈ ఆలయ ప్రధాన పూజారిగా ఉన్నారు. ఇన్నేళ్లలో ఆయన ఎన్నడూ గుడి ప్రాంగణాన్ని వీడలేదు. ఇటీవల ఆయన రామాలయాన్ని దర్శించాలనే కోరికను వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని నిర్వాణి అఖాడా దృష్టికి తీసుకెళ్లగా అక్కడి సభ్యులు దీనికి ఏకగ్రీ వంగా ఆమోదం తెలిపారు.


## భోజ్‌పురి గాయని నేహాసింగ్ రాథోడ్ దేశద్రోహి



పాట్నా, ఏప్రిల్ 28: ప్రపంచ నేతలు, ప్రపంచ పౌరులు పహల్గాం దాడిని నిర్ద్వంద్వంగా ఖండిస్తుంటే తన ఇష్టానికి మాట్లాడింది. భద్రతా దళాలు లేక పోతే, అమాయకపు మనుషుల్ని మతాన్ని అడిగి మరీ చంపేస్తారా అనే కనీస ఆలోచన లేకుండా కారుకూతలు కూసింది. ఈ దేశోద్ధారకురాలు ఎవరో కాదు భోజ్‌పురి గాయని నేహాసింగ్ రాథోడ్. 26 మంది పౌరుల ప్రాణాలను బలిగొన్న ఇటీవలి పహల్గామ్ ఉగ్రదాడి, ప్రభుత్వం, నిఘా, భద్రతా వైఫల్యం అని పేర్కొంటూ పోస్టులు పెట్టింది నేహాసింగ్ రాథోడ్. సందట్లో సడేమియాలా దాడి చేస్తూ సోషల్ మీడియాలో 'అభ్యంతరకరమైన' పోస్టు చేసింది. పర్యవసానంగా ఈ భోజ్‌పురి గాయని నేహాసింగ్ రాథోడ్‌పై దేశద్రోహం అభియోగాలు నమోదయ్యాయి. మొత్తంగా ఆమె చేసిన తప్పుడు చేష్టలకు పది కేసులు ఆమెపై నమోదు చేశారు.పహ ల్గాం దాడి పేరుతో ప్రధాని మోడీ ఇప్పుడు బీహార్‌లో ఓట్లు అడుగుతారని ఆమె చేసిన విడియోను పాకిస్థాన్ జర్నలిస్టుల బృందం నిర్వహిస్తున్న ఎక్స్ హ్యాండిల్ తిరిగి పోస్టు చేయడం (షేర్)తో లక్నోలోని హజ్రత్‌గంజ్‌లో నేహాపై కేసు నమోదైంది. ఈ గాయని గతంలో కూడా ఇలాంటి సోషల్ మీడియా తప్పుడు మాటలు, తప్పుడు పోస్టులు చేసి వివాదాల్లో చిక్కుకుంది. అయినా ఈమెకు తెలిసిరాక, మళ్లీ దేశం మీద తెగబడింది. దేశస్తులందరిదీ ఒక దారైతే, నా దారి వేరేదంటూ మళ్లీ మొదటికొచ్చి నడి రోడ్డులో నిల్చుంది.

# దౌత్య పరిష్కారం వెతకండి..

## పాక్ పిఎంకు నవాజ్ సూచన



ఇస్లామాబాద్, ఏప్రిల్ 28: పహల్గాం ఉగ్రదాడి ఘటన నేపథ్యంలో భారత్, పాక్ మధ్య పెరిగిన ఉద్రిక్తతలు తీవ్రమయ్యాయి. ఈ పరిస్థితులను దౌత్య మార్గం ద్వారా పరిష్కరించు కోవాలని పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. 'రెండు అణ్వాయుధ దేశాల మధ్య శాంతిని పునరుద్ధరించేందుకు అందుబాటు లో ఉన్న అన్ని దౌత్య మార్గాలను వినియో గించుకోవాలి' అని తన సోదరుడు, ప్రస్తుత ప్రధాని షెహబాజ్‌కు సూచించి నట్లు వార్తలు వచ్చాయి. నవాజ్ నివాసంలో వీరి మధ్య సమావేశం జరిగింది. పహల్గాంలో ఈ నెల 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి విదితమే.

# దాయాది గుండెల్లో గుబులు..

## ఉగ్రవాదులను తరలిస్తున్న పాక్ ఆర్మీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టం గా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పిఒకెలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్ లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ, షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది. భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. పిఒకెలోని కెల్, సర్ది, దుధ్ని యల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు నిఘా వర్గాల సమా చారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసిం చే కీలక కేంద్రాలుగా ఈలాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి.

# ఏముఖం పెట్టుకుని రాష్ట్రహోదా అడగాలి?

## అసెంబ్లీలో సిఎం ఓమర్ అబ్దుల్లా భావోద్వేగం



శ్రీనగర్, ఏప్రిల్ 28: పహల్గాం ఉగ్రదాడిలో మరణిం చిన 26 మంది ప్రజల పేరిట జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను డిమాండ్ చేయబోనని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సోమవారం అన్నారు. ఈ విషయాన్ని భవిష్యత్తులో ఏదో ఒక సమయంలో లేవనెత్తుతాం తప్ప, ఈ సమయంలో కాదని చెప్పారు. అంతేకా కుండా తన అతిథులను కాపాడుకోలేకపోయానని భావోద్వానికి గురయ్యారు. ఈ మేరకు జమ్ముకశ్మీర్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ ఎమోషనల్ అయ్యారు. గతంలో ఇలాంటి చాలా దాడులు మనం చూశాం. బైసరన్‌లో 21ఏళ్లుగా ఇంత స్థాయిలో జరగడం ఇదే తొలిసారి. మృతుల కుటుంబాలకు ఎలా క్షమాపణలు చెప్పాలో తెలియడం లేదు. ఆతిథ్యం ఇచ్చే వ్యక్తిగా, పర్యాటకులను సురక్షితంగా వెనక్కి పంపడం నా కర్తవ్యం. నేను అది చేయలేకపోయాను. క్షమాపణ అడగడానికి నా దగ్గర మాటలు రావడం లేదు. తండ్రిని కోల్పోయిన పిల్లలకు, కొన్ని రోజుల క్రితం పెళ్లి చేసుకున్న భర్తను కోల్పోయిన భార్యకు, నేను ఏం సమాధానం చెప్పాలి. వారు మా తప్పు ఏమిటని అడిగారు. మేము సెలవుల కోసం వచ్చాం అన్నారు. అయితే దీన్ని చేసిన వారు మన కోసమే చేశారని అం టున్నారు. కానీ నేను అడగాలనుకుంటున్నాను, మనం దీన్ని ఆమోదించామా. మేమ దీన్ని చేయమని చెప్పామా. మేము ఈ దాడికి మద్దతు ఇవ్వడం లేదు అని ఒమర్ అబ్దుల్లా భావోద్వేగానికి గురయ్యారు. ఏ ముఖంతో రాష్ట్ర హోదా అడగాలి పహల్గామ్ తర్వాత, నేను ఏ ముఖంతో జమ్ముకశ్మీర్‌కు రాష్ట్ర హోదా అడ గాలి. నా రాజకీయాలు అంత చౌకగా ఉన్నాయా. మేము గతంలో రాష్ట్ర హోదా గురించి మాట్లాడాము, భవిష్యత్తులో కూడా అలాగే చేస్తాము. కానీ 26 మంది మరణించారని, ఇప్పుడు నాకు రాష్ట్ర హోదా ఇవ్వండి అని కేంద్ర ప్రభుత్వం దగ్గరికి వెళ్లి అడిగితే అది నాకు సిగ్గుచేటు అని ఆయన అన్నారు.

# చార్‌థామ్ యాత్రకు ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు



డెహ్రాడూన్, ఏప్రిల్ 28: ఉత్తరాఖండ్‌లో చార్ ధామ్ యాత్ర ఈనెల 30న ప్రారంభం కానుంది. ఈ యాత్ర కోసం రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లను చేస్తోంది. ఇప్పటికే చార్ ధామ్ యాత్ర ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు జరుగుతుండగా, తాజాగా ఆఫ్‌లైన్‌లో కూడా ప్రారం భమయ్యాయి. సోమవారం ఉత్తరఖాండ్‌లోని హరి ద్వార్ ప్రారంభించినట్లు పర్యాటక అధికారి శుశీల్ నౌటియాల్ తెలిపారు. చార్‌ధామ్ యాత్రం కోసం ఆఫ్‌లైన్ రిజిస్ట్రేషన్లు సోమవారమే ప్రారంభమైంది. పర్యాటకుల కోసం అదనంగా 20 కౌంటర్లు ఏర్పాటు చేశాం. దివ్యాంగులు, వృద్ధులు, విదేశీ పౌరుల కోసం ప్రత్యేకంగా కౌంటర్లు ఉన్నాయి. ప్రస్తుతానికి 1,000 మందికి మాత్రమే రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం ఉంది. పై అధికారుల సూచనల మేరకు ఈ పరిమి తిలో మార్పులు ఉండొచ్చని శుశీల్ నౌటియాల్ తెలి పారు. చార్ ధామ్ యాత్రకు భారత్ నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా ప్రతి సంవత్సరం భారీ సం ఖ్యలో భక్తులు తరలివస్తుంటారు. భక్తుల ప్రయాణం, దర్శనం సజావుగా, సురక్షితంగా సాగేలా ఏర్పాట్లను మెరుగుపరిచే పనిలో రాష్ట్ర ప్రభుత్వం నిమగ్నమైంది. భక్తుల యాత్ర సజావుగా జరిగేందుకు యుద్ధ ప్రతిపాదికన సన్నాహాలు జరుగుతున్నట్లు హరిద్వార్ ఎస్పీ ప్రమోద్ దబాల్ తెలిపారు. వివిధ ప్రదేశాల్లో సీసీటీవీ కెమెరాలను అమర్చినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ట్రాఫిక్‌ను నిర్మూలించేందుకు డ్రోన్లు కూడా ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. ఈ ప్రాంతాన్ని జోన్లు, సెక్టార్లుగా విభజించి భారీగా పోలీసు బలగాలను మోహరించనున్నారని తెలిపారు. భక్తులకు సాయం చేసేందుకు అదనంగా ఐదు పర్యటక పోలీసు కేంద్రా లను ఏర్పాటు చేశామని అన్నారు. ఈనెల30న గంగోత్రి, యమునోత్రి ధామ్ తలుపులు తెరవడం వల్ల చార్ ధామ్ యాత్ర ప్రారంభమవుతుంది. కేదార్‌నాథ్ తలుపులు మే 2న, బద్రీనాథ్ ఆలయ తలపులు మే 4న తెరుస్తారు. హరిద్వార్, రిషికేశ్‌లో గంగా హారతి జరుగుతుంది. అయితే విదేశీ భక్తులను రిషికేశ్‌లో గంగా హారతిలో పాల్గొనడానికి ఈసారి అనుమతి ఇచ్చే అవకాశం ఉంది. మార్చి 20వ తేదీనుంచే చార్‌ధామ్ యాత్ర 2025 ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైంది.

# అశ్లీలకంటెంట్ నిరోధంపై నోటీసులు జారీచేసిన సుప్రీం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 28: ఓటీటీ ప్లాట్‌ఫామ్‌లు, సోషల్ మీడియాలో ప్రసారమవుతున్న అశ్లీల కంటెంట్‌ను కట్టడి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. దీనిపై తమ స్పందన తెలియజే యాలంటూ కేంద్రం సహా పలు ఓటీటీ, సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌తో కూడిన ధర్మాసనం సోమవారం ఈ నోటీసులు జారీ చేసింది. ఓటీటీ, సామాజిక మాధ్య మాల్లో లైంగిక అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధిం చేందుకు నేషనల్ కంటెంట్ కంట్రోల్ అథారిటీని ఏర్పాటు చేసి మార్గదర్శకాలు జారీ చేయాలని ఐదు గురు పిటిషనర్లు విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలోనే దీనిపై సరైన చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని సుప్రీం కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించి కొన్ని నిబం ధనలు ఇప్పటికే ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్నిం టిని అమలు చేస్తామని కేంద్రం తరఫు సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా బదులిచ్చారు. మరోవైపు ఈ పిటిషన్‌పై విచారణ సమయంలో ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి లైంగిక అసభ్యకరమైన కంటెంట్ కారణంగా పిల్లలు, యువతతో పాటు పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతాయని అభిప్రా యపడింది. ఇది వికృతమైన, అసహజమైన లైంగిక ధోరణులకు దారితీస్తుందని సుప్రీం కోర్టు ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో నేరాల రేటు పెరిగే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అంతేకాకుండా విచారణ సమయంలో పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల పరిధిలోని ఒక ముఖ్యమైన సమస్యను పిటిషనర్ లేవనెత్తారు. దీనిపై జస్టిస్ బీఆర్ గువాయ్ స్పందిస్తూ ఇప్పటికే పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటున్నామని తమపై ఆరోపణలు వస్తు న్నాయని చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరే కంగా దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీం కోర్టు సోమవారం నిరాకరించింది. ఇప్పటికే ఈ అంశంపై వందలాది పిటిషన్లు ఉన్నాయంటూ తిరస్కరించింది. చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కే కుమార్‌తోకూడిన డిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు నిర్ణయం తీసుకుంది.

దాఖలైన పిటిషన్లలో ఐదింటిని మాత్రమే విచారిస్తామని చెప్పిన న్యాయస్థానం, దీనిని వెనక్కి తీసుకోవాలని పిటిషనర్‌కు సూచించింది. కాగా, ఇప్పటివరకు వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా దాదాపు 72 పిటిషన్లు దాఖలయ్యాయి. ఇందులో మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్‌ఓవైసీతో పాటు పలు వురు ముస్లిం సంఘాల నేతలు, పలు పార్టీల ఎంపీలు పిటిషన్లు దాఖలు చేశారు.

# హౌతీ స్థావరాలపై అమెరికా దాడులు 30 మంది మృతి



సనా, ఏప్రిల్ 28: యెమెన్‌లోని హౌతీ ఉగ్రవాదులపై అమెరికా సైనిక బలగాలు చేసిన క్షిపణి దాడిలో సుమారు 30 మంది మరణించారు. హూతీల ఏరివేత లక్ష్యంగా మార్చి 15 నుంచి అమెరికా వారిపై యుద్ధం ప్రకటించింది. ఈ క్రమంలో నెలన్నరలో ఇప్పటివరకు హూతీలపై సుమారు 800 క్షిపణులతో దాడులు చేసినట్లు అమెరికా వెల్లడించింది. ఈ మేరకు అమెరికా సెంట్రల్ కమాండ్ ఆదివారం ప్రకటన విడుదల చేసింది. తమ దూకుడు వల్ల అంతర్జాతీయ నౌకలపై హూతీల దాడులు తగ్గినట్లు తెలిపింది. ఇందులో బాలిస్టిక్ క్షిపణులు 69శాతం, డ్రోన్ దాడులు 55శాతం తగ్గినట్లు వివరించింది. హూతీలపై దాడుల తీవ్రతను మరింత పెంచుతాం. వారు నౌకలపై దాడులను నిలిపివేసి ప్రశాంత వాతవారణం వచ్చేవరకు దాడులు చేస్తాం. ఆపరేషన్ రఫ్‌రైడర్ ప్రారంభించినప్పటి నుంచి ఇప్పటివరకు దాదాపు 800 క్షిపణి దాడులు చేశాం. దీంతో వందలాది హూతీ ఉగ్రవాదులతో పాటు నేతలు, అధికారులు మరణించారు. ఇంకా అనేక కార్యాల యాలతో పాటు గగనతల రక్షణ వ్యవస్థ, అత్యాధునిక ఆయుధాల ఉత్పత్తి, భద్రత వ్యవస్థలను ధ్వంసం చేశాం. హూతీల ఉగ్రవాద కార్యకలపాలకు ఆదాయం అందించే రాస్ ఇసా చమురు పోర్ట్ పైన దాడి చేసినట్లు అమెరికా సెంట్రల్ కమాండ్ వెల్లడించింది. ఈ వైమానిక దాడుల్లో 74 మంది మృతి చెందగా, మరో 171మందికి గాయాలయ్యాయి. హూతీలకు ఇంధనాన్ని అందించే స్థావరాన్ని ధ్వంసం చేయాలనే ఉద్దేశంతోనే దాడులు చేపట్టామని తెలిపింది. దీని ఆధారంగానే హూతీలు మిలియన్ డాలర్ల ఆదాయం ఆర్జిస్తున్నట్లు వివరించింది. ఇప్పటికీ హూతీలకు ఇరాన్ సాయం చేస్తూనే ఉందని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇరాన్ మద్దతు వల్లే తమ దళాలతో హూతీలు పోరాడగలు తున్నారని అభిప్రాయంపడింది. తమ లక్ష్యమైన స్వేచ్ఛాయుత నౌకాయానం జరిగేవరకు దాడులు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. అటు హూతీలకు మద్దతు ఇవ్వొద్దని ఇరాన్‌కు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సైతం హెచ్చరికలు జారీ చేశారు. హూతీల చర్యలకు ఇరానే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని వివరించారు. కాగా, ఎర్ర సముద్రంలో వాణిజ్య, యుద్ధ నౌకలపై దాడులు ఆపాలనే లక్ష్యంతో యెమెన్‌లోని హౌతీలపై మార్చి 15న అమెరికా సైనిక చర్యను ప్రారంభించిన సంగతి తెలిసిందే.


# భారత్‌కు పాక్‌నుంచి కొత్తరూపంలో ఉగ్రవాదం!

## బిజెపి ఎంపి నిషికాంత్ దూబే సంచలన వ్యాఖ్యలు

రాంచి, ఏప్రిల్ 28: పాకిస్థాన్ ఉగ్రవాదం కొత్త రూపాన్ని సంతరించుకుందని భారతీయ జనతా పార్టీ ఎంపీ నిషికాంత్ దూబే అన్నారు. పాకిస్థాన్ అమ్మాయిలు పెళ్లి చేసుకుని భారత్‌లోకి ప్రవేశించారని, కానీ ఇప్పటి వరకూ వారికి పౌరసత్వం లేదని తెలిపారు. ఎక్స్ వేదికగా దూబే ఈ వ్యాఖ్యలు చేశారు. దాదాపు 5లక్షల మంది పాకిస్థాన్ అమ్మాయిలు భారతీయలను పెళ్లి చేసుకున్నారని, వారంతా ఇక్కడే నివసిస్తున్నారని తెలి పారు. కానీ వారికి ఇప్పటి వరకూ ఎలాంటి భారత పౌరసత్వం లేదని చెప్పారు. ఇలా దేశంలోకి ప్రవేశిం చిన శత్రువులను ఎలా ఎదుర్కోవాలని ప్రశ్నించారు. పాకిస్థాన్ అమ్మాయిలు వివాహం చేసుకుని ఇక్కడే ఉన్నారు. వారంతా అనేక ఏళ్లుగా ఇక్కడ నివసిస్తున్నా భారత పౌరులు కారు. ఇంకా పాకిస్థానీ యువకులు సైతం పెళ్లి చేసుకుని ఇక్కడే ఉంటున్నారు. ఈ పెళ్లిళ్ల వెనుక ఉద్దేశం ఏంటో విచారణ జరపాలి. వారి దేశాల్లో పెళ్లి సంబంధాలు లేవా? 1947 దేశ విభజన సమ యంలో పాకిస్థాన్‌కు వలస వెళ్లిన వారి ఆస్తులను ప్రభు త్వం శత్రువు ఆస్తిగా ప్రకటించి స్వాధీనం చేసుకుంది. దీనర్థం పాకిస్థాన్, భారత్‌దేశాల వారు పరస్పరం పెళ్లి చేసుకోవడం వల్ల శత్రువులు కాదా అని నిషికాంత్ దూబే ప్రశ్నించారు.అంతకుముందు ఆదివారం ఝార్ఖం డ్‌లోని ఓ కార్యక్రమంలో మాట్లాడిన దూబే, ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 2025 చివరి వరకు పాకిస్థాన్ ఉనికిలో లేకుండా పోతుందన్నారు. పాకిస్థాన్ నాలుగు ముక్కలుగా విడిపోతుందని జోస్యం చెప్పారు. పాకి స్థాన్ ఆక్రమించిన కశ్మీర్‌ను తిరిగి పొందుతామని, మిగి లినది బలూచిస్థాన్, పంక్తూనిస్థాన్, పంజాబ్‌గా విడిపో తాయని తెలిపారు. ఇది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గ్యారంటీ అని పేర్కొన్నారు. జమ్ము కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పిలిచే పహల్గాంలో ఏప్రిల్ 22న జరిగి ఉగ్రదాడి నేపథ్యంలోనే ఈ వ్యాఖ్యలు చేశారు.

# ప్రజల మంచికోసం ఎంతదూరమైనా వెళతా..

## టివికె అధ్యక్షుడు విజయ్



కోయంబత్తూరు, ఏప్రిల్ 28: తమది రాజకీయ లబ్ధి కోసం ప్రారంభించిన పార్టీ కాదని తమిళగ వెట్రీ కజగం (టివికె) అధ్యక్షుడు, ప్రముఖ తమిళ హీరో విజయ్ తెలిపారు. ప్రజలకు మంచి జరుగుతుందంటే ఎంత వరకైనా వెళ్లడానికి వెనకాడబోమని స్పష్టం చేశారు. తమిళనాడులో టీవీకే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అవినీతి ఉండదని తెలిపారు. కోయంబత్తూర్‌లో జరిగిన టీవీకే బూత్ కమిటీ సభ్యుల సమావేశంలో విజయ్ మాట్లాడారు. నా హృదయంలో ఉండే కోయంబత్తూర్ వాసులకు నా శుభాకాంక్షలు. నేను ఇటీవల మాట్లాడి నప్పుడు ఈ సమావేశం ఓట్ల కోసం కాదని చెప్పాను. పోలింగ్ ఏజెంట్లు నేరుగా ప్రజల్ని కలవండి. వారితో మమేకం అవ్వండి. ప్రజలతో కలిసి జీవించండి. ప్రజలతో ఉండి వారికి సేవ చేయమని అన్నాదురై నినాదం ఇచ్చారు. మీరు దీన్ని అర్థం చేసుకుని తదనుగుణంగా నడుచుకోండి. టీవీకే విజయం సాధించడానికి మీ కృషి చాలా ముఖ్యం. పోలింగ్ బూత్ ఏజెంట్లే పార్టీకి వెన్నెముక. దాన్ని మనసులో ఉంచుకుని తదనుగుణంగా వ్యవహరించండి. పార్టీని బలపరచండి. తమ పార్టీ ఎవరితోనూ రాజీపడబోదని విజయ్ స్పష్టం చేశారు. టీవీకే బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. రెండో రోజున కోయంబత్తూరు లోని కురుంబపాళయం ప్రాంతం లోని ఒక ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన మీటింగ్‌కు టీవీకే అధ్యక్షుడు విజయ్ హాజరై ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ప్రధాన కార్యదర్శి బుస్సీ ఆనంద్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి అధవ్ అర్జున తదితరులు హాజరయ్యారు.

**వేలాదిగా అభిమానులు:** మీటింగ్ వచ్చిన విజయ్ కు వేలాది మంది అభిమానులు, పార్టీ కార్యకర్తలు స్వాగ తం పలికారు. అతడి రాక నేపథ్యంలో కోయంబ త్తూర్‌లో పలుచోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యింది. ఆదివారం సాయంత్రం 4.30 గంటల సమయంలో కళాశాల ప్రాంగణంలోని రోడ్డుపై విజయ్ కోసం వేచి ఉన్న ఓ యువతి అకస్మాత్తుగా స్పృహతప్పి పడిపో యింది. అక్కడ విధుల్లో ఉన్న అన్నూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సెల్వన్ వెంటనే యువతిని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు.

# తిరుపతిలో ఘోర రోడ్డు ప్రమాదం

## -11ఏళ్ల బాలుడితో సహా ఐదుగురు కర్ణాటక భక్తులు దుర్మరణం - మరో ఇద్దరు క్షతగాత్రులు - పాకాల తోటపల్లివద్ద కంటైనర్‌ను ఢీ కొన్న కారు

**పాకాల(తిరుపతిజిల్లా),ఏప్రిల్ 28ప్రభాతవార్త:** తిరుపతి జిల్లా చంద్రగిరి నియోజకవర్గం పాకాల తోటపల్లివద్ద సోమవారం మధ్యాహ్నం ఘోరరోడ్డుప్రమాదం జరిగింది. నాయుడుపేట-పూతలపట్టు జాతీయరహదారిపై ముందువెళుతున్న భారీ కంటైనర్‌ను వెనుకనుండి కారు ఢీ కొని లోపలకు ఇరుక్కుపోయింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ఏడుగురు యాత్రికుల్లో ఐదుగురు సంఘటనాస్థలిలోనే ప్రాణాలు కోల్పోయారు. కారు కంటైనర్‌లోపల ఇరుక్కుపోవడంతో అందులో ఉన్న వారి శరీరాలు నుజ్జునుజ్జయ్యాయి. దాదాపు అర్ధగంటకుపైగా మృతదేహాలను బయటకు తీయడానికి సహాయకులు శ్రమించారు. మృతుల్లో బెంగుళూరు సౌత్ సుబ్రమణ్యపురాకు చెందిన విజయలక్ష్మి(50), బిఎస్ సహానా(34), ఎస్ఆర్ రజినీ(27), ఆర్.లేఖన్‌గౌడ్(11), క్రిస్విన్(15) ఉన్నారు. కారులో ఉన్న మరో ఇద్దరు కర్నాటక హసన్ సబ్బన్నహళ్లికి చెందిన గీతమ్మ(51), తమిళనాడు క్రిష్ణగిరికి చెందిన ఎంఎస్ త్యాగరాజన్ క్షతగాత్రులయ్యారు. ఘోరరోడ్డుప్రమాదం జరగడంతో స్థానికులు, 108 అంబులెన్స్ సిబ్బంది సంఘటనాస్థలిలో క్షతగాత్రులను తిరుపతి రుయాకు తరలించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే పాకాల పోలీసులు హుటాహుటిన సంఘటనాస్థలికి చేరుకున్నారు. మృతదేహాలను కారులోంచి బయటకు తీసి తిరుపతి ఎస్వీవైద్యకళాశాలకు తరలించారు. సమాచారం అందుకున్న తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజులు ప్రమాదస్థలికి చేరుకుని కారాణాలను ఆరా తీశారు.




**-దేవుని దర్శనం ముగించుకుని తిరుగుప్రయాణంలో:**
కర్నాటక సబ్బనహళ్ళి బెంగుళూరుసౌత్‌కు చెందిన ఒకే కుటుంబంలో ఆరుగురు ఆదివారం సెలవు కావవడంతో తిరుమలకు వచ్చారు. సోమవారం ఉదయం శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనానంతరం కారులో తిరుగుప్రయాణమయ్యారు. కారు అతివేగంగా నడపడంతో పాకాల తోటపల్లి జాతీయరహదారిపై మృత్యురూపంలో కంటైనర్‌ను ఢీ కొనడంతో ఒకే కటుంబంలో ఐదుగురు మృత్యువాతపడ్డారు. ఎక్కడో బెంగుళూరులో నివాసముంటున్న వీరంతా దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో పాకాల వద్ద ప్రమాదంలో మృతి చెందడంతో ఆ కుటుంబం బంధువులు, స్నేహితులు రోధిస్తున్నారు. మృతుల బ్యాగ్‌లు, వస్తువులు అన్నీ చెల్లాచెదురై ఎగిరిపడ్డాయి.

**-ముఖ్యమంత్రి,మంత్రి తీవ్ర దిగ్భ్రాంతి:**
తిరుపతి జిల్లా పాకాల వద్ద జరిగిన రోడ్డుప్రమాదంలో కర్నాటక వాసులు ఐదుగురు మృతి చెందిన సంఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కారులోని క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. గాయపడిన వారికి, బాధిత కుటుంబాలకు ప్రభుత్వపరంగా సాయం అందించాలని సిఎం అధికారులను ఆదేశించారు. కాగా రాష్ట్రరవాణా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఈ సంఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపం వ్యక్తం చేశారు. ప్రయాణీకులు, యాత్రికులు జాతీయరహదారులపై వాహనాలను నడిపే సమయంలో జాగ్రత్తలు పాటించాలని ,అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**శ్రీశైలంప్రాజెకు,ఏప్రిల్28,ప్రభాతవార్త** శ్రీశైలం మహాపుణ్యక్షేత్రంను సోమవారంనాడు ఏపి హైకోర్టు న్యాయమూర్తి వి.శ్రీనివాస్ సతిసమేతంగా శ్రీశైలం మల్లన్న దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా వారు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోవడంతో వారికి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు,అర్చకస్వాములు సాదర స్వాగతం పలికారు. తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయదేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు.తదుపరి అమ్మవారి ఆలయ ప్రాకార మండపంలో వేదపండింతులు వేధాశీర్వచనములు వల్లించగా,అర్చకస్వాములు తీర్ధప్రసాదములు అందజేసారు.తదుపరి ఆలయ ఈఓ యం.శ్రీనివాసరావు శ్రీస్వామివారి శేషవస్త్రములతో సత్కరించి,లడ్డు ప్రసాదములను అందజేసారు.తదుపరి శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటంతో భహుకరించారు.

## మత్సకారులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నాం - డిప్యూటి సిఎం పవన్‌కళ్యాణ్



**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** చేపల వేట నిషేధ సమయంలో మత్స కారులకు చెల్లించే భృతిని రెట్టింపు చేస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తెలిపారు. ఎన్నికల హామీ కార్యరూపం దాల్చేలా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేశారని, ఆయనకు ధన్యవాదాలని పేర్కొన్నారు.జీవనభృతి ఇచ్చి ఆదుకోవడమే కాకుండా వలసలు వెళ్తున్న మస్స కారులకు స్థానికంగానే తగిన ఉపాధి చూపించేలా ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని పవన్‌కళ్యాణ్ వివరించారు. ఈ మేరకు ఆదివారం రాత్రి ఆయన ఓ ప్రకటన విడుదలచ చేశారు. రెండు నెలల పాటు వేట నిషేధ సమయంలో మత్స కారుల జీవనానికి ఎటువంటి ఇబ్బంది లేకుండా ఏం చేయాలనే దానిపై ఎన్నికల మేనిఫెస్టో రూపకల్పన దశలోనే చర్చించాం.దాని అమల్లో భాగంగా వారికి చెల్లించే భృతిని రూ.10 వేల నుండి 20 వేలకు పెంచాం. మత్స కారుల సేవలో పథకం ద్వారా ఈ మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా 1,29,178 మత్స కార కుటుంబాలకు రూ.259 కోట్ల మేర లబ్ధి చేకూరుతుంది అని పవన్‌కళ్యాణ్‌వెల్లడించారు.

## రాష్ట్రంలో 10 జిల్లాల డిసిసిబిలకు నామినేటెడ్ విధానంలో భర్తీ

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సహకార పలు నామినేటెడ్ పోస్టులు సీఎం చంద్రబాబు భర్తీ చేసారు.మొత్తం 10 జిల్లాల డీసీసీబీలకు నామినేటెడ్ విధానంలో భర్తీ చేసిన సీఎం చంద్రబాబు చేసారు.వీటిలో భాగంగానే జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలకు నామినేటెడ్ విధానంలో చైర్మన్లు నియమించారు.శ్రీకాకుళం డీసీసీబీ చైర్మన్ గా శివ్వల సూర్యనారాయణ(టీడీపీ) విశాఖ డీసీసీబీ చైర్మన్ గా కోన తాతారావు(జనసేన) విజయనగరం డీసీసీబీ చైర్మన్ గా కిమిడి నాగార్జున(టీడీపీ) గుంటూరు డీసీసీబీ చైర్మన్ గా మాకినేని మల్లికార్జునరావు(టీడీపీ) కృష్ణా డీసీసీబీ చైర్మన్ గా నెట్టెం రఘురామ్(టీడీపీ) నెల్లూరు డీసీసీబీ చైర్మన్ గా ధనుంజయరెడ్డి(టీడీపీ) చిత్తూరు డీసీసీబీ చైర్మన్ గా అమాస రాజశేఖర్ రెడ్డి(టీడీపీ) అనంతపురం డీసీసీబీ చైర్మన్ గా కేశవరెడ్డి(టీడీపీ) కర్నూలు డీసీసీబీ చైర్మన్ గా డి.విష్ణువర్ధన్ రెడ్డి(టీడీపీ) కడప డీసీసీబీ చైర్మన్ గా బి.సూర్యనారాయణరెడ్డి(టీడీపీ) శ్రీకాకుళం డీసీఎంఎస్ చైర్మన్ గా అవినాష్ చౌదరి(టీడీపీ) విశాఖ డీసీఎంఎస్ చైర్మన్ గా కొట్ని బాలాజీ(టీడీపీ) విజయనగరం డీసీఎంఎస్ చైర్మన్ గా గొంప కృష్ణ(టీడీపీ) గుంటూరు డీసీఎంఎస్ చైర్మన్ గా వడ్రాణం హరిబాబు(టీడీపీ) కృష్ణా డీసీఎంఎస్ చైర్మన్ గా బండి రామకృష్ణ(జనసేన) నెల్లూరు డీసీఎంఎస్ చైర్మన్ గా గొనుగోడు నాగేశ్వరరావు(టీడీపీ) చిత్తూరు డీసీఎంఎస్ చైర్మన్ గా సుబ్రమణ్యంనాయుడు(టీడీపీ) అనంతపురం డీసీఎంఎస్ చైర్మన్ గా నెట్టెం వెంకటేశ్వర్లు(టీడీపీ) కర్నూలు డీసీఎంఎస్ చైర్మన్ గా జి.నాగేశ్వరయాదవ్(టీడీపీ) కడప డీసీఎంఎస్ చైర్మన్ గా యర్రగుండ్ల జయప్రకాశ్(టీడీపీ)లను చంద్రబాబు నియమించారు.ఈ పది నామినేటెడ్ పోస్టుల్లో రెండు జనసేనకు కేటాయించారు.

## మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణ

**విజయవాడ,సెప్టెంబరు 28,ప్రభాతవార్త ప్రతినిధి** ::వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత,ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్థు బెయిలు పిటీషన్‌పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. దీనిపై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది. సుప్రీం కోర్టు తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డి మిథున్‌రెడ్డికి మధ్యంతర రక్షణ కొనసాగనున్నట్లు సుప్రీం కోర్టు పేర్కొంది. తదుపరి విచారణ వరకు మిథున్‌రెడ్డికి గతంలో ఇచ్చిన మధ్యంతర రక్షణ కొనసాగనుంది. కాగా,ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పుడు సంచలనంగా మారిన లిక్కర్ కేసులో ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఎంపీ మిథున్‌రెడ్డి...మరో వైపు సుప్రీంకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది ఏపీ సిఐడీ...దీంతో,సిఐడీ దాఖలు చేసిన కౌంటర్‌ను పరిశీలించి రీజైండర్ దాఖలు చేసేందుకు సమయం కోరారు మిథున్‌రెడ్డి తరపు న్యాయవాది...ఇక లిక్కర్ కేసులో మిథున్‌రెడ్డి సిఐడి ముందు విచారణకు హాజరయ్యారని కోర్టు దృష్టికి తీసుకెళ్ళారు సీనియర్ అడ్వకేట్ అభిషేక్ సింఘ్వీ....మిథున్‌రెడ్డి విచారణ సందర్భంగా సరిహద్దుల్లో ఉన్న ఉద్రిక్త పరిస్థితులు కనిపించాయని పేర్కొన్నారు అభిషేక్ సంఘ్వీ...అయితే ఎంపీ మిథున్‌రెడ్డి ముందస్తు బెయిల్‌పై విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది సుప్రీం కోర్టు.కాగా ఎపి లిక్కర్ స్కాం కేసులో ఇప్పటికే ఎంపి మిథున్‌రెడ్డిని సిట్ అధికారులు ప్రశ్నించిన విషయం విదితమే. మద్యం స్కాం కేసులో మిథున్‌రెడ్డిని 8 గంటల పాటు విచారించారు సిట్ అధికారులు...మిథున్‌రెడ్డి స్టేట్‌మెంట్ రికార్డు చేసి, సంతకాలు తీసుకున్నారు. విచారణలో సిట్ కీలక సమాచారం రాబట్టినట్లుగా తెలుస్తోంది. లిక్కర్ పాలసీ రూపకల్పన,ఈ వ్యవహారంలో మిథున్‌రెడ్డి పాత్ర,అదాన్ డిస్టలరీ నుండి ఏపీ బేవరేజెస్ కార్పొరేషన్ మద్యం కొనుగోళ్ళపై మిథున్‌రెడ్డిని ప్రశ్నించినట్లు సమాచారం. అయితే,ఇదంతా ఓ కట్టుకథ.గతంలో కూడ అనేక ఆరోపణలు చేశారని సిట్ విచారణ తర్వాత పేర్కొన్నారు మిథున్‌రెడ్డి.గనుల్లో అవకతవకలు జరిగాయన్నారు. ఏ ఒక్క ఆరోపణ కూడ ఇప్పటి వరకు ప్రూఫ్ కాలేదన్నారు తమ సొంత భూమిని అటవీ భూమి అంటూ ఆరోపణలు చేశారని ఎంపీ మిథున్‌రెడ్డి ఫైర్ అయిన విషయం విదితమే. మద్యం కేసు కూడ రాజకీయ వేధింపుల్లో ఒక భాగమేనన్నారు. ఇక బెయిలు పిటీషన్ కోర్టులో ఉన్నందున, ఈ వ్యవహారంలో ఇంకేమీ మాట్లాడలేదని ఎంపీ మిథున్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాజధాని వెలుగుబాటలు పడుతోంది:నారా లోకేష్

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** స్వయం సమృద్ధి ప్రాజెక్ట్ అయిన ప్రజా రాజధాని అమరావతి ఐదేళ్ళ గ్రహణం నుండి బయటపడి మళ్ళీ వెటుబాట పట్టిందని ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గ్రహణం ఎంతో కాలం ఉండదన్నారు. పునర్నిర్మాణానికి సిద్ధం అవుతున్న అమరావతి అంటూ ఎక్స్‌లో అరనిమిషం నిడివిగల ఓ వీడియోను పోస్ట్ చేశారు. 2014-19 మధ్య రాజధానిలో పూర్తయిన హైకోర్టు,అసెంబ్లీ,సచివాలయ భవనాలు,ఉండవల్లి గుహలు,వెంకటపాలెంలో తితిడి సహకారంతో నిర్మించిన శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయం,విట్, ఎస్ఆర్ఎం, అమృత లాంటి విద్యాసంస్థలు,సీడ్‌యాక్సిస్ రోడ్డు,రాజధాని మీదుగా వెళ్ళే విజయవాడ పశ్చిమ బైపాస్,కృష్ణానది మీద కట్టిన వంతెన, అసంపూర్తిగా మిగిలిన నిర్మాణాలు తదితరాల్ని వీడియోలో చూపించారు. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక చేపట్టిన జంగిల్ క్లియరెన్స్‌నూ ప్రస్తావించారు.

## తిరుపతి రోడ్డు ప్రమాద ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఐదుగురు మృతి చెందన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. పాకాల మండలం తోటపల్లి వద్ద కంటైనర్‌ను కారు ఢీ కొన్న ఘటనలో కారులోని వారు ప్రాణాలు కోల్పోయారు. ఈ ప్రమాదంలో ఐదుగురు చనిపోగా మరికొందరు గాయపడ్డారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందేలా చూడాలని జిల్లా అధికారులను సిఎం ఆదేశించారు. క్షతగాత్రులకు రుయా ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్టు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ పరంగా సాయం అందించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

## విట్ కాలేజ్ లో మహాత్మగాంధీ బ్లాక్‌ను ప్రారంభించిన సిఎం చంద్రబాబు

### - సిలికాన్ వ్యాలీలో కంపెనీల సిఇఒలంతా తెలుగు వాళ్లు భారతీయులే

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** హైదరాబాద్‌లో 14 నెలల్లోనే గతంలో హైటెక్ సిటీని పూర్తి చేసినట్లు సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. భవిష్యత్ అంతా ఐటీదేనని అప్పట్లో తల్లిదండ్రులకు పిలుపునిచ్చామని చెప్పారు.స్టార్టప్ కంపెనీ కోసం వి-లాంచ్ పాండ్ 2025ని చంద్రబాబు ఆవిష్కరించారు. సోమవారం విట్ కాలేజ్ లో వి.లాంచ్ ప్యాడ్‌లో2025 స్టార్ట్ అప్ ఎక్స్ పో కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ బ్లాక్, వి.వి.గిరి బ్లాక్, దుర్గాబాయి దేశముఖ్ బ్లాక్ నూతన భవనాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచంలో ఎక్కడికెళ్లినా భారతీయులుంటారని, అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారని అన్నారు. తెలుగువాళ్ల జనాభా 5 శాతమే.. ఐఐటీల్లో సీట్లు మాత్రం 20 శాతం మనోళ్లవే అని వ్యాఖ్యానించారు. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశానని, ఇప్పుడు క్వాంటమ్ టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నానని అన్నారు. ఒకప్పుడు ప్రభుత్వ అటెండర్ ఉద్యోగానికి కూడా డిమాండ్ ఉండేదని, ఇప్పుడు ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉందని అన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్ళినా భారతీయులు ఉంటారు. అందులో అగ్రస్థానంలో తెలుగువారు ఉంటారు.మే 2న ప్రధానమంత్రి మోడీ అమరావతికి వస్తున్నారు.



ప్రధాని చేతుల మీదుగా అమరావతి ప్రారంభం కాబోతోంది. అప్పట్లో ఐటీని ప్రమోట్ చేశా. ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని ప్రమోట్ చేస్తున్నా. ఒకప్పుడు అటెండర్ ఉద్యోగానికి కూడ డిమాండ్ ఉండేది. ఇప్పుడు కలెక్టర్ పోస్ట్ కంటే ఐటీ ఉద్యోగానికే డిమాండ్ ఎక్కువగా ఉంది. విట్ అమరావతిలో 95 శాతం ప్లేస్‌మెంట్‌లు వస్తున్నాయి.


## యానిమేషన్ స్కాం కేసులో కదులుతున్న డొంక?

### ప్రైవేటు బ్యాంకు నుండి ఎక్కువ లావాదేవీలు ఏజెంట్ల పేరుతో తెరిచిన ఖాతాలు

**విజయవాడ క్రైం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** విజయవాడ, సత్యన్నారాయణపురంలో సినీ యానిమేషన్ పేరుతో జరిగిన భారీ స్కాంలో తీగ లాగే కొద్దీ డొంక కదులుతోంది. ఈ కేసులో స్కాంకు పాల్పడిన నిడుమోలు కిరణ్ యూపిక్స్ పేరుతో సత్యన్నారాయణపురంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశాడు. పెట్టుబడి పెడితే రెట్టింపు లాభాలు వస్తాయని జనాలను ఆకర్షించి ప్రజల నుండి కోట్లలో డబ్బులు వసూలు చేసినట్లు పోలీసులు దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. దాంతో ఇతని బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించిన పోలీసులు ఒక్కసారిగా హతాశయులయ్యారు. ఓషెన్‌బ్లూ,టెకీసాఫ్ట్ సొల్యూషన్స్ పేరుతో తన దగ్గర పనిచేసే ఏజెంట్ల పేరుతో సత్యన్నారాయణపురం లోని ఒక ప్రైవేటు బ్యాంకులో ఖాతాలు తెరచి, దాదాపు 10 కోట్ల వరకు డబ్బులు సదరు ఖాథాలలో డిపాజిట్ చేసినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైనట్లు సమాచారం. నగరంలోనే కాకుండా రాష్ట్రం లోని వివిధ ప్రాంతాల్లో కోట్ల రూపాయలతో కొనుగోలు చేసిన ఆస్థుల వివరాలు పోలీసులకు దర్యాప్తులో లభించాయి. వాటిని జప్తు చేసేందుకు గాను పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. కిరణ్ భార్యది స్వంత ఊరు హైదరాబాద్ కావడంలో కిరణ్ అక్కడే తలదాచుకుని ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

## గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి అరెస్టు

### - ఆరు కేజీల గంజాయి స్వాధీనం



**గూడూరు, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** అక్రమంగా గంజాయి విక్రయించేందుకు తరలిస్తున్న వ్యక్తిని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారులు గుర్తించి అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం గూడూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆదేశాల మేరకు ఇన్స్పెక్టర్ ఎస్ కే కరీమా బేగం తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని బస్టాండ్, రైల్వే స్టేషన్లు తనిఖీ చేస్తుండగా ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని వినాయకుడి గుడి వద్ద అనుమానంగా సంచరిస్తున్న మోహన్ కుమార్ సెల్వం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా అతని వద్ద ఆరు కేజీలు గంజాయి ఉన్నట్లు గుర్తించి స్వాధీనం చేసుకోవడమైనది. అతను నర్సీపట్నంలో కొనుగోలు చేసి తమిళనాడు రాష్ట్రంలో సేలం జిల్లా చెట్టిపట్టు గ్రామంలో విక్రయించేందుకు తరలించాడు.

## అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమనే ధీమా మనిషి ఎదుగుదలకు కీలకం

### - మంత్రి సత్యకుమార్ యాదవ్ రచించిన రాజకీయ, సామాజిక రచనల సంకలనం సత్యకాలమ్2 పుస్తకావిష్కరణలో వక్తలు

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ఆత్మవిశ్వాసం,గుండె నిబ్బరత మనిషి , అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమనే ధీమా మనిషి ఎదుగుదలకు కీలకమని పలువురు వక్తలు అన్నారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ రచించిన రాజకీయ, సామాజిక రచనల సంకలనం సత్యకాలమ్2 పుస్తకావిష్కరణ కార్యక్రమంలో ఈ విషయాన్ని ఉద్ఘాటించారు.గత రాత్రి విజయవాడలోని ఓ సమావేశ ప్రాంగణంలో ఈ పుస్తకావిష్కరణ జరిగింది.కేంద్ర మంత్రి జి,కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్‌లు ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు.అనంతరం మంత్రి సత్యకుమార్ యాదవ్ తొలి కాపీని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్‌కు అందించారు. ఈ సందర్భంగా పహల్గామ్ ఉగ్ర దాడిలో మరణించిన వారికి నివాళులర్పిస్తూ సభ రెండు నిమిషాలు మౌనం పాటించింది. అనంతరం సభలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఈ నెల 22న జమ్మూకాశ్మీర్‌లోని పహల్గామ్‌లో పాక్ ప్రేరిపిత ఉగ్రవాదుల దాడికి దీటైన జవాబివ్వాలని ప్రజల నుంచి ఒత్తిళ్లు వస్తున్నాయని, తప్పనిసరిగా పాకిస్తాన్ ఊహించని విధంగా సమాధానం చెప్తామన్నారు. సైనికుల్లో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. పర్యాటకుల మృతికి కారణమైన పాకిస్తాన్ భారీ మూల్యాన్ని చెల్లించుకోక తప్పదని కిషన్‌రెడ్డి హెచ్చరించారు. దేశాన్ని ఎంతో దార్శనికతతో నిబద్ధతో ముందుకు నడిపిస్తున్న ప్రధాని మోడీపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలను ఆయన తిప్పికొట్టారు. ఆరేళ్లపాటు సమకాలీన పరిస్థితులపై వ్యాసాలు రాసిన మంత్రి సత్యకుమార్ యాదవ్‌ను ఆయన అభినందించారు. పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. సమర్ధవంతమైన పాలనకు ప్రధాని మోడీ ప్రతీక అని అన్నారు. ఎన్నిసమస్యలొచ్చినా ఎదుర్కొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. 201924 మధ్య కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అంధకారంలోకి నెట్టివేయబడిందన్నారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో సమర్థ నాయకత్వం ప్రజారంజక పాలనను అందిస్తోందని, గత ప్రభుత్వం మద్యం అక్రమాలకు పాల్పడిందన్నారు. రాష్ట్ర వికాసానికి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తోందని పల్లా పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పత్రికల్లోని ఎడిటోరియల్ వ్యాసాలను చదవాలని, యువ రాజకీయ నేతలు, యువ రచయితలకు ఎడిటోరియల్స్ ఎంతో ఉపయోగపడతా యన్నారు. కాశ్మీర్‌లో ఉగ్ర దాడి, ప్రస్తుత పరిస్థితిపై గజల్ శ్రీనివాస్ ఆలపించారు. సత్యకాలమ్2 రచయిత.

## 'నెయ్యి' సరఫరా టెండర్లు ఎప్పుడు పిలిచారు?

### -ఎంతమంది కాంట్రాక్టర్లు అర్హులు

### - ఎక్కడో బోలేబాబా డెయిరీకి ఎలా ఓకే చేశారు!




**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల దేవుని లడ్డూల తయారీలో వినియోగించే నెయ్యిసరఫరాకు ఎక్కడో ఉత్తరాఖండ్‌లో ఉన్న బోలేబాబాడైరీ తమిళనాడులోని ఏఆర్ డైరీలు టెండర్లలో ఎలా పాల్గొన్నారు?అసలు నెయ్యిసరఫరా చేయాలని మీకు సూచించిన పెద్దలు ఎవరు అనే కోణంలో సిబిఐ సిట్ అధికారులు కీలక ప్రశ్నలు సంధించారు. ఇంకా ఈ టెండర్లు దక్కించుకోవడంలో టిటిడిలో సహకరించిన పెద్దలు ఎవరనే ఆరా తీసినట్లు తెలుస్తోంది. ఈ ప్రశ్నలకు సిట్ కస్టడీలో ఉన్న ఇద్దరు ఫుడ్ జిఎం హారిద్వార్,హరిమోహన్‌లు గుర్తులేదని, యాజమాన్యంచెప్పినట్లు నెయ్యిని సరఫరా చేశామని వెల్లడించినట్లు సమాచారం. సిట్ అధికారులు కల్తీనెయ్యి కేసులో మూడవ విడత విచారణ మరింత లోతుగా దర్యాప్తు చేస్తూ సోమవారం టిటిడి మార్కెటింగ్ విభాగంలో ఇద్దరినీ విచారణ చేసినట్లు తెలుస్తోంది. ఆ ఇద్దరూ కూడా టిటిడి ట్రస్ట్‌బోర్డు కమిటీ సభ్యులు సూచనల మేరకు తాము వ్యవహరించామనే విషయం వెల్లడించడం విశేషం. గత ఏడాది జూన్‌లో కల్తీనెయ్యి బాగోతం వెలుగుచూడటం,తిరుమలలో లడ్డూల తయారీకి రోజుకు 15వేల కిలోల ఆవునెయ్యి వినియోగిస్తారు. ఇప్పటికే ఈ కేసులో నలుగురు ప్రధాన నిందితులను ఏఆర్ డైరీ ఎండి రాజశేఖరన్, సరఫరా దారులు ఉత్తరప్రదేశ్‌కు, ఉత్తరాఖండ్ రూర్కే బోలేబాబాడైరీకి చెందిన అప్పటి డైరెక్టర్లు విపిన్‌జైన్, షోమిల్‌జైన్, వైష్ణవీడైరీ (పెనుబాక)సిఇఒఅపూర్వవినయ్‌కాంత్‌చావ్డాను సిట్ అధికారులు పలు దఫాలుగా కస్టడీకి తీసుకుని విచారణ చేసి ఆధారాలు రాబట్టారు. మళ్ళీ తాజాగా తిరుపతి అలిపిరిలోని భూదేవికాంప్లెక్స్‌లో ఉన్న సిట్ కార్యాలయంలో ఇద్దరినీ అనేక ప్రశ్నలు సంధించి కల్తీ నెయ్యి సరఫరాపై వివరాలు రాబట్టారు. సోమవారం ఉదయం నుండి సాయంత్రం వరకు పలు ప్రశ్నలు సిద్ధం చేసుకుని టిటిడి అధికారులతో కలిపి వారి ముందే కొంత సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. పవిత్రమైన లడ్డూల తయారీకి కల్తీనెయ్యి సరఫరా చేయాలని ఎవరు చెప్పారు?ఇందుకు ఎవరి ప్రమేయం ఉంది.అసలు ఎందుకు ఇలా కల్తీ నెయ్యిసరఫరా చేయాల్సి వచ్చిందని నిందితులను సిట్ అధికారులు ప్రశ్నించారు.రాజకీయనాయకులుగానీ, టిటిడి పాలకమండలిగానీ, అధికారులు గానీ ఎవరున్నారని ఆరా తీశారు. డైరీల నుండి నెయ్యిని నింపిన ట్యాంకర్లను సీల్ వేసిన తరువాత మార్గమధ్యలో ఏయే ప్రాంతాల్లో నెయ్యిని కల్తీ చేశారని కూడా ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టినట్లు తెలుస్తోంది. నెయ్యిట్యాంకర్లు ఎప్పుడు నుండి సరఫరాచేశారు, అందులో కల్తీ ఎలా జరిగిందనేది వివరాలు రాబట్టినట్లు తెలుస్తోంది. ఇంకా ఒకరిద్దరు టిటిడి అధికారుల పేర్లు వెల్లడించినట్లు సమాచారం. మళ్ళీ ఇప్పుడు గత టిటిడి పెద్దలకు, అధికారులకు కల్తీపై నోటీసులు ఇచ్చే అవకాశం ఉందనేది బలంగా వినిపిస్తోంది. కల్తీలో కీలక సూత్రధారులను తేల్చే పనిలో సిబిఐ సిట్ అధికారులు వ్యూహాత్మకంగా ముందుకు కదులుతున్నారు.

## దుర్గమ్మవారి సేవలో ఏపిస్పేస్ టెక్నాలజీ

**ఇంద్రకీలాద్రి, ఏప్రిల్ 28, ప్రభాతవార్త** దుర్గమ్మ దర్శనానికి సోమవారం ఏపి స్పేస్ టెక్నాలజి సలహాదారుడుగా నియమితులైన ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ ఇస్రో మాజీ చైర్మన్ డా ఎస్‌పి సోమనాథ్ ఆలయానికి వచ్చారు. వారికి ఆలయ మర్యాదలతో స్వామగతం పలికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో, వేదాశీర్వచనాలు అందించారు.

# సౌరశక్తితో పనిచేసే సిసికెమెరాలు - తిరుమలలో ఏర్పాటుకు కార్యాచరణ



**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల ప్రాధాన్యత,భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని తిరుపతి జిల్లా పోలీసు యంత్రాంగం సౌరశక్తితో పనిచేసే సిసికెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. 20వరకు తొలివిడతగా తిరుమలలోని పలు చోట్ల ఈ సోలార్ సిసికెమెరాలు అమర్చేందుకు పోలీసు అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సోలార్‌శక్తితో పనిచేసే సిసికెమెరాల పర్యవేక్షణ ,వాటి ద్వారా నిఘా వివరాలను సోమవారం మధ్యాహ్నం తిరుపతి జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు మీడియాకు వెల్లడించారు. శాంతిభద్రతల పరిరక్షణ, నేరాలనియంత్రణ, దేశభక్తితో నిఘా పర్యవేక్షణ కోసం వివిధ ప్రాంతాల్లో అమర్చేందుకు 10లక్షల రూపాయలు విలువైన 150 సోలార్ సిసికెమెరాలు కొనుగోలు చేశామన్నారు. ఈ సోలార్ కెమెరాలు సౌరశక్తితో పనిచేస్తాయని, ఇవి పర్యావరణానికి అనుకూలంగా ఉండటంతో పాటు చాలా అడ్వాన్స్‌డ్ ఫీచర్స్ కలిగి ఆడియో,వీడియో రికార్డు చేస్తుందని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు తెలిపారు. ఈ సిసి కెమెరాలకు విద్యుత్ అంతరాయం ఉండదన్నారు. విద్యుత్ లేని ప్రాంతాల్లో కూడా ఈ కెమెరాలు మరింత సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. వైర్‌లెస్‌కనెక్టివిటీతో అనుసంధానం చేసి మొబైల్‌ఫోన్‌కూడా ఆధారంగా పనిచేస్తాయని చెప్పారు. ఎక్కడ ఉన్నా మొబైల్‌ఫోన్‌ల ద్వారా పనితీరు పర్యవేక్షణ చేయవచ్చన్నారు. ప్రథమంగా తిరుమలలో 20 సోలార్ కెమెరాలు తొలి విడతగా ఏర్పాటుచేస్తున్నామన్నారు. ఇప్పటికే తిరుపతి జిల్లాలో వివిధ చోట్ల బ్లాక్‌స్పాట్స్ గుర్తించామని, సోలార్ కెమెరాలు అక్కడ ఏర్పాటుచేస్తామన్నారు. అనుకోని సంఘటనలు జరిగినపుడు ఈ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. పోలీసుసిబ్బంది వెళ్లలేని చోటుకు డ్రోన్‌కెమెరాలు పంపి ఆకతాయిలు, రౌడీమూకలు ఆగడాలు గుర్తించి పట్టుకుంటున్నామని ఎస్పీ హర్షవర్ధన్‌రాజు కొంత సానుకూలత వ్యక్తం చేశారు. ఈ మీడియా సమావేశంలో తిరుపతి అదనపుఎస్పీ రవిమనోహరచారి, ఎస్‌బి సిఐ సాదిక్‌ఆలీ, సైబర్‌క్రైమ్స్ సిఐ వినోద్‌కుమార్, కమాండ్ కంట్రోల్ సిఐ ఈశ్వర్ పాల్గొన్నారు.

# ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు సిఎం కృషి చేస్తున్నారు : మంత్రి గొట్టిపాటి

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని మోదీ పర్యటనకు అధికంగా ప్రజలు రావాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమానికి వచ్చే ప్రజలకు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాలతో పాటు,వారిని సభ ప్రాంగణంలోకి చేర్చాలన్నారు.మోదీ పర్యటన నేపథ్యంలో మంత్రి గొట్టిపాటికి కీలక బాధ్యతలుమంగళగిరి మీదగా వచ్చే ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్ల బాధ్యతను మంత్రి గొట్టిపాటికి అప్పగించారు.మంగళగిరి పార్టీ ఆఫీసులో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి సమావేశం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి గొట్టిపాటి రవికుమార్ నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై బీజేపీ, జనసేన నాయకులతో కలిసి సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. మంగళగిరి నియోజకవర్గం మీదగా సభకు వెళ్లే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత ను తెలుగుదేశం అధిష్ఠానం మంత్రి గొట్టిపాటి రవికుమార్ కు అప్పగించింది. ఈ నేపథ్యంలో కూటమి నాయకులతో మంత్రి గొట్టిపాటి రవికుమార్ సమావేశమయ్యారు. తఱుకు ఎమ్మెల్యే రాధాకృష్ణతో పాటు జనసేన, బీజేపీ నాయకులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్, నా రాజధాని అమరావతి.. నినాదంతో ప్రతి కుటుంబం నుంచి ఒకరు మోదీ సభకు వచ్చేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. గత 5 ఏళ్ల పడిన కష్టాన్ని ప్రజలు గుర్తు చేసుకుని కసిగా అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి తరలి రావాలని మంత్రి గొట్టిపాటి కోరారు. ఒక్క అవకాశం అంటూ ముఖ్యమంత్రి పగ్గాలు చేపట్టిన జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. సీనియర్ ఎన్టీఆర్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలుగువారి గౌరవాన్ని ప్రపంచ స్థాయికి చేర్చితే... జగన్మోహన్ రెడ్డి తన తుగ్లక్ చర్యలతో తెలుగువారి పరువును ప్రపంచ స్థాయిలో తీశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రపంచం నచ్చే రాజధానిగా అమరావతిని నిలిపేందుకు చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వానికి ఎన్నో ఆర్థిక సంక్షోభాలు ఉన్నా సరే వాటిని అధిగమిస్తూ అభివృద్ధి, సంక్షేమాలు రెండు కళ్లుగా సమపాళ్లలో ముందుకు తీసుకు వెళ్తున్న నాయకత్వదక్షత కేవలం చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. వైయస్ జగన్ హయాంలో స్కీముల పేరుతో పెట్టిన సంక్షేమ పథకాలు పోయి స్కాంలు మిగిలాయన్నారు.

# వేడుకగా భాష్యకారుల వెళ్ళైసాత్తుపడి ఉత్సవం



**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవారి ఆలయంలో శాస్త్రోక్తంగా జరుగుతున్న భాష్యకారుల ఉత్సవాల్లో సోమవారం ఉదయం "వెళ్ళైసాత్తుపడి (ధవళ వస్త్రం)" ఉత్సవం నిర్వహించారు.

ఆరవ రోజు చేపట్టే ఉత్సవాన్ని "వెళ్ళైసాత్తుపడి"అని వ్యవహరిస్తారు. సోమవారం ఉదయం భగవద్ రామానుజుచార్యులను తెల్లని వస్త్రాలతో విశేషంగా అలంకరించి ఆలయ మాఢవీధుల్లో తిరుచ్చి ఉత్సవం మీద ఊరేగించారు.

ఆలయంలో 19రోజులుపాటు ఈ ఉత్సవాలు జరుగుతాయి. మేనెల 2వతేదీ భాష్యకార్ల సాత్తుమొర నిర్వహిస్తారు.

మేనెల 2వతేదీ శుక్రవారం నడకదారిలోని భాష్యకార్లసన్నిధిలో వైభవంగా అభిషేకం చేయనున్నారు.

# సాంస్కృతిక,రాజకీయ ఉద్యమంతోనే గ్రంథాలయాలకు పునరుజ్జీవం - రాష్ట్ర సదస్సులో వక్తలు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాతవార్త ప్రతినిధి:** పుస్తకాలయాల పునరుజ్జీవం కోసం ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వాకాస ఉద్యమ వేదిక ఒక ఉద్యమాన్ని నిర్వహిస్తుంది.సామాజిక స్ఫూర్తికి గ్రంథాలయాలు,అవసరమని అవి పునర్వికాస కేంద్రాలు రావాలంటే గతంలో మాదిరి సాంస్కృతిక,రాజకీయ ఉద్యమం అవసరమని వేదిక అభిప్రాయపడుతుంది.ఏపి గ్రంథాలయాల పునర్వాకాస ఉద్యమ వేదిక అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ పునర్వికాస విస్తృత సదస్సులు,పాదయాత్రలు జరుగుతున్నాయి,.ఈ క్రమంలో జరుగుతున్న ఉద్యమ సదస్సును విజయవాడ మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన వేదిక సభా ప్రాంగణంలో నిర్వహించారు.ఇందులో అధికార భాషా సంఘం పూర్వాధ్యక్షులు ఎంఎల్‌ఏ మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ గ్రంథాలయాలకు పూర్వ వైభవం తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని తెలిపారు. వీటిని ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడమే ప్రస్తుత పరిస్థితికి కారణమన్నారు. పిల్లల్లో పఠనాశక్తి పెంపొందించాలన్నారు. ప్రాథమిక స్థాయిలోనే ఈ చర్యలు తీసుకోవాలని ఇందుకవసరమైన వ్యవస్థలను పాఠశాలల్లోనే రూపొందించుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రారంభోన్యాసం చేసిన మాజీ ఎంఎల్‌సి బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం అంటే ఒక పెద్ద వారసత్వమని పేర్కొన్నారు. సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమంగా ప్రారంభమై,సామాజిక,సంఘ సంస్కరణల ఉద్యమాలుగా రూపాలు సంతరించుకొని ఆంధ్ర దేశాన్ని ఉద్రూతలూగించిందని తెలిపారు. ఆంధ్రోద్యమం,తెలంగాణ పోరాటాలుగా సాంస్కృతిక ఉద్యమం నుండి రాజకీయ పోరాటంగా మారిందన్నారు. గ్రంథాలయి అంటే కేవలం పుస్తకాలు చదువుకొని,కాస్త జ్ఞానాన్ని సంపాదించుకునే చిన్న విషయంగా చూడలేమన్నారు. సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమం నుండి ఆంధ్రప్రదేశ్ ఏర్పాటు వరకూ గ్రంథాలయాలు కీలక పాత్ర పోషించాయన్నారు. ఇందుకు కృషి చేసిన మహానుభావులు ఏ స్వాతంత్రోద్యమ నాయకులకు తీసిపోరని తెలిపారు. ప్రస్తుతం గ్రంథాలయాలు చూస్తే ఆందోళనే చెందక తప్పదన్నారు. గ్రంథాలయాల పట్ల కనీస స్పృహ కూడ లేని పాలకులు ఉండటం తోటే గ్రంథాలయాలకు ఈ పరిస్థితి దాపురించిందన్నారు. పాఠశాల విద్యాశాఖకు గ్రంథాలయాల భాధ్యత అప్పగించడం మరో పొరపాటుగా పేర్కొన్నారు. కేరళ,కర్ణాటక రాష్ట్రాల్లో గ్రంథాలయాలకు అధిక ప్రాధాన్యత అక్కడి ప్రభుత్వాలు ఇస్తున్నాయని చెప్పారు. రాష్ట్రం లోనూ అటువంటి పరిస్థితి రావాలన్నారు. మాజీ ఎంఎల్‌సి కెఎల్ లక్ష్మణరావు మాట్లాడుతూ పాఠశాలల్లోనే గ్రంథాలయాలను ఏర్పాటు చేసి ఇప్పుడున్న ఉపాధ్యాయుల్లో ఒకరికి ఆ భాధ్యతలు అప్పగించి పిల్లలకు పుస్తకాలు చదివే ఆసక్తిని పెంచాలన్నారు.

కళాశాలల్లో ఉన్న లైబ్రేరియన్ పోస్టులు ఒక్కటీ భర్తీ చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వం వసూలు చేస్తున్న గ్రంథాలయ సెస్సు నేరుగా ఆయా శాఖల ఖాతాలకు వెళ్ళకుండా సాంకేతికను ఉపయోగించి గ్రంథాలయ సంస్థ ఖాతాలకు మళ్ళించే అవకాశం ఉందన్నారు.

# రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య లేదు

## మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ లో మెరైన్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తాం - హోంమంత్రి

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో శాంతి భద్రతలు పూర్తి అదుపులో ఉన్నాయని హోంమంత్రిఆ వంగలపూడి అనిత అన్నారు.అసంపూర్తిగా ఉన్న మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ పనులు చకచకా సాగుతున్నాయి.రాష్ట్రవ్యాప్తంగా 21 మెరైన్ పోలీస్ స్టేషన్‌లు ఉన్నాయి. ఒక్క కృష్ణా జిల్లాలోనే 3 మెరైన్ పీఎస్ లు ఉన్నాయన్నారు.గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వ నిర్లక్షయంతో అడుగడుగునా వైఫల్యం చెందిందన్నారు..బందరు ఫిషింగ్ హార్బర్ పనుల సహచర మంత్రులతో పరిశీలన అనంతరం హోం మంత్రి వంగలపూడి అనిత మీడియాతో మాట్లాడుతూ ఫిషింగ్ హార్బర్ లో బోట్లు నడవని పరిస్థితులున్నాయన్నారు. రాష్ట్రంలో ప్రకృతి విపత్తులను ఎదుర్కొనేలా రక్షణ చర్యలు చేపడతామన్నారు. ..మత్స్యకారులకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు.పర్యాటకులు ప్రమాదాల బారిన పడకుండా, పడినా కాపాడుకునేలా గజ ఈతగాళ్లను తర్ఫీదునిచ్చి ఏర్పాటు చేస్తామన్నారు.మెరైన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీకి కావల్సిన బోట్ల వంటి సదుపాయాలు సమకూరుస్తామన్నారు.నిరుద్యోగంతో ఇబ్బంది పడుతున్న మత్స్యకారులను ఆదుకుంటామన్నారు.విపత్తునిర్వహణ సంస్థ ద్వారా శిక్షణనిచ్చి ఆపదమిత్రలుగా నియమించడానికి కృషి. చేసామన్నారు...మెరైన్ పోలీస్ స్టేషన్, ఔట్ పోలీస్ స్టేషన్ ల సామర్థం పెంచుతామన్నారు.కశ్మీర్ లో ఉగ్రవాదుల దాడి నేపథ్యంలో ఏపీలో నిఘా వ్యవస్థను అప్రమత్తం చేశాం.. కేంద్ర ప్రభుత్వ ఆదేశాలను ఏపీలోనూ పోలీసులు గట్టిగా అమలు చేస్తున్నామన్నారు.భద్రతకు లోటు లేకుండా పటిష్ట తనిఖీలు నిర్వహించి జాగ్రత్తలు తీసుకుంటున్నాం..21 మంది పాకిస్తాన్ దేశస్తులు రేపటిలోగా భారతదేశం విడిచి వెళ్లాలని ఆదేశాలు..ఇచ్చారు.

# మన్నేటికోట సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**ఉలవపాడు (నెల్లూరు), ఏప్రిల్ 28, ప్రభాతవార్త :** ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో 33/11 కేవీ నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తి చేయాలని విద్యుత్ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. సంవత్సరాలుగా రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు తొలగించేందుకు శ్రమిస్తున్న ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు చొరవను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంపీ వేమిరెడ్డి మాట్లాడుతూ సబ్ స్టేషన్ పూర్తయితే చుట్టు పక్కల గ్రామాలకు నిరవధిక విద్యుత్ సరఫరా లభిస్తుందని ఇది రైతులకు ఎంతగానో ఉపయోగమని పేర్కొన్నారు. ఇది కేవలం రైతులకు మాత్రమే కాకుండా, భవిష్యత్తులో పారిశ్రామిక అభివృద్ధికి కీలకమైన మౌలిక సదుపాయంగా మారుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి మాట్లాడుతూ కందుకూరు నియోజకవర్గంలో 4 సబ్ స్టేషన్‌కు అనుమతులు లభించాయని వాటిలో మొదటి విడతగా ఉలవపాడు మండలం మన్నేటికోట గ్రామంలో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని, మిగిలిన 3 సబ్ స్టేషన్‌లో కూడా త్వరలో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. మన్నేటికోట ప్రాంతంలో ఎక్కువ రైతులు మామిడి, సపోటా తోటల పైనే ఆధారపడి జీవిస్తున్నారని వారికిగతంలో విద్యుత్ లోల్టేజి సమస్యతో బాధపడుతున్నారని ఈ విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తయితే రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందని తెలియజేశారు. ఈ సబ్ స్టేషన్ మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, నారా లోకేష్‌కి ఇంటూరి నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ముందుగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌కి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి కందుకూరు శాసనసభ్యులు నాగేశ్వరరావు, స్థానిక ప్రజా ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఒంగోలు కట్టా వెంకటేశ్వర్లు, కందుకూరు నియోజకవర్గం డివిజన్ ఇంజనీర్ నాగేశ్వరరావు ఉలవపాడు మండల టీడీపీ అధ్యక్షులు రాచగల్లు సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పులివర్తి బసవయ్య నాయుడు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నె రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, లింగసముద్రం



మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాలరావు, స్థానిక నాయకులు నాళం గోవిందమ్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు చిమ్మిరి వెంకటేశ్వర్లు, వీరగంధం సత్యనారాయణ, చిమ్మిరి మోహన్‌రావు, గోత్తుల పున్నయ్య, వెంకటేశ్వర్లు, మందాడి రామారావు, బెల్లం కృష్ణమోహన్,

అమరనేని రాములు, వెంకట సుబ్బయ్య, మద్దసాని మహేంద్ర, సుదర్శి శ్రీనివాసులు, అంచుపోగు వాసు, తొట్టెంపూడి మాల్యాద్రి, బొడ్డు ప్రసాద్, సన్నిబోయిన ప్రభావతి, దార్ల యలమందమ్మ, అమ్మనబ్రోలు రమేషన, నాయకులు చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, బెజవాడ ప్రసాద్, ముచ్చు శ్రీనివాసరావు, వడ్డెళ్ళ రవిచంద్ర, బుస్సా రెడ్డి

కృష్ణారెడ్డి, అల్లం వెంకటేశ్వర్లు, పొడపాటి మమేష్, ఉలవపాడు మండలం అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ఘనవ్యర్థాల నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం: మంత్రి పి. నారాయణ

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** వేస్ట్ మేనేజ్ మెంట్ కు పంచాయితీ, పురపాలక సంఘాలు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామాత్యులు పొంగూరు నారాయణ అన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో కెపాసిటీ బిల్డింగ్,బిహేవియరల్ చేంజ్ పై సోమవారం ఒక రోజు వర్క్ షాప్ విజయవాడ నగరంలోని ఓ ప్రైవేటు హోటల్ లో నిర్వహించారు.మంత్రి నారాయణ, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభి, ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, మున్సిపల్ మరియు పట్టణాభివృద్ధి డైరక్టర్ సంపత్ కుమార్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీ పి. అనిల్ కుమార్ లు ఐఈసీ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ ప్రతిరోజూ 6500 టన్నుల సాలిడ్ వేస్ట్ వస్తుందన్నారు. గత ప్రభుత్వం 80లక్షల టన్నుల చెత్తను వదిలివెళ్లిందని, సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఈ ఏడాది అక్టోబర్ 2 లోపు చెత్తనంతా తొలగించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామన్నారు. మున్సిపాలిటీల్లో సాలిడ్ వేస్ట్,లిక్విడ్ వేస్ట్ తొలగించడం ఎంతో సవాల్ తో కూడుకున్నదని, అయితే ఇతర రాష్ట్రాల్లో ఆయా ప్రభుత్వాలు చెత్తను తొలగించడానికి తీసుకుంటున్న ఉత్తమ నిర్ణయాలను క్రోడీకరించి మన రాష్ట్రంలో అమలు చేస్తున్నామన్నారు. ఏరోజుకారోజు ఈ చెత్తనంతా తొలగించాలన్న దృక్పదంతో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి నారాయణ తెలిపారు. నాలుగు థీమ్ లు గా పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయం తీసుకున్నామని, వాటిని క్రమబద్ధంగా అమలు చేసి దేశంలోనే మన రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేస్తామని మంత్రి నారాయణ అన్నారు. ప్రజల్లో అవగాహన కల్పించే చర్యలను ఏ మేరకు సమర్థవంతంగా అమలు చేశామన్నది అన్నింటికన్నా ముఖ్యమైనదిగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలు రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ చెత్త వేయకుండ అవగాహన కలిగిఉండాలన్నారు. అలాగే చెత్త పట్ల ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించడం, రీసైక్లింగ్ పై చైతన్యం కలిగించే అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టనున్నామని తెలిపారు. వాటిల్లో భాగంగానే మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి మూడో శనివారం స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నారని, దీంతో ప్రజల్లో చెత్త నిర్వహణపై అవగాహన పెరిగిందన్నారు. ప్రజలకు అవగాహన ఎలా కల్పించాలి? ఎలాంటి ప్రచారం నిర్వహించాలి అనే దానిపై రూట్ మ్యాప్ సిద్ధం చేస్తున్నామని తెలిపారు. స్వచ్ఛత యొక్క ప్రాధాన్యత తెలిసేలా రాష్ట్ర ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని మంత్రి నారాయణ చెప్పారు.స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఛైర్మన్ కొమ్మారెడి పట్టాభి మాట్లాడుతూ వేస్ట్ మేనేజ్ మెంట్ లో మన రాష్ట్రం అగ్రగామిగా నిలవాలంటే రాష్ట్రం లో ఉన్న ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని పిలుపునిచ్చారు. ఇక్కడకి వచ్చిన స్టేక్ హోల్డర్స్ అంతా ఎంతో అనుభవజ్ఞులని వారి సలహాలు, సూచనలు స్వీకరించి స్వచ్ఛత



ఐఈసీ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ

విషయంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుకువెళ్ళడానికి ప్రణాళికలు రూపొందిస్తామని పట్టాభి రామ్ అన్నారు. అలాగే గత నెల యూరోప్ పర్యటన సందర్భంగా 8 కంట్రీస్ లో ముఖ్యంగా గమనించింది, వారి జీవన శైలిలో స్వచ్ఛతపై ప్రజల్లో ఉన్న అవగాహన అమోఘమన్నారు. అక్కడి ప్రజలు సైతం ప్లాస్టిక్ బిన్ లో ప్లాస్టిక్, పేపర్ బిన్ లో పేపర్ ఇలా వాటికి కేటాయించి బిన్లలో వాటినే వేస్తున్నారని తెలిపారు. అలాగే మన రాష్ట్రంలో కూడా రోడ్లపై, బహిరంగ ప్రదేశాల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తను వేయకుండా ఎవరికి వారు స్వీయ నియంత్రణ పాటించాలని కోరారు. మనం తీసుకునే ప్రక్రియ ఏదైనా టార్గెటెడ్ గా ఉంటే ఫలితాలు కూడా త్వరగా వస్తాయని అందులో విద్యార్థులు,మహిళలు, ఉద్యోగులు వారికి తగిన కంటెంట్ ప్రణాళిక బద్ధంగా తయారు చేసి ఇస్తే ఈ కార్యక్రమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లే అవకాశం ఉందని తెలిపారు. మహిళలకు మరింత చేయుతనిస్తూ వారికి అవగాహన కల్పిస్తే ఉత్తమ ఫలితాలు సాధించగలమన్నారు. విదేశాల్లో పిల్లలకి చిన్నప్పటి నుంచే ఎడ్యుకేషన్ లో స్వచ్ఛత పైన పాఠ్యాంశాలు ఉన్నాయని అలాగే రాష్ట్రం లో కూడా మునిసిపల్ శాఖ మంత్రి నారాయణ గారు అలాగే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ గారు కూడా చిన్నారుల పాఠ్య పుస్తకాలలో స్వచ్ఛత గురించి పొందు పరచినట్లయితే విద్యార్థులకు చిన్నతనం నుండే స్వచ్ఛతపై బాధ్యత పెరుగుతుందని పట్టాభి రామ్ అన్నారు.ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ ఐఏఎస్ మాట్లాడుతూ విదేశాల్లో స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇస్తారన్నారు. మన దేశంలో కూడా శాశ్వతంగా స్వచ్ఛతకు ప్రాధాన్యత ఇవ్వడంలో ప్రజలు తమ కల్చర్ లో భాగంగా చేసుకోవాలని సూచించారు. ఇందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని కోరారు. స్వచ్ఛ సర్వేక్షణ్ లో మన రాష్ట్రం గతేడాది 6 స్థానం లో ఉందని, ఈ ఏడాది మన రాష్ట్రం ర్యాంక్ మరింత మెరుగుపరుచుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

# వేసవి సెలవుల్లో తక్కువ సమయంలోవెంకన్న దర్శనమ్ !

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న రెండున్నర నెలలు దేశవ్యాప్తంగా వేసవిసెలవులతో కలియుగవైకుంఠం తిరుమల జనస ంద్రంగా మారుతోంది. ఇప్పటికే ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య లక్షమందివరకు చేరింది. కొండపైకి వచ్చిన భక్తులందరికీ వసతి కల్పించడం కొంత కష్టంగా మారడంతో సకాలంలో ఆ దేవుని దర్శనం చేయిస్తే చాలనేది వేలాదిమంది సామాన్యభక్తుల ఆశలు. ఇప్పుడు ఇదే అభిప్రాయంతో టిటిడి పాలకమండలి ఛైర్మన్ బిఆర్‌నాయుడు, టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ప్రణాళికా బద్ధంగా అడుగులేస్తున్నారు. ఇందులో భాగంగానే మేనెల 1వతేదీ నుండి జులై 15వరకు పూర్తిగా సిఫార్సులేఖలు రద్దుచేసి అన్ని సేవలు, విఐపి బ్రేక్ దర్శనాలు రద్దుచేస్తూ సంచలనమైన నిర్ణయం తీసుకున్నారు. ఈ నిర్ణయంతో సామాన్యభక్తులు కూడా రెట్టింపు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రజాప్రతినిధులు, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, చివరకు టిటిడి పాలకమండలి సభ్యులు కూడా నోరుమెదపలేని పరిస్థితి ఎదురైంది. కేవలం ప్రోటోకాల్ పరిధిలోని విఐపిలు స్వయంగా వస్తేనే దేవుని దర్శనభాగ్యం కలుగుతుంది. వేసవిసెలవులతో తిరుమలకు వస్తున్న భక్తుల రద్దీకి తగ్గట్లు 20గంటల సమయం దర్శనానికి నిరీక్షణ తప్పడంలేదు. ఈ సమయాన్ని కుదించాలని టిటిడి యంత్రాంగం పనిచేస్తోంది. వేసవిసెలవులు ముగిసేవరకు సామాన్యభక్తులు వీలైనంత వరకు తక్కువ సమయంలో దర్శించుకునే వెసలుబాటు కల్పించనున్నారు. ఇందుకోసం విఐపి బ్రేక్ దర్శనాల సమయాన్ని ఉదయం 6గంటలకే మొదలుపెట్టాలని నిర్ణయించారు. లక్షమంది భక్తులు వస్తేనే కిలోమీటర్లు దూరం వ్యాపించిన వెలుపల క్యూలైన్లలోనేగాక వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లలోనూ గంటల తరబడి వేచివుండాల్సిన పరిస్థితి ఉంది. టిటిడిలో సమర్థవంతమైన అధికారులు ఇఒ జె. శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆలయ అధికారులతో కలసి వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్ కంపార్టుమెంట్లను, క్యూలైన్లను ఎలా నిర్వహించాలని సమీక్షలు చేశారు. ఉచిత సర్వదర్శనమ్ టైమ్‌స్లాట్ టోకెన్లు పొందిన సమయం, కంపార్టుమెంట్లలోకి ప్రవేశించిన సమయం, ఎన్ని గంటలు నిరీక్షిస్తున్నారనే అంశాలపై అధ్యయనం చేశారు. కంపార్టుమెంట్లలో భక్తులు ఉంటున్నా నిరీక్షణ తప్పకపోవడం, 60వేలమంది భక్తులు దాటితే ఇక క్యూలైన్లు చాంతాండంత దూరం వ్యాపిస్తుండటం కూడా అధికారులను ఆలోచన చేస్తోంది. గంటలతరబడి దర్శనానికి వేచివుండాల్సిన అవసరం ఎందుకనేది ఇప్పుడు గుర్తించారు. అందుకోసమే దర్శన సమయానికి తిరుమలకు రావాలని, క్యూలైన్లలోకి ప్రవేశించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రతి భక్తుడిలో దేవుని దర్శనానంతరం తిరుగుప్రయాణంలో సంతోషం చూడాలనేది ఇప్పుడు అదికారుల మదిలో ఉన్న ఆలోచన.

# ప్రధాని పర్యటన సందర్భంగా ముమ్మరంగా కొనసాగుతున్న ఏర్పాట్లు

**సచివాలయం,ఏప్రిల్ 28,ప్రభాతవార్త :** దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఏపి రాజధాని అమరావతికి మే 2వ తేదిన రానున్నారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర పరిధిలోని రైతులందరూ రావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం విలేకరులకు ప్రకటన విడుదల చేశారు.రాష్ట్ర రాజధాని అమరావతి అభివృద్ధి పనులను శంకుస్థాపన చేసేందుకు ప్రధాని రావడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.గత ఐదేళ్ళుగా రాజధానిలో అభివృద్ధి కుంటుపడిన విషయం అందరికి విధితమే.ఈ నేపద్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత సుమారు రాజధానిపరిధిలో లక్ష కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు రాష్ట్ర ప్రభుత్వం సిఆర్డీఏతో కలసి శ్రీకారం చుట్టుకుంది దీనికి సంబందించి దేశప్రధాని శంకుస్థాపన చేయడంతో పాటు రాష్ట్రాభివృద్ధి సాంకేతిక పరిజ్ఞానం గ్రామీణాభివృద్ధి సంబంధించి చేపట్టబోయే అభివృద్ధి పనులను స్వయంగా వివరించనున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.దేశంలో ఎక్కడా లేనంతగా అమరావతిని అభివృద్ధి చేసేందుకు తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని ఈ కార్యక్రమానికి దేశ ప్రధాని సహకారం ఇస్తానని పలుమార్లు చెప్పటం స్వాగతిస్తున్నామన్నారు.ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర ఏర్పాట్లు చేయనుందని 5లక్షల మంది ప్రజలు సభకు విచ్చేందుకు అధికార యంత్రాంగం ఏర్పాటు చేస్తుందన్నారు.

# మహిళలను ఆర్థిక స్వావలంబన దిశగా పయనింపజేయటమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే

**శ్రీకాళహస్తి,ఏప్రిల్ 28 ప్రభాతవార్త** సమాజంలో మహిళలను ఆర్థిక స్వాలంబన దిశగా పయనింపజేయటమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు.సోమవారం శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయంలో కుట్టుమిషన్ ఉచిత శిక్షణ కార్యక్రమాలకు ఆయన శ్రీకారం చుట్టారు.ఈ సందర్భంగా పట్టణంలోని మహిళల నుద్దేశించి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ఆది నుంచి మహిళా ఆర్థిక స్వాలంబన కోసం కృషి చేస్తుందన్నారు. 1999 మొదటి సారి ధ్వాక్రా మహిళా సంఘాలకు మొదటి మంత్రిగా తన తండ్రి గోపాలకృష్ణారెడ్డి వ్యవహరించారన్నారు. మహిళా సాధికారికత,ధ్వాక్రా సంఘాల కార్యక్రమాలకు ఇక్కడ భవనం నిర్మాణానికి స్థలం కేటాయిస్తే దానిని కూడా గత ప్రభుత్వ హాయంలో స్వాహ్ చేసారన్నారు.అయితే ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు మహిళా సాధికారిత కోసం నిత్యం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించి ఆమలు చేస్తున్నారన్నారు. మహిళా అభ్యున్నతే ఇంటికి అందం: ఏ ఇంటిలో మహిళ ఆర్థికంగా ఎదుగుతుందో అక్కడ మంచి వాతావరణం ఉంటుందని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి వివరించారు. చంద్రబాబునాయుడు ఒక మంచి ఆలోచనలతో 'ఉమెన్ ఎంపవర్‌మెంట్' ఏర్పాటు చేసి మహిళలను బ్రహ్మాండంగా ఆర్థికంగా ఎదగటానికి కృషి చేస్తున్నారన్నారు.

ఈ అవకాశాలను మహిళలు సద్దినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. టైలరింగ్‌లో శిక్షణ పొందితే ఇంటిలోనే ఉంటూ సంసారాన్ని సాదించుకోవచ్చు.అలాగే పిల్లలను ప్రయోజకులు చేయవచ్చు.ఇక శిక్షణ పొందిన వారికి 'కుట్టుమిషన్లు' ఇస్తామన్నారు. మన పని మనం చేసుకుంటూ మన కాళ్ళ మీద నలుగురు నాలుగు రూకలు సంపాదించుకుంటే అంతకన్నా మించిన సంపాదన మరొకటి ఉండదని సుధీర్‌రెడ్డి అన్నారు.శ్రీకాళహస్తిలో ఇప్పటికే ప్రభుత్వం 600 కుట్టుమిషన్లు అందించామని ఎంత మంది శిక్షణ పొందితే అంతమంది మహిళలకు అవకాశం కల్పిస్తామన్నారు. అంతేకాక ధ్వాక్రా సంఘాల మహిళల అవసరం ఎంతైతే అంత రుణం ఇవ్వటానికి ప్రభుత్వం పరిశీలిస్తుందన్నారు.

# పెంచలకోన దేవస్థానం బ్రహ్మోత్సవాల సేవా కమిటీ ఏర్పాటు

**రాపూరు(నెల్లూరు), ఏప్రిల్ 28, ప్రభాతవార్త** ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానం బ్రహ్మోత్సవాల సేవా కమిటీని నియమిస్తూ సోమవారం రాష్ట దేవాదాయ శాఖ కమీషనర్ కె. రామచంద్ర మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. దేవస్థానంకు రెగ్యులర్ కమిటీ లేకపోవడంతో మే నేల 8 నుండి 14వ తేది వరకు స్వామి వారి బ్రహ్మోత్సవాలు జరగనుండటంతో ఈ సేవా కమిటీని 14 మందితో నియమించారు. ఇందులో చెన్ను తిరిపాల్ రెడ్డి, రంగినేని వెంకటరమణయ్య, పీర్ల సోమయ్య, బొట్టా హాజరత్ నాయుడు,తోట క్రిష్ణయ్య, శ్రీశైలం భార్గవ రామ్, కిన్నెర నరసింహా రావు, పెమ్మసాని సుగుణమ్మ, మోమిడి నరసింహులు, బోగులు బాస్కర రెడ్డి, బోతల శివ నాగేశ్వర రావు, దాసరి బాస్కర నాయుడు, యం.నవక్రిష్ణ చౌదరి, ఈతముక్కల యోగేశ్వర రావు వున్నారు. వీరిలో కమిటీకి చెన్ను తిరిపాల్ రెడ్డి ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు.

# మే 9న 'జగదేక వీరుడు అతిలోక సుందర్ని' రీరిలీజ్

మెగాస్టార్ చిరంజీవి శ్రీదేవి జంటగా నటించిన జగదేక వీరుడు అతిలోక సుందరి 1990 మే9న విడుదలైన బాక్సాఫీస్ వద్ద అఖండ విజయాన్ని అందుకుంది. వైజయంతీ మూవీస్ అశ్వనీదత్ నిర్మాణంలో దర్శకేంద్రుడు రాఘవేంద్ర రావు దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఎవర్‌గ్రీన్ క్లాసిక్.

మే 9వ తేదీతో ఈ సినిమా విడుదలై 35 ఏళ్లు అవుతున్నాయి. ఈ సందర్భంగా ఈ సినిమాని మే 9వ గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. 35 ఏళ్ల క్రితం మే9న విడుదలై సంచలన విజయం సాధించిన ఈ చిత్రాన్ని మళ్లీ అదే మే9న రీ రిలీజ్ చేయడం విశేషం. 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడం మరో హైలెట్.

తెలుగు సినిమా చరిత్రలోనే ఎవర్‌గ్రీన్ క్లాసిక్, మైల్ స్టోన్ బ్లాక్‌బస్టర్ చిత్రం 'జగదేక వీరుడు అతిలోక సుందర్ని చిరు, శ్రీదేవిల నటన, రాఘవేంద్రరావు



దర్శకత్వ ప్రతిభ, నిర్మాత అశ్వనీదత్ విజన్, మేస్ట్రో ఇళయరాజా సంగీతం సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లాయి.

నిర్మాత అశ్వనీదత్ సినిమాపై ఉన్న ప్యాషన్‌తో అప్పటివరకూ ఎవరూ ఖర్చు చేయలేనంత భారీ బడ్జెట్‌తో తీసిన ఈ సినిమా ప్రేక్షకులు గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ హిస్టారికల్ సక్సెస్ సాధించింది. ఇప్పుడు రీరిలీజ్ లో 2డీతో పాటు, 3డీలోనూ ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడంతో ప్రేక్షకుల్లో అంచనాలు మరోస్థాయికి చేరుకున్నాయి. జగదేకవీరుడు అతిలోక సుందరిని అప్పట్లోనే విజువల్ వండర్‌గా తీశారు. త్రీడీ వెర్షన్ ఇప్పటి ఆడియన్స్‌కి వెరీ న్యూ ఎక్స్ పీరియన్స్ ఇవ్వబోతోంది.

# హిట్ 3 ప్రీరిలీజ్ ఈవెంట్

నేచురల్ స్టార్ నాని హైలీ యాంటిసిపేటెడ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్ హిట్ : ది 3 కేస్. శ్రీనిధి శెట్టి హీరోయిన్‌గా నటించింది. డాక్టర్ శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని వాల్ పోస్టర్ సినిమా, నాని యూనాని మస్ ప్రొడక్షన్స్ బ్యానర్స్ పై ప్రశాంతి తిపిర్నేని నిర్మించారు. ఈ చిత్రం, టీజర్, ట్రైలర్ పాటలతో విడుద లకు ముందే దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. హిట్ థర్డ్ కేసు మూవీ మే 1న పాన్ ఇండియాగా విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. దర్శక ధీరుడు ఎస్ఎస్ రాజమోళి చీఫ్ గెస్ట్‌గా హాజరైన ఈ ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్‌గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్‌లో దర్శక ధీరుడు ఎస్ఎస్



రాజమోళి మాట్లాడుతూ, నాని చాలా బాగా మాట్లాడి చాలా ఎమోషనల్ చేసేసాడు. మొన్న హిట్ త్రీ ఇంటర్వ్యూ చూస్తున్నాను. సినిమాకి సంబంధించి ఏదైనా విషయం బయటికి లీక్ అయినప్పుడు చాలా కోపం వస్తుంది. కానీ శైలేస్ చాలా కూల్‌గా సెటిల్‌గా మాట్లాడిన విధానం నాకు చాలా ఆకట్టుకుంది. నాని ఏ సినిమా చేసిన హిట్ అని తెలుస్తుంది. తన్నుంచి ఇంకా ఎక్కువ ఎక్స్పెక్ట్ చేస్తున్నా. నాని ఇంకా ముందుకు వెళ్లాలని కోరుకుంటు న్నాను. ఈ సినిమా టీజర్ ట్రైలర్ సాంగ్స్ అన్నీ కూడా ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవుతుందని వైబ్‌ని క్రియేట్ చేస్తున్నాయి. మే1 ఓన్లీ ఇన్ థియేటర్స్. ఆప్ కీ బార్ అర్జున్ సర్కస్. థాంక్యూ వెరీ మచ్ అన్నారు.

నేచురల్ స్టార్ నాని మాట్లాడుతూ, మీ అందరి ఎనర్జీ మాకు చాలా జోష్ ని ఇచ్చింది. రాజమౌళితో నాకు ఒక సెంటిమెంట్ ఉండేది. మేము ప్రతి కొత్త సినిమాని ప్రసాద్ ఐమాక్స్‌లో చూసేవాళ్ళం. సినిమా రిజల్ట్, సినిమా ఎలా ఉందని ఆయన అడిగే తెలుసుకునేవాడిని, కానీ ఇప్పుడు అటువైపు వెళ్లటం లేదు. మే1న ఆయనకి ఏ పనులు ఉన్నా సరే.. ఒకవేళ ఆయనకి ట్రావెల్ ఉంటే ఆయన పాస్ పోర్ట్ నేను లాగేసుకుంటా మీరు సినిమా చూసి మళ్లీ ఆ ఎనర్జీ ఇవ్వాలని కోరుకుంటున్నాను. తప్పకుండా ఈ సినిమాని ఆయన ఎంజాయ్ చేస్తారని నమ్మకం నాకుంది. విశ్వక్సేన్, శేష్ హిట్ వెర్స్‌కి పిల్లర్స్. వాళ్లు బిల్డ్ చేసినది నెక్స్ట్ లెవెల్‌కి తీసుకువెళ్తున్నాం. ఈ ఫంక్షన్‌కి వాళ్ళు కూడా రావడం ఒక ఫ్యామిలీ ఫంక్షన్ అన్న ఫీలింగ్ ఇచ్చింది.శైలేష్ స్టైంత్ నాకు తెలుసు. తనలో ఉన్న స్ట్రెంత్‌ని తను ఇంకా పూర్తిగా ఎక్స్లోర్ చేశాడని నేను అనుకోవట్లేదు. తన స్ట్రెంత్ తాలూక ట్రైలర్‌ని మే1న చూడబోతున్నారు. సినిమా మీద ఉన్న ప్రేమని మరొకసారి చూపించబోతున్నాం.ఒక ఒక కమర్షియల్ మాస్, థ్రిల్లర్ ఫిలిం కలిస్తే ఎలా ఉంటుందో హిట్3 లో చూస్తారు. మనందరం థియేటర్స్ లో కలిసి చాలా ఎంజాయ్ చేయాలి. థాంక్యూ సో మచ్ అన్నారు.

హీరో అడివి శేషు మాట్లాడుతూ.. ఫ్యామిలీ ఫంక్షన్ కి వచ్చినట్లుగా ఉంది. నాని బ్రో గూఢచారి ట్రైలర్ లాంచ్ చేశారు. అప్పుడే సినిమా చేస్తానని అన్నారు. ఆయన నన్ను ఒక బ్రదర్ లాగా సపోర్ట్ చేశారు. నాని వలనే రెండు ఫ్రాంచైజీలున్న హీరోని అయ్యాను. హిట్ త్రీ లాస్ట్ 30 మినిట్స్ చూసాను. మామూలుగా ఉండదు. క్రేజీగా ఉంది తెలియని సర్ప్రైజ్ లో చాలా ఉన్నాయి. సినిమా బాగుంటే పబ్లిక్ సపోర్ట్ చేయడానికి రెడీగా ఉన్నారు. మే ఫస్ట్ కోసం ఈగర్‌గా వెయిట్ చేస్తున్నాను అన్నారు. హీరో విశ్వక్సేన్ మాట్లాడుతూ, హిట్ నాది, శేష్‌ది, నాని అన్నది, హిట్ మాది, మన అందరిదీ. ఇదే స్టేజ్ మీద నాని అన్న పలక్ నామ దాస్ ఫంక్షన్‌కి వచ్చినప్పుడు నేను హీరోగా హిట్ అనౌన్స్ చేశారు. ఇదే వేదిక మీద హిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్ కి రాజమోళి గారు చీఫ్ గెస్ట్‌గా వచ్చారు. హిట్ నుంచి మరెన్నో సినిమాలు వస్తాయి. నాని అన్న యాక్టర్‌గా హ్యాట్రిక్ కొట్టారు. నిర్మాతగా హ్యాట్రి కొట్టారు. ప్రశాంతి వన్ ఆఫ్ మై ఫేవరెట్ ప్రొడ్యూసర్. మే 1న ఈ సినిమా చాలా వైలెంట్ గా ఉండబోతుంది. హిట్ 3 వెరీ బిగ్ బ్లాక్ బస్టర్ కావాలని కోరుకుంటున్నాను. టీమ్ అందరికీ ఆల్ ద వెరీ బెస్ట్ అన్నారు.

డైరెక్టర్ శైలేష్ కొలను మాట్లాడుతూ,ముందుగా పెహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతి కలగాలని కోరుకుంటున్నాను.నా విజన్ ని నమ్మి ఈ సినిమాలో పార్ట్ అయిన నటీనటులకు సాంకేతిక నిపుణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నాని గారు అంటే నాకు చాలా ఇష్టం. సినిమా మీద ఆయనకున్న పాషన్ అద్భుతం. నాని గారు పక్కన ఉంటే చాలా ఇన్స్పైరింగ్ గా ఉంటుంది. నన్ను ఇంత బలంగా నమ్మిన నానికి థాంక్యూ. మే ఒకటి నా సినిమా రిలీజ్ అవుతుంది. ఇది చాలా హానెస్ట్ ఫిలిం. వైలెంట్ గా ఉంటుంది. సినిమాని థియేటర్స్‌లో ఎంజాయ్ చేయండి అన్నారు. హీరోయిన్ శ్రీనిధి శెట్టి మాట్లాడుతూ,తెలుగులో ఇది నా ఫస్ట్ సినిమా. నానికి థాంక్యూ. డైరెక్టర్ శైలేష్ చాలా సపోర్ట్ చేశారు. తెలుగులో డబ్బింగ్ చెప్పడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ ప్రతి విషయంలో చాలా కేర్ తీసుకున్నారు. ఆయనతో కలిసి నటించడం వండర్ఫుల్ ఎక్స్పీరియన్స్. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. రాజమోళిని కలవడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. కేజీఎఫ్ ఆడియో ఫంక్షన్ కి రాజమౌళి చీఫ్ గెస్ట్ గా వచ్చారు. మళ్లీ ఇప్పుడు హిట్ 3 రావడం చాలా ఆనందంగా ఉంది. ఈ సినిమా కూడా కేజిఎఫ్ లా అద్భుతమైన విజయం సాధిస్తుందని నమ్మకం ఉంది. అందరూ థియేటర్స్‌కి వచ్చి ఎంజాయ్ చేయండి అన్నారు.

# 'ముత్తయ్య' ట్రైలర్ రిలీజ్

క. సుధాకర్‌రెడ్డి, అరుణ్‌రాజ్, పూర్ణచంద్ర, మౌనికా బొమ్మ ప్రధాన పాత్రల్లో నటించిన అవార్డ్ విన్నింగ్ మూవీ 'ముత్తయ్య'. ఈ చిత్రాన్ని దర్శకుడు భాస్కర్ మౌర్య రూపొందించారు. హైలైఫ్ ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్, ఫిక్షనరీ ఎంటర్టైన్మెంట్ ఎల్‌ఎల్పి బ్యానర్లపై వంశీ కారు మంచి, వృందా ప్రసాద్ సంయుక్తంగా నిర్మించారు.



దివాకర్‌మణి ఈ చిత్రానికి సినిమాటోగ్రాఫర్, సహ నిర్మాతగా కూడా వ్యవహరించారు. హేమంత్ కుమార్ సిఆర్ అసోసియేట్ ప్రొడ్యూసర్‌గా ఉన్నారు. మే 1వ తేదీ నుంచి 'ముత్తయ్య' సినిమా ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్‌కు వస్తోంది.

ఈ రోజు స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమోళి, ప్రొడ్యూసర్ శోభు యార్లగడ్డ చేతుల మీదుగా 'ముత్తయ్య' సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ముత్తయ్య మూవీ ట్రైలర్ తన మనసును కదిలించిందని ఈ సందర్భంగా రాజమౌళి అభినందించారు. మూవీ టీమ్‌కు ఆయన తన బెస్ట్ విషెస్ అందించారు.

'ముత్తయ్య' ట్రైలర్ ఎలా ఉందో చూస్తే నటుడు కావాలనేది 60 ఏళ్ల ముత్తయ్య కల. తమ ఊరైన చెన్నూరుకు ఏ సినిమా షూటింగ్ వాళ్లు వచ్చినా తనకో క్యారెక్టర్ ఇమ్మని అడుగుతుంటాడు. సోషల్ మీడియా రీల్స్, షార్ట్స్ చేస్తాడు. నాటకాల్లో బాగా డైలాగ్స్ చెప్పే ముత్తయ్యకు మంచి నటన ప్రతిభ ఉంటుంది. కానీ సినిమా నటుడు కావాలంటే అంత సులువు కాదు. అతని కల నెరవేర్చుకునేందుకు కుటుంబ ఆర్థిక పరిస్థితులు సహకరించవు. స్నేహితులు, కుటుంబ సభ్యుల నుంచి ప్రోత్సాహం అందదు. ఇలాంటి పరిస్థితులన్నీ తట్టుకుని ముత్తయ్య నటుడు కాగలిగాడా, ఏదో ఒక రోజు ఊరి ప్రజలకు తను నటించిన సినిమా పెద్ద తెరపై చూపించాలనే కలను ఎలా నెరవేర్చుకున్నాడు అనేది ట్రైలర్‌లో హార్ట్ టచింగ్‌గా చూపించారు. కలను వెంటనే నెరవేర్చుకోవాలి, లేదంటే అప్పుడే చంపేసుకోవాలి, కానీ వెంటపెట్టుకుని తిరగకూడదు అంటూ ముత్తయ్య చెప్పే డైలాగ్ అతని క్యారెక్టర్ పడే మానసిక సంఘర్షణను చూపిస్తుంది.




# 'సూర్యాపేట్ జంక్షన్' మూవీ సక్సెస్ మీట్

ఈశ్వర్, నైనా సర్వర్ జంటగా యోగాలక్ష్మి ఆర్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్ శ్రీనివాసరావు నిర్మాణంలో, రాజేష్ నాదెండ్ల దర్శకత్వంలో తెరకెక్కిన సూర్యాపేట్ జంక్షన్ మూవీ ఈ నెల 25న థియేటర్లలో విడుదలై హిట్ టాక్ తెచ్చుకుంది. ఈ విజయాన్ని పురస్కరించుకుని చిత్ర బృందం హైదరాబాద్‌లో ఘనంగా సక్సెస్ మీట్‌ను నిర్వహించింది.



ఈ సందర్భంగా హీరో ఈశ్వర్ మాట్లాడుతూ, 'సూర్యాపేట్ జంక్షన్' పై మీరు చూపించిన ప్రేమ, ఆదరణ మా హృదయాలను హత్తుకుంది. ప్రేక్షకుల స్పందన చూస్తుంటే సంతోషంగా ఉంది. పూర్తిగా పాజిటివ్ టాక్ ఉంది. నిన్నటి కంటే ఈ రోజు కలెక్షన్స్ పెరిగినందుకు ఆనందంగా ఉంది. మౌత్ టాక్ కూడా ప్రేక్షకులను థియేటర్‌కు వెళ్లేలా చేస్తుంది. మా చిత్ర యూనిట్ ఈ విజయాన్ని సెలబ్రేట్ చేసుకుంటున్నాం. మీ ఆశీర్వాదాలకు, సపోర్ట్‌కు ధన్యవాదాలు, అన్నారు. హీరోయిన్ నైనా సర్వర్ మాట్లాడుతూ, ప్రేక్షకులు సూర్యాపేట్ జంక్షన్ సినిమాను ఇంతగా ఆదరించడంలో మాకు ఎంతో ప్రోత్సాహం లభించింది. సినిమా సూపర్ హిట్ టాక్ చేసిన ప్రేక్షకులకు మనస్ఫూర్తిగా ధన్యవాదాల్లు, అని చెప్పారు. దర్శకుడు రాజేష్ నాదెండ్ల మాట్లాడుతూ, "మా సినిమా ద్వారా చెప్పాలనుకున్న సందేశాన్ని ప్రేక్షకులు అందరికీ చేరవేయడం చాలా ఆనందంగా ఉంది. మా ప్రయత్నాన్ని ఆదరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞుతల్లు, అన్నారు.నిర్మాతలు అనీల్ కుమార్ కాట్రగడ్డ, ఎన్. శ్రీనివాసరావులు మాట్లాడుతూ, "సినిమాను విజయవంతం చేసిన ప్రేక్షకులు, మీడియా, మా టీమ్‌కి మా హృదయపూర్వక ధన్యవాదాలు, అని పేర్కొన్నారు. చిత్ర యూనిట్ మొత్తం సినిమా విజయం పట్ల హర్షం వ్యక్తం చేసింది.

## పూరి జగన్నాథ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌లో శాండల్‌వుడ్ డైనమో

# విజయ్ కుమార్

డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి నటిస్తున్న తన అత్యంత ప్రతిష్టాత్మక పాన్‌ఇండియా ప్రాజెక్ట్ తో ఇండియన్ సినిమాని మరోసారి షేక్ చేయడానికి సిద్ధంగా వున్నారు. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, చార్మీకౌర్ నిర్మిస్తున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌లో టబు కీలక పాత్ర పోషించనుంది.

ఎక్సయిట్మెంట్‌ని మరింత పెంచుతూ, శాండల్‌వుడ్ డైనమో విజయ్ కుమార్ ఈ చిత్రంలో పవర్ ఫుల్‌పాత్రని పోషించడానికి ప్రాజెక్ట్‌లోకి వచ్చారు. మాగ్నెటిక్ స్క్రీన్ ప్రెజెన్స్, హైఆక్టేన్ పెర్ఫార్మెన్స్‌లతో అదరగొట్టే విజయ్ కుమార్ బ్లాక్ బస్టర్ వీరసింహారెడ్డి తర్వాత చేస్తున్న రెండో తెలుగు సినిమా ఇది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతి నెవర్ బిఫోర్ క్యారెక్టర్ కనిపించబోతున్నారు. విజయ్ సేతుపతి అవుట్ స్టాండింగ్ పెర్ఫార్మెన్స్, డిఫరెంట్ అవతార్‌లో చూడబోతున్నారు ఆడియన్స్. ఈ ప్రాజెక్ట్‌తో తెలుగు సినిమాకి స్ట్రాంగ్ కం బ్యాక్ ఇస్తున్నట్టు కథలో చాలా కీలకమైన పాత్రను పోషిస్తున్నారు. ఇప్పుడు, విజయ్ కుమార్ ప్రాజెక్ట్‌లోకి రావడంతో ఎక్సయిట్మెంట్ మరింతగా పెరిగింది. ఈ హైలీ యాంటిసిపేటెడ్ సినిమా కోసం పూరి జగన్నాథ్ పవర్ ఫుల్ కథ ని రాశారు. ఈ చిత్రం తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం హిందీ భాషలలో విడుదల కానుంది. ఈ చిత్రం రెగ్యులర్ షూటింగ్ జూన్ నుంచి ప్రారంభమవుతుంది.



# 'శార్వా 38' క్రూషియల్ రోల్‌లో డింపుల్ హాయతి

చార్మింగ్ స్టార్ శర్వా తన మేడిన్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ 38ని ప్రారంభించడానికి సిద్ధంగా వున్నారు. ఈ చిత్రానికి విజనరీ డైరెక్టర్ సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ కొలాబరేషన్ శర్వా, దర్శకుడు సంపత్ నంది ఇద్దరికీ ఒక ముఖ్యమైన మైల్ స్టోన్ ని చూస్తోంది. ఈ గ్రిప్పింగ్, హై వోల్టేజ్ యాక్షన్ డ్రామాను శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ నిర్మిస్తారు. లక్ష్మి రాధామోహన్ సమర్పిస్తారు. ఈ చిత్రం హైబడ్జెట్, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో ప్రతిష్టాత్మకంగా నిర్మించబడుతుంది. ప్రీప్రొడక్షన్ విషయంలో కూడా టీం చాలా జాగ్రత్తలు తీసుకుంది.

ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్‌ని హీరోయిన్‌గా అనౌన్స్ చేసిన తర్వాత, మేకర్స్ ఇప్పుడు క్రూషియాల్ పాత్ర కోసం డింపుల్ హయాతిని ఎంపిక చేశారు, ఇది ప్రాజెక్ట్‌కు మరింత స్టార్ పవర్‌ని యాడ్ చేసింది. కథలో ఇంపాక్ట్ ఫుల్ క్రూషియాల్‌ని డింపుల్ పోషించనుంది. ఈ పవర్ ఫుల్ పాత్రకు ప్రాణం పోసేందుకు డింపుల్ పర్ఫెక్ట్ చాయిస్.అనుపమ, డింపుల్ ఇద్దరూ ఇంపాక్ట్ ఫుల్ రోల్స్ పోషిస్తున్నారు. అనుపమ పోస్టర్ ఒక బోల్డ్ ట్రాన్స్ ఫర్మేషన్ చూస్తోంది. డింపుల్ పాత్ర కూడా ఇంటెన్స్ ఎనర్జీ వుంది. ఆమె ముఖం కనిపించకపోయినా, మెడ, ముక్కు, చెవులు, చేతులు, వేళ్లపై బంగారు ఆభరణాలతో వుండటం ఆసక్తికరంగా వుంది. 1960లో ఉత్తర తెలంగాణ మహారాష్ట్ర సరిహద్దులో సెట్ చేయబడిన శార్వా 38 ప్రేక్షకులను మరపురాని అనుభూతిని అందించబోతోంది. ఈ చిత్రం హైస్టేక్స్ పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది.



# 'టిఎస్ఆర్ మూవీ మేకర్స్' ప్రొడక్షన్ నెంబర్ 3: మొదటి షెడ్యూల్ ప్రారంభం

టిఎస్ఆర్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నిర్మితమవుతున్న ప్రొడక్షన్ నెంబర్3, ప్రేమ, కుటుంబ బంధాలను అద్భుతంగా ఆవిష్కరించే ఒక హృదయ స్పర్శ చిత్రంగా రూపొందుతోంది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత తిరుపతి శ్రీనివాసరావు నిర్మిస్తుండగా, దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. హరికృష్ణ హీరోగా, భవ్యశ్రీ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ చిత్రం, ప్రేక్షకులకు భావోద్వేగపు అనుభవాన్ని అందించనుంది. ఈ చిత్రం ప్రేమ, త్యాగం, కుటుంబ విలువల చుట్టూ తిరిగే కథాంశంతో రూపొందుతోంది. హరికృష్ణ భవ్యశ్రీ మధ్య సహజమైన కెమిస్ట్రీ, కథలోని భావోద్వేగాలను మరింత లోతుగా చూపిస్తుందని భావిస్తున్నారు. విపిన్ వి రాజ్ సినిమాటోగ్రఫీ దృశ్యాలు, గౌతమ్ రవిరామ్ సంగీతం, విజయ్ కందుకూరి సంభాషణలు పాత్రల భావాలను సహజంగా ఆవిష్కరించేలా ఉంటాయట.



ఈ సినిమా కేవలం ప్రేమకథ మాత్రమే కాక, కుటుంబ సభ్యుల మధ్య సంబంధాలు, వారి సవాళ్లు, విజయాలను కూడా హృదయానికి హత్తుకునేలా చిత్రీకరించబడుతుంది. దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి కథనంలో సమతుల్యతను పాటిస్తూ, ప్రేమ కుటుంబ జోనర్‌లను సమర్థవంతంగా మేళవించారు.

దర్శకుడు ఆదినారాయణ పినిశెట్టి మాట్లాడుతూ టిఎస్ఆర్ మూవీ మేకర్స్ సంస్థ ఈ చిత్రం ద్వారా తెలుగు సినిమా ప్రేమికులకు మరో విజయవంతమైన చిత్రాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. ఈ సినిమా కచ్చితంగా అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని అంటున్నారు. గతంలో ఎన్నడూ చూడని ఒక వైవిధ్యమైన ప్రేమ కథని చూపించబోతున్నారు.గతంలో ఈ బ్యానర్‌లో తికమక తాండ, కొబలి వంటి వైవిధ్యమైన సినిమాలు వచ్చాయి. ఎంతగానో ఆకట్టుకున్నాయి. కొబలి సినిమా డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో బాగా ట్రెండ్ అయ్యింది. అలాంటిది ఈ బ్యానర్‌లో ఇప్పుడు మరో అదిరిపోయే సినిమాగా ఈ సినిమా తెరకెక్కుతుంది అన్నారు. ప్రొడ్యూసర్ తిరుపతి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ సినిమా కంటెంట్ బాగా నచ్చిందని ప్రొడ్యూసర్ అన్నారు. కొత్త జోనర్‌లో వైవిధ్యమైన లొకేషన్‌లలో ఈ సినిమాని తెరకెక్కించి ఆడియన్స్‌కి ఒక కొత్త అనుభూతి ఇస్తాం అని అన్నారు.

# సెలవుల్లో సరదాగా..

పిల్లలకు వేసవి సెలవులు వచ్చినట్లే. ఇక ఇంట్లో వాళ్ల సందడి అంతా ఇంకా కాదు. స్కూలుకు వెళ్లేప్పుడు పొద్దున్నే లేవడం, స్కూలుకు రెడీ అవడం. పుస్తకాల బ్యాగు, లంచ్‌బాక్స్‌లతో హడావుడిగా బయలుదేరడం. ఇక వీటన్నిటికి కొంత విరామం. కొంచెం లేటుగా లేవడం. పాలు తాగడమో, టిఫిన్ తినడమో అయ్యాక పెద్దపిల్లలయితే కామిక్స్, కథల పుస్తకాలు చదవడమో, లేదా టివి చూడటమో చేస్తుంటారు. ఇక చిన్నపిల్లలు పెన్సిళ్లు, పెన్నులు, కలర్ పెన్సిల్లు ఇమ్మంటారు. ఏ పేపరో తీసుకుని రంగులు వేయడం, బొమ్మలు గీసేవారయితే ఏదో ఒక బొమ్మ గీసుకోవడమో చేస్తుంటారు. ఇలాంటప్పుడు వారికి కలర్‌రోల్స్,



మ్యాట్స్ ఇస్తే వారికి నచ్చిన బొమ్మ వేయడం, రంగులు వేస్తూ వాటిని చూసి మురిసిపోతుంటారు. అలా చేయడం వల్ల వాళ్లలో ఉన్న సృజన వెలుగుచూస్తుంది. డ్రాయింగ్ పుస్తకాలే కాకుండా పిల్లల కోసం బొమ్మల ఆకాంలో ప్లెయిన్‌క్లాత్‌తో ఉండే దిండ్లుమార్కెట్‌లో దొరుకుతున్నాయి. అలాంటి వాటికి సరదాగా రంగులు వేస్తారు. బొమ్మలకు రంగులు నింపుతుంటే పిల్లలకు ఎంత ఉత్సాహమో. ఇదివరకయితే గోడలపై, గచ్చుపై రంగు పెన్సిళ్లతో గీసేవారు. ఇప్పుడు వారికి కావలసినవి షాపుల్లో బోలెడు రకాల్లో దొరుకుతున్నవి. అలాంటివి తెచ్చి ఇస్తే వాళ్లకు నచ్చినట్లుగా బొమ్మలు గీయడం, రంగులువేయటంలో మునిగిపోతారు. ఇలా వారి సరదా తీరుతుంది. అల్లరి తగ్గుతుంది. వారి సృజనాత్మకత పెరిగి చదువుల్లోను అదేవిధంగా రాణించే అవకాశముంటుంది. మరి మీ పిల్లలను ఈ విధంగా ప్రోత్సహిస్తారు కదూ!

**ఆధ్యాత్మికం**

# బంధుత్వం

ఇది కలియుగం. బంధువులను రా బంధువుల్లా చూస్తూ ఇళ్లలో ఉన్నా లేదనిపిస్తూ దాక్కో చూసేవాళ్లు ఎక్కువయ్యారు. కానీ, మనం బంధువులను ఎలా చూస్తున్నామో మనల్ని కూడా బంధువులు అలాగే భావిస్తారని గ్రహించాలి. మనిషి సంఘజీవి. ఒక్క రే బ్రత క డం జర గని పని. చుట్టాలు, బంధువులు, అతిథులు, పొరుగువాళ్లు, సహోద్యోగులు, పనివాళ్లతో సైతం కలిసిమెలిసి జీవించడంవల్ల ఆనందమైన జీవితం సొంతమవుతుంది. ఎప్పుడూ చిరచిరలాడుతూ ఎవరినీ లెక్కచేయకపోవటం అన్నది మనలోని అహాన్ని బహిర్గతపరిచి అందరూ వెలివేసినట్లు మనచుట్టూ మనమే గిరిగీసు కుని బ్రతకాల్సి వస్తుంది. దానివల్ల క్లిష్ట పరిస్థితుల్లో, అవసరమైన సమయా ల్లో మనం నష్టపోవటమేకాక, మన తరువాతి తరాలపైన కూడా ప్రభావం పడి సమాజంలో ఒంటరివాళ్లవుతారు. ఈ పరుగుల జీవితంలో ఎవరూ పనిగట్టుకుని మనల్ని వెతుక్కుంటూ రారు. ఎంతో అవసరమైతే తప్ప. అదేవిధంగా మనకు ఎప్పుడో ఒకప్పుడు ఎవరిమీదో ఆధారపడాల్సి రావచ్చు. రాకపోవచ్చు. అయినా, అవసరంలో చేయూతనివ్వటం మనిషిగా కర్తవ్యమని భావించాలి. ఎప్పుడూ అవతలి వాళ్లలో చెడుని, వారి బలహీనతని మాత్రమే లెక్కిస్తూ కూర్చుంటే మనలో కూడా ఎన్నో లోటుపాట్లు మనకే కనిపిస్తాయి. అందువల్ల మన అనుకున్న అమ్మ, నాన్న, తోబుట్టువుల్లో ఎన్ని తప్పులున్నా ఎలా అయితే ఓర్పుతో సహిస్తామో అదే విధంగా బంధువర్గాల్లో మంచిని గుర్తించి మరీ భరించలేని వ్యక్తిత్వం కలవారయితే సున్నితంగా నచ్చజెప్పడం ద్వారా వాళ్లు మన గురించీ వేరే వాళ్లకు తక్కువచేసి చెప్పకుండా ఉండేలా చేసు కోవచ్చు. మనిషి జీవితం వందేళ్లనుకుంటాము కానీ, అమాయకమైన బాల్యం, ప్రపంచాన్ని తెలుసుకునేలోపే మాయమయ్యే యవ్వనం, బాధ్యలతో సతమతమయ్యే నడివయసు, ఎన్నో అనారోగ్య సమస్యలతో ఉక్కిరిబిక్కిరిచేసే వార్ధక్యాలతో తిరిగి చూసేలోపే పుణ్యకాలం గడిపోతోంది. ఎన్ని అనుకున్నా ఎంత సంపాదించినా 'మంచి'ని సంపాదించుకోవటం కష్టం. కానీ జన్మజన్మలకూ మనం ఉన్నా లేకున్నా, మన ముందు వెనుకా నలుగురూ తలచుకునేది ఆ మంచినే అని గ్రహిస్తే మనం, మనవాళ్లు హాయిగా జన్మసార్థకం చేసుకునే వీలుంటుంది.

- దేగల అనితాసూరి

# తలగడ శుభ్రంగా

మనలో చాలామందికి తలకింద దిండు వేసుకుంటేనే కానీ నిద్ర పట్టదు. అందుకే, తప్పక వాడతాం. అయితే దాన్ని ఎప్పుడు కొన్నారో గుర్తుందా? ఎందుకంటే, వీటిని ఒకసారి కొన్నాక జీవితకాలం వాడేయొచ్చు అనుకుంటారు చాలామంది. మీరూ అలానే చేస్తుంటే మాత్రం..ఇకనైనా సరిదిద్దుకోమంటున్నారు నిపుణులు. దిండ్లను, వాటి కవర్లను ఎప్పటి కప్పుడు శుభ్రం చేయకపోయినా, దీర్ఘకాలం వాడుతున్నాఅనారోగానయల ముప్పు ముంచుకొస్తుందట. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ చేసిన ఓ అధ్యయనం.. దీర్ఘకాలంలో తలగడపై దుమ్ము, ఇతర అలర్జీకారకాలు పేరుకుని బ్యాక్టీరియా వృద్ధికి దారితీస్తా యనీ చెబుతోంది. దీంట చిన్నపిల్లలు, వృద్ధులు ఆస్తమా బారినపడతారట. అంతేకాదు, ఎక్కువకాలం వాడటం వల్లదిండ్ల ఆకృతి దెబ్బతిని మెడ, తలనొప్పులు వస్తాయి. అందుకే రెండు మూడేళ్లకోసారైనా వాటిని మార్చే యాల్సిందే అంటున్నారు.



# డిన్నర్‌లో అల్పాహారం

అల్పాహారం అనగానే బోలెడన్ని వంటకాలు గుర్తొస్తాయి. పోహా, ఇడ్లీ, వడ, పూరీ, దోసె.. ఇలా రోజుకో బ్రేక్‌ఫాస్ట్ తీసుకుంటుంటాం. అయితే రాత్రి భోజనానికీ అల్పామారం తీసుకునే వారు వీటిలో కొన్నింటిని మాత్రమే మెనూలో చేర్చుకోవడం మంచి దంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో పోషకాలన్నీ అందేలా, ప్రొటీన్లు అధికంగా ఉండేలా, తేలిగ్గా జీర్ణమయ్యే ఆహార పదార్థాల్ని తీసు కోవాలని చెబుతున్నారు. పోహా, ఉప్మా, ఆమ్లెట్,కిచిడీ, ఇడ్లీ.. వంటి పదార్థాల్లో ప్రొటీన్, ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా ఉంటాయి.కాబట్టి ఇవి బ్రేక్‌ఫాస్ట్‌కి ఎంత మంచివో, డిన్నర్‌కీ అంతే శ్రేయస్కరం అంటున్నారు నిపుణులు. కొంతమందికి పెరుగులో పండ్ల ముక్కలు, నట్స్, వంటి కలుపుకొని బ్రేక్‌ఫాస్ట్‌గా తీసుకోవడం అలవాటు! అయితే దీన్నిరాత్రి పూట భోజన సమయంలోనూ నిరభ్యంతరంగా తీసుకోవచ్చంటున్నారు నిపుణులు. ఇవి త్వరగా కడుపు నిండిన భావననుకలిగించి బరువును అదుపులో ఉంచుతాయని చెబుతున్నారు. అలాగే తక్కువ క్యాలరీలుండే శెనగపిండి దోసె.. పర్‌ఫెక్ట్ డిన్నర్ బ్రేక్‌ఫాస్ట్‌గా చెబుతున్నారు నిపుణులు. ఇందులో అధిక మొత్తంలో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి.. జీర్ణ సంబంధిత సమస్యలు రాకుండా కాపాడుతుందంటున్నారు. పూరీ, వడ, పకోడీ, సమోసా పరాఠా, ప్యాన్‌కేక్స్.. వంటి నూనె పదార్థాలు రాత్రి భోజనంలో తీసుకుంటే అరగవు. అందుకే ఇవి అల్పాహారాలే అయినా డిన్నర్‌కు బదులు తీసుకోవద్దంటున్నారు నిపుణులు. రాత్రి కడుపు నిండుగా తినే భోజనం కంటేతేలిగ్గా జీర్ణమయ్యే అల్పాహారం తీసుకోవడమే ఆరోగ్యకరం అంటున్నారు నిపుణులు.



ఈ అలవాటు వల్ల పలు ప్రయోజనాలూ కలుగుతాయంటున్నారు.

రాత్రుళ్లు తేలికపాటి ఆహారం తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతుంది. ఇది సుఖనిద్రకు ప్రేరేపిస్తుంది. నిద్రలేమి సమస్యనెదుర్కొనే వారికి ఇదీ ఓ పరిష్కారమేనట! చాలామంది మలబద్ధకం సమస్యతో బాధపడుతుంటారు. ఇందుకు జీర్ణవ్యవస్థ పనితీరు సరిగ్గా లేకపోవడమూ ఓ కారణమే! అయితే రాత్రుళ్లు తేలిగ్గా జీర్ణమయ్యే ఫైబర్ ఎక్కువగా ఉండే అల్పాహారాన్ని తీసుకోవడం వల్ల ఈ సమస్య తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. చాలామందికి ఉద్యోగాలు, బిజీ లైఫ్‌స్టైల్ వల్ల రాత్రి భోజనం తయారుచేసుకునే సమయం ఉండట్లేదు. దాంతో బయటి నుంచి ఆర్డర్ చేసుకుంటున్నారు. ఇలా రోజూ బయటి ఆహారం తీసుకుంటే ఆరోగ్యానికి నష్టం. అదే సింపుల్‌గా తయారుచేసుకొనే బ్రేక్‌ఫాస్ట్ వంటకాన్ని భోజన సమయంలో తీసుకుంటే పనీ సులువుగా పూర్తవుతుంది. ఆరోగ్యకరం కూడా! అంతేకాదు.. ఖర్చూ తగ్గుతుంది. కొంతమంది కొన్ని రకాలఅనారోగ్యాలతో బాధపడు తుంటారు. అలాంటి వారికి ఇంటి ఆహారమే తినమని వైద్యులు సూచిస్తారు. ఈ క్రమంలో ఇలాంటి సింపుల్ బ్రేక్‌ఫాస్ట్ రెసిపీలను ప్రయత్నిస్తే.. ఆయా అనారోగ్యాల్నీ దూదరం చేసుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు పాటించే సూత్రాల్లో తేలికపాటి ఆహారం తీసుకోవడం కూడా ఒకటి. రాత్రి భోజన సమయంలో ఈ సూత్రం పాటిస్తే.. వాళ్లు తమ ఫిట్‌నెస్ లక్ష్యాల్ని మరింత సులభంగా చేరుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే రాత్రి ఎలాగూ అల్పాహారమే తీసుకుంటున్నాం కదా అనిఎక్కువ మొత్తంలో లాగించేయడం, ఆలస్యంగా తినడం..వంటివి సరికాదంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో వైద్యుల సలహా మేరకు తీసుకునే ఆహారం మోతాదు నిర్ణయించుకోవడం, పడుకోవడానికి రెండు గంటల ముందే భోజనం ముగించడం ఆరోగ్యకరం! □


# ఇల్లు విశాలంగా..

ఒకేసారి ఇంటికి కావాల్సిన వస్తువులు హోల్‌సేల్‌గా కొంటుంటాం. దీంతో ఇల్లంతా. సామాన్లతో నిండిపోయి ఇరుకు అనిపిస్తుంది. అయినా.. ఇంటిని విశాలంగా కనిపించేలా చేయొచ్చు. ఇంట్లో ఉండే కొన్ని చోట్లను వృథా కాకుండా వినియోగిస్తే చాలు.

డూప్లెక్స్ ఇళ్లల్లో పైఅంతస్తుకి వెళ్ల డానికి ఉండే మెట్ల కింద స్థలాన్ని ఖాళీగా వదలకూడదు.

ఆ చోటు ఎత్తుబట్టి ఆ ఖాళీలో గోడకు మూడు నాలుగు అలమరలొచ్చేలా ఏర్పాటు చేయాలి. వీటిలో పిల్లల బొమ్మలు, ఇంటికి ఉపయోగించే టూల్స్, స్టేషనరీ బాక్సులు, అత్యవసరానికి వెంటనే తీసుకోగలిగేలా సర్దాలి. వ్యర్థంగా ఉండే ఈ చోటును ఉపయోగకరంగా మార్చితే చాలు. అలాగే ఫర్నిచర్‌లోనే సామాన్లుంచేలా సౌకర్యాలున్నాయిప్పుడు. సోఫా, మంచం వంటివాటికి సొరుగులుండేలా తీసుకుంటే వాటిలో దుప్పట్లూ, పాత దుస్తులూ, అదనపు తలగడలూ, బొంతలు వంటివన్నీ పెట్టేయొచ్చు. వీటికంటూ ప్రత్యేక బీరువా అవసరం ఉండదు. సీలింగ్ కింద.. గతంలో సీలింగ్ కిందగా గదిలో ఓ వైపుగా వచ్చేలా అటక ఉండేది. ఫాల్స్ సీలింగ్ వచ్చాక ఆ ప్రాంతంలో సామాన్లనుంచడానికి ఇప్పుడు వీలుండటం లేదు. వంటింటి అలమరల పై సీలింగ్‌కు కిందగా రెండు అరలొచ్చేలా పొడవైన షెల్ఫ్ ఏర్పాటు చేయాలి. ఎప్పుడోకానీ వాడని పెద్ద పాత్రలు, హోల్‌సేల్‌గా తీసుకునే వంటింటి సరకులను ఇందులో సర్దే యొచ్చు. వంటిల్లు ఇరుకుగా అనిపించదు.

కిచెన్‌లో... వంటింటి దిమ్మ గోడకు సరిపడా ప్లైవుడ్ అటాచ్‌చేసి రంధ్రాలు చేస్తే చాలు. చిన్నచిన్న స్టాండ్స్ తగిలించి గరిటెలు, ఫోర్క్‌లు, స్పూన్లు పెట్టుకోవచ్చు. దుంపలు, ఉల్లిపాయలు, అల్లం ఉంచిన బుట్టలను తగిలించొచ్చు. అలాగే స్నానాలగదిలో చిన్న అలమర ఉంటే టవల్స్, క్లీనింగ్ లిక్విడ్స్, షేవింగ్ సామాను, సోప్స్ ఉంచొచ్చు. తలుపు వెనుక ... పడకగది తలుపు వెనుక చిన్న స్టాండు అటాచ్ చేస్తే మరుసటి రోజు ధరించాల్సిన దుస్తులను ఐరన్ చేసి తగిలించేయొచ్చు. అలాగే మ్యాచింగ్ బ్యాగ్, పాదరక్షలు వంటివి కూడా భద్రపరచొచ్చు. చిన్న అద్దం, దువ్వెన వంటివి ఉంచితే మంచిది. అలాగే ఫ్రిజ్ ఉంచిన చోట పక్కగా



ఉన్న గోడను చిన్న షెల్ఫ్‌లా మార్చేస్తే లెటర్స్ దినపత్రికలు, అత్యవసర బిల్స్‌కు చోటు దొరుకుతుంది. అడుగున .. వంటింటి క్యాబినెట్స్ అడుగున చిన్న సొరుగుల ఏర్పాటు ఉంటే డిష్‌టవల్స్ అత్యవసరానికి కావాల్సిన కవర్లు ఉంచొచ్చు. అలాగే సింకు కిందభాగాన్ని ఖాళీగా ఉంచకుండా స్టోరేజ్‌గా మార్చొచ్చు.

# ప్రారంభమైన హాజ్‌యాత్ర

## తెలుగు రాష్ట్రాల నుంచి 8,870లు మంది యాత్రికులు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించే హాజ్ యాత్ర నేటి నుంచి ప్రారంభం కానుంది. కేంద్ర ప్రభుత్వం,ఉభయ తెలుగు రాష్ట్ర ప్రభుత్వాలు రానున్న జూన్‌లో జరుగనున్న హాజ్-2025(జిల్ హాజ్-1446)యాత్ర నిమిత్తం వెళ్లే యాత్రికులకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాయి. భారతదేశం నుంచి వెళ్లే ఈ ఏడాది 1,75,025మంది యాత్రికులకు నిర్ణీత కోటాగా కేటాయించారు. ఇందులో తెలంగాణ నుంచి 6,947మంది,ఏపి నుంచి 1923మంది వెరసి ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి మొత్తంగా 8,870మంది యాత్రికులు రానున్న జూన్ 4నుంచి 9వరకు జరిగే పవిత్ర హాజ్ ప్రార్థనలలో పాల్గొననున్నారు. యాత్రికుల సంఖ్య తగినంతగా లేనందున కేంద్రమైనారిటీ వ్యవహారాల శాఖ ఈ ఏడాది విజయవాడ ఎంబార్కషన్ పాయింట్‌ను రద్దు చేయడంతో ఏపి నుంచి హాజ్ వెళ్లే యాత్రికులు ఈ ఏడాది హైదరాబాద్,బెంగళూరు,ముంబైల నుంచి హాజ్ యాత్రకు వెళ్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలోని అనంతపురం జిల్లా నుంచి 221మంది, చిత్తూరు నుంచి 260,తూర్పు గోదావరి 43,గుంటూరు 245,కడప 280,క్రిష్ణా 157,కర్నూలు 392,నెల్లూరు 124,ఒంగోలు 79,శ్రీకాకుళం 5,విశాఖపట్నం 64,విజయనగరం 16,పశ్చిమ గోదావరి 37మంది చొప్పున మొత్తం 13జిల్లాల నుంచి 1,923మంది యాత్రికులు నేటి నుంచి హాజ్‌యాత్రకు బయలుదేరి వెళ్తున్నారు. ఏపిలో అత్యధికంగా కర్నూలు జిల్లా నుంచి 392మంది, అత్యల్పంగా శ్రీకాకుళం జిల్లా నుంచి కేవలం ఐదుగురు యాత్రికులు మాత్రమే వెళ్తున్నారు. హైదరాబాద్‌లోని శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి మదీనాకు ఈనెల 29నుంచి మే 13వరకు మొత్తం 7విమానాలు నడుపుతుండగా మే 17నుంచి 29వరకు మిగిలిన 24విమానాలను జెడ్డాకు నడుపుతున్నట్లు హాజ్ కమిటీ వర్గాలు తెలిపాయి. అలాగే మరికొందరు యాత్రికులు ప్రైవేటు ట్రావెల్స్ ద్వారా కూడా హాజ్ యాత్రకు వెళ్తున్నట్లు సమాచారం.

# ఎపిలో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకాన్ని సమీక్షించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తన,ప్రతినిధి:** ఏపీలో ఔట్‌సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకాన్ని సమీక్షించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన ఉప సంఘాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేశ్, పయ్యావుల కేశవ్ సభ్యులుగా మంత్రుల సంఘం ఏర్పాటు అయ్యింది. ప్రభుత్వ శాఖల్లో, ప్రభుత్వరంగ సంస్థల్లో ప్రస్తుతం పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ సిబ్బంది నియామక ప్రక్రియను మంత్రుల సంఘం సమీక్షించనుంది. ప్రస్తుతం వ్యవస్థలో ఉన్న లోపాలు, జవాబుదారీతనం తెచ్చేలా తీసుకోవాల్సిన చర్యలు గురించి చర్చించనున్నారు. అదే విధంగా ఔట్‌సోర్స్‌డ్ ఉద్యోగుల సంక్షేమంపై సిఫార్సులు చేయాలని మంత్రుల సంఘానికి సూచనలు చేయనున్నారు. భవిష్యత్తు నియామకాల్లో అనుసరించాల్సిన విధానంపై సమీక్షించి ప్రభుత్వానికి మంత్రుల కమిటీ సిఫార్సులు చేయనుంది. ఈ మేరకు మంత్రుల కమిటీకి ప్రభుత్వ ఆదేశించింది.ఈ మంత్రివర్గ ఉపసంఘం నివేదికను అనుసరించి కీలక నిర్ణయాన్ని తీసుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది.

# ఎపి దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక శక్తిగా ఎదుగుతోంది - ఎంపి కేశినేని

**విజయవాడ,ఏప్రిల్28,ప్రభాతవార్తప్రతినిధి:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీ దేశంలోనే అగ్రగామి పారిశ్రామిక శక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకుందని ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) తెలిపారు. సోమవారం రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో డిఫెన్స్, ఏరోస్పేస్ మ్యానుఫ్యాక్చరింగ్ హబ్ పాలసీ, క్లస్టర్ల రూపకల్పన కోసం మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ కార్యక్రమం జరిగింది. మీట్ విత్ స్టేక్ హోల్డర్స్ సదస్సులో ఎంపీ కేశినేని శివనాథ్ పాల్గొని మాట్లాడారు. సీఎం చంద్రబాబు విజన్ 2020 వల్ల ఏపీ టెక్నాలజీ రంగంలో అభివృద్ధి పథంలో సాగుతోందని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు. రాష్ట్రంలో ప్రతి ప్రాంతంలో విమానయానం, రక్షణ రంగాల్లో కేంద్రాలను అభివృద్ధి చేస్తున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలోనే వందశాతం రక్షణ రంగ ఉత్పత్తుల తయారికీ కృషి జరుగుతుందని తెలిపారు. రాష్ట్రానికి సలహాదారులుగా ఉన్న డీఆర్డీవో మాజీ చైర్మన్ డాక్టర్ జి. సతీష్ రెడ్డి, ఇస్రో మాజీ చైర్మన్ సోమనాథ్ అనుభవం చాలా అవసరమని అన్నారు. రాష్ట్రం భవిష్యత్తులో క్వాంటం కంప్యూటింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో పారిశ్రామిక జోన్లు ప్రత్యేక క్లస్టర్లు ఏర్పాటు చేయడానికి విధివిధానాలు రూపొందిస్తున్నామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక విప్లవంలో భాగస్వాములు కావాలని స్టేక్ హోల్డర్స్‌కు ఆహ్వానం పలుకుతున్నామని ఎంపీ కేశినేని శివనాథ్ పేర్కొన్నారు.

# 1993 నుంచి ఇప్పటివరకు చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల వివరాలు వెల్లడించండి- ఎపి హైకోర్టు

**విజయవాడ,ఏప్రిల్ 28,ప్రభాత వార్తప్రతినిధి:** ఏపీలోని స్థానిక సంస్థల పరిధిలో మ్యాన్‌హోల్స్ శుభ్రం చేస్తూ 1993 నుంచి ఇప్పటివరకు ఎంత మంది పారిశుద్ధ్య కార్మికులు చనిపోయారనే వివరాలను సేకరించాలని పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ కమిషనర్‌కు హైకోర్టు ఆదేశాలిచ్చింది. ఫలితంగా వారి కుటుంబాలకు రూ.30 లక్షల చొప్పున పరిహారం చెల్లింపు, పునరావాస కల్పన సులువు అతుందని తెలిపింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో చేతులతో మురుగు శుభ్రం చేయిస్తున్నారని, దీని వల్ల మరణాలు సంభవిస్తున్నాయని విశ్రాంత ఉద్యోగి టి. దాలయ్య హైకోర్టులో వ్యాజ్యం దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారించి ఇటీవల ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేస్తూ చనిపోయిన పారిశుద్ధ్య కార్మికుల డేటా సేకరించే క్రమంలో వారి సంక్షేమంపై పని చేస్తున్నారన్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో తిరిగే ప్రత్యేక రైళ్లు జూన్ వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** తెలుగు రాష్ట్రాలలో తిరుగుతున్న పలు ప్రత్యేక రైలు సర్వీసులను ప్రయాణికుల సౌకర్యార్థం జూన్ ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. చర్లపల్లి నుంచి కాకినాడ టౌన్ వెళ్లే నెంబర్ 07031ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 2నుంచి జూన్ 27వరకు, కాకినాడ టౌన్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07032ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 4నుంచి జూన్ 29వరకు పొడిగించారు. చర్లపల్లి నుంచి నర్సాపూర్ వెళ్లే నెంబర్ 07233ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 2 నుంచి జూన్ 27వరకు, నర్సాపూర్ నుంచి చర్లపల్లి వెళ్లే నెంబర్ 07234ప్రత్యేక ఎక్స్‌ప్రెస్‌ను మే 4నుంచి జూన్ 29వరకు పొడిగించారు.

# రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి వీల్ చైర్‌లను వితరణ చేసిన రోటరీ క్లబ్



రోటరీక్లబ్ రైల్వే సెంట్రల్ ఆసుపత్రికి వితరణ చేసిన వీల్‌చైర్‌లను ప్రారంభిస్తున్న జీఎం జైన్

**గుంతకల్లు రైల్వే,ఏప్రిల్ 28,ప్రభాతవార్త** హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ రోటరీక్లబ్ బ్రాంచి,దక్షిణ మధ్య రైల్వే జోన్ లాలాగూడ సెంట్రల్ ఆసుపత్రికి పేషెంట్స్ వినియోగార్థం యాభై వీల్ చైర్‌లను విరాళంగా ఇచ్చింది. ఈ సందర్భంగా సోమవారం లాలాగూడలోని కేంద్రీయ ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ వీటిని ప్రారంభించారు. రైల్వే ప్రిన్సిపల్ సిఎండి డాక్టర్ నిర్మల రాజారాం, హైదరాబాద్ డివిజన్ డిఆర్ఎం లోకేష్ విష్ణోయ్, ఎండి డాక్టర్ ఐ శివనాగప్రసాద్,జూబ్లీహిల్స్ బ్రాంచి రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శరత్ చౌదరి, జిల్లా గవర్నర్ ఎలెక్ట్ డాక్టర్ రాంప్రసాద్, 3150రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ బ్రాంచ్ అధ్యక్షులు బాలకోటిరెడ్డి, ఇతర రోటరీక్లబ్ సభ్యులు రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ అధ్యక్షుడు ప్రభాకర్ ఆండ్రూస్, అదనపు ప్రధాన కార్యదర్శి భరణి భాను ప్రసాద్‌లు పాల్గొన్న కార్యక్రమంలో సికింద్రాబాద్‌లోని లాలాగూడలో ఉన్న సెంట్రల్ హాస్పిటల్, సికింద్రాబాద్ ప్రాంతంలో చుట్టుపక్కల నివసిస్తున్న ప్రస్తుతం రైల్వేలో పనిచేస్తున్న రిటైర్డ్ రైల్వే ఉద్యోగులు, వారి పిల్లలు, ఆధారపడిన కుటుంబ సభ్యుల వైద్య అవసరాలను తీరుస్తుంది. విజయవాడ, గుంతకల్లు,గుంటూరు,నాందేడ్ డివిజన్‌ల నుండి చికిత్స కోసం వచ్చే రోగుల వైద్య అవసరాలను కూడా తీరుస్తుంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన దక్షిణ మధ్య రైల్వే జీఎం జైన్ మాట్లాడుతూ రోటరీ క్లబ్ తన సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా ప్రజల ప్రయోజనం కోసం,ముఖ్యంగా పేదల కోసం వివిధ సామాజిక సంక్షేమ కార్యకలాపాలను నిర్వహించడంలో ఎల్లప్పుడు ముందంజలో ఉంటుందన్నారు. ఇందులో భాగంగా లాలాగూడ సెంట్రల్ హాస్పిటల్‌కు 50వీల్ చైర్‌లను విరాళంగా ఇవ్వడంలో రోటరీ క్లబ్ చూపిన చర్య ఎంతో ప్రశంసనీయం. ఈ చర్య సికింద్రాబాద్‌లోని రైల్వే ఆసుపత్రికి హాజరయ్యే రోగులకు సేవ చేయడంలో ఎంతో సహాయపడుతుందని తెలిపారు. ముందుగా జిల్లా గవర్నర్ శరత్ చౌదరి కూడా తమ సంస్థ చేపట్టిన వివిధ కార్యక్రమాల గురించి వివరించారు.

# తిరుమలలో పాదరక్షల భద్రతకు ఆర్ఎఫ్ఐడి విధానం

## - పైలెట్ ప్రాజెక్టుగా పరిశీలనాత్మక అమలు

**తిరుమల,ఏప్రిల్ 28ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను మరింతగా పరిరక్షించే దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు తీసుకుంది. దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తున్న భక్తులు తమ విలువైన వస్తువులను, లగేజీలను భద్రపరిచేందుకు అమలవుతున్న డిపాజిట్ విధానాన్ని ఇప్పుడు భక్తుల పాదరక్షల డిపాజిట్ చేయాలని నిర్ణయించారు. ఇందుకోసం టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భక్తుల నుండి తీసుకున్న అభిప్రాయాలు, సూచనలతో తిరుమలలో తొలుత ఏటిసి కూడలి వద్ద ఒక కౌంటర్‌ను ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కౌంటర్ వద్ద భక్తులు తమ పాదరక్షలను కౌంటర్‌లోని సిబ్బంది తీసుకుని భక్తుల ఫోటో,ఫోన్‌నంబర్ ఫీడ్ చేసి రశీదు ఇస్తారు. పాదరక్షలను ఆర్ఎఫ్ఐడి ఉన్న సంచిలో వేసి దాని నంబర్ ఆధారంగా స్కాన్ చేస్తారు. ఆలయంలోనికి వెళ్ళి శ్రీవారిని దర్శించుకున్న తరువాత ఆలయం వెలుపలకు వస్తారు. ఆ తరువాత తిరిగి వచ్చి రశీదు చూపిస్తే స్కాన్‌చేసి కౌంటర్‌లో ఏ వరుసలో,ఏ ర్యాక్‌లో ఆ నంబర్‌తో ఉన్న పాదరక్షలు సులభంగా గుర్తించి భక్తులకు తిరిగి అందిస్తున్నారు. భక్తులు ఈ విధానంతో సంతృప్తి చెందుతున్నారు. అంతేగాక భక్తులతో అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్వయంగా మాట్లాడి వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు. 98శాతంమంది భక్తులు నూతన విధానంలో పాదరక్షలు భద్రంగా తిరిగి పొందుతున్నామన్నారు.నూతన విధానం విజయవంతం కావడంతో మరో నాలుగు చోట్ల భక్తుల రద్దీ,ప్రధాన ప్రాంతాల్లో ఈ కౌంటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు చౌదరి తెలిపారు. ఆలయం ముందు, వైకుంఠమ్ ప్రాంతంలోనూ: తిరుమల పుణ్యక్షేత్రం పవిత్రతను కాపాడటంలో భక్తులు కూడా టిటిడికి సహకరిస్తున్నారు. శ్రీవారి దర్శనానికి తరలివస్తున్న లక్షమందిభక్తులకుపైగా ధరిస్తున్న పాదరక్షలు ఇబ్బడిముబ్బడిగా ఆలయం ఎదురుగా వాహనమండపం సమీపంలో, ఆస్థానమండపం వద్ద, బేడి ఆంజనేయస్వామి ఆలయ పరిసరాల్లో ,వాహనమండపం, తూర్పుగేట్ వద్ద పాదరక్షలు



వదలిపెట్టేయడం కనిపిస్తోంది. ఇదంతా ఇకరానున్న రోజుల్లో భక్తులకు ఇబ్బంది లేకుండా సురక్షితంగా ఉచిత కౌంటర్లలో భద్రపరిచేలా చర్యలు తీసుకుంటున్నారు. పవిత్రతను మరింత పెంపొందించే దిశగా కూడా తీసుకున్న నిబంధనల్లో ఆలయ మాఢవీధుల్లో పూర్తిగా పాదరక్షలు ధరించడం నిషేధించారు. తిరుమలకు వస్తున్న భక్తులు తమతమ దర్శనం సమయం, క్యూకాంప్లెక్స్‌లలోకి త్వరగా ప్రవేశించే సమయాల్లో ,భక్తుల రద్దీ పెరిగినపుడు అదనపు క్యూలైన్లు అమలైతే ప్రవేశమార్గాల ప్రాంతాల్లో భక్తులు తమ పాదరక్షలు వదలిపెట్టి వెళ్ళిపోతున్నారు. ఇలా ఎక్కడబడితే అక్కడ పాదరక్షలు వదలివెళ్ళడం కాదని ఉచిత కౌంటర్లలోనే భద్రపరచాలని అదనపు ఇఒ వెంకయ్య భక్తులకు సూచించారు.

## వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో ఛాంపియన్‌గా
# భారత్ జోడీ మనుష్-దియా




**న్యూఢిల్లీ:** వరల్డ్ టేబుల్ టెన్నిస్‌లో భారత్ జోడీ సంచలనం సృష్టించింది. అందరి అంచనాలు తారుమారు చేస్తూ వరల్ట్ టేబుల్ టెన్నిస్ ట్యూనిస్ కంటెండర్ టోర్నీలో భారత్‌కు చెందిన మనుశ్ షా-దియా చిటాలె జోడీ మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలో ఛాంపియన్‌గా అవతరించింది. ట్యూనిషియా రాజధాని ట్యూనిస్‌లో ముగిసిన ఈ టోరఈ్న మిక్స్‌డ్ డబుల్స్ ఫైనల్లో మనుశ్-దియా ద్వయం 11-9, 5-11, 14-12, 3-11, 11-6తో ప్రపంచ ఎనిమిదో ర్యాంకర్, జపాన్‌కు చెందిన సారా మత్సు షిమా-మవా హారిమోటో జోడీని బోల్తా కొట్టించింది. 37 నిముషాల పాటు ఉత్కం ఠభరితంగా సాగిన ఈ తుది పోరులో కీలక దశలో భారత్ జోడీ పై చేయి సాధించింది. సొంత సర్వీస్‌లో 22 పాయింట్లు నెగినగన దియా-మనుశ్ జోడీ తమ ప్రత్యర్థి సర్వీస్‌లోనూ 22 పాయింట్లు సాధించార. విజేతగా నిలిచిన మనుశ్-దియాలకు 2,500 డాలర్లు (భారత్ కరెన్సీలో రూ.2 లక్షల 13 వేలు) ప్రైజ్‌మనీతో పాటు, 400 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. ప్రపంచర్యాంకింగ్‌లో 11వ స్థానంలో ఉన్న మనుశ్-దియా ఈ టోర్నీలో మూడో సీడ్‌గా బరిలోకి దిగింది. తొలి రౌండ్‌లో దియా-మనుశ్ 11-6, 11-5, 11-5తో చైనాకు చెందిన సన్ యాంగ్-హు యిపై, క్వార్టర్ ఫైనల్లో 11-6, 2-11, 16-18, 11-4తో భారత్‌కు చెందిన సత్యన్ జ్ఞానశేఖరన్-ఆకుల శ్రీజలపై, సెమీ ఫైనల్లో 11-4, 11-5, 11-6తో ట్యూనిషియాకు చెందిన వసీమ్ ఇసిద్-ఈజిప్ట్‌కు చెందిన హనా గొడా జోడీపై విజయం సాధించారు.

# భారత్ మహిళా హాకీ టీమ్ ఓటమి




**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా పర్యటనలో భారత్ మహిళల హాకీ జట్టును వరుస పరాజయాలు వెంటాడుతున్నాయి. ఆస్ట్రేలియా ఎ జట్టుతో జరిగిన రెండో మ్యాచ్‌లో సలీమా టెటె నాయకత్వంలోని భారత్ జట్టుకు ఓటమి ఎదురైంది. ఆస్ట్రేలియా చేతిలో 2-3 గోల్స్ తేడాతో భారత్ మహిళా జట్టు పరాజయాన్ని చవిచూసింది. భారత్ తరపున జ్యోతి సింగ్ 13వ నిముషంలో, సునెలితా టొప్పో 59వ నిముషంలో ఒక్కో గోల్ చేశారు. ఆస్ట్రేలియా ఎ జట్టుకు ఇవీస్టాన్‌సబై 17వ నిముషంలో, డేలీ డాల్‌కిన్స్ 48వ నిముషంలో, జెమీ లీ సుర్బా 52వ నిముషంలో ఒక్కో గోల్‌ను అందించారు. తొలి క్వార్టర్ చివర్లో లభించిన పెనాల్టీ కార్నర్‌ను జ్యోతి సింగ్ గోల్‌గా మలచడంతో భారత్ ఖాతా తెరిచింది. నాలుగు నిముషాల తర్వాత ఆస్ట్రేలియా స్కోరును సమం చేసింది. ఒక దశలో మ్యాచ్ 1-1తో డ్రా గా ముగుస్తుందనిపించింది. అయితే నాలుగు నిముషాల వ్యవధిలో ఆసిస్ రెండు గోల్స్ చేసింది. మ్యాచ్ మరో నిముషంలో ముగుస్తుందనగా, భారత్ రెండో గోల్ చేసినా పరాజయాన్ని తప్పించుకోలేకపోయింది.




## మారథాన్ రేస్ విజేతగా అసిఫా
### పురుషుల విభాగంలో సెబాస్టియన్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక లండన్ మారథాన్ రేసులో మహిళల విభాగంలో కొత్త ప్రపంచ రికార్డు నమోదైంది. లండన్‌లో భారత్ కాలమానం ప్రకారం సోమవారం జరిగిన ఈ రేసులో ఇథియోపియాకు చెందిన టిగ్స్‌ట్ అసిఫా విజేతగా అవతరించింది. 42.195 కిలోమీటర్ల దూరాన్ని 28 ఏళ్ల అసిఫా 2 గంటల 15 నిముషాల 50 సెకన్లలో పూర్తి చేసి అగ్రస్థానాన్ని అందుకుంది. ఈ క్రమం లో 2 గంటల 16 నిముషాల 16 సెకన్లతో కెన్యాకు చెందిన పెరిస్ జెప్‌చర్‌చర్ పేరిట ఉన్న ప్రపంచ రికార్డును అసిఫా బద్దలు కొట్టింది.గతఏడాది లండన్ మారథాన్



లోనే పెరెస్ జెప్‌చిర్‌చిర్ ఈ ప్రపంచ రికార్డును సృష్టించి స్వర్ణ పతకాన్ని సాధించగా, అసిఫా రెండో స్థానంలో నిలిచి రజత పతకం దక్కిం చుకుంది. ఈ సంవత్సరం పెరెస్ జెప్‌చర్‌చర్ లండన్ మారథాన్‌కు దూరం కాగా, అసిఫా అద్భుత ప్రదర్శనతో పసిడి పతకాన్ని సొంతం చేసుకోవడంతో పాటు, ప్రపంచ రికార్డును లిఖించింది. కెన్యాకు చెందిన జాయ్స్‌లిన్ జెప్‌కోస్గి 2 గంటల 18 నిముషాల 44 సెకన్లతో రజతాన్ని, నెదర్లాండ్‌కు చెందిన సిఫాన్ హాసన్ 2 గంటల 19 నిముషాలతో కాంస్య పతకాన్ని సాధించారు. కాగా లండన్ మారథాన్ పురుషుల విభాగంలో కెన్యాకు చెందిన సెబాస్టియన్ విజేతగా నిలిచాడు. సెబాస్టియన్ 42.195 కిలోమీటర్ల దూరన్ని 2 గంటల 2 నిముషాల 27 సెకన్లలో పూర్తి చేసి స్వర్ణ పతకానినన దక్కించుకున్నాడు. ఉగండాకు చెందిన జాకబ్ కిప్లిమో 2 గంటల 3 నిముషాల 37 సెక్లలో పూర్తి చేసి రజతాన్ని, కెన్యాకు చెందిన అలెగ్జాండర్ ముతిసో 2 గంటల 4 నిముషాల 20 సెకన్లతో కాంస్య పతకాన్ని సాధించారు.

# ఐపిఎల్ తర్వాత ఇంగ్లండ్ పర్యటన..
## టీమిండియాలో మార్పులు
### నలుగురు ఆల్ రౌండర్లు.. హార్దిక్‌కు నో ఛాన్స్









**న్యూఢిల్లీ:** ప్రస్తుతం ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2025, సీజను 18 ఆద్యాంతం ఉత్కంఠభరితంగా సాగుతోంది. ఈ ఐపీఎల్ ముగిశాక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (2025-2027)లో భాగంగా 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం ఇంగ్లాండ్‌లో జూన్‌లో భారత్ పర్యటించబోతుంది. రోహిత్ శర్మ కెప్టెన్‌గా కొనసాగుతాడని భావిస్తున్నారు. స్క్వాడ్ ను మేలో అధికారికంగా ప్రకటిస్తారు. గత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భారత్ ఓడిపోయిన విషయం తెలిసిందే. దీంతో టీమిండియా ఇంగ్లాండ్‌లో జాగ్రత్తలు తీసుకుని ఆడాలని భావిస్తోంది. గతంలో జరిగిన తప్పులు మళ్లీ జరగకుండా చూసుకోవాలని ప్రణాళికలు వేసుకుంటోంది. ఇంగ్లాండ్ పర్యటన కోసం భారత కోచ్ గౌతమ్ గంభీర్ నలుగురు ఆల్ రౌండర్లను ఎంచుకోనున్నట్లు తెలుస్తోంది. అయితే, ఈ ఆల్ రౌండర్ ఆటగాళ్లలో హార్దిక్ పాండ్యా పేరులేదు. గౌతమ్ గంభీర్ ఎంచుకున్న ఆల్‌రౌండర్లలో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, నితీశ్ కుమార్, శార్దూల్ ఠాకూర్ ఉన్నారు. టెస్ట్ ఫార్మాట్‌లో రవీంద్ర జడేజా అన్ని వేళలా అద్భుతంగా రాణిస్తాడు. అతడు ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లడం పూర్తిగా ఖాయమని అందరూ భావిస్తున్నారు. అతను గత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో కూడా ఆడాడు. ఇంగ్లాండ్‌పై అతడికి మంచి రికార్డు ఉంది. టీమిండియా యువ ఆల్ రౌండర్ వాషింగ్టన్ సుందర్ టీమ్ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలోనూ తన బౌలింగ్, బ్యాటింగ్‌తో మ్యాచ్ విజయ అవకాశాలను మార్చే సామర్థం ఉన్న ఆటగాడు. ఇంగ్లాండ్ పర్యటనలో వాషింగ్టన్ సుందర్‌ను ఉంటే భారత జట్టుకు ఎన్నో ఉపయోగాలుంటాయి. గత బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నితీశ్ కుమార్ రెడ్డి అద్భుతమైన ఆటతీరును ప్రదర్శించాడు. దీంతో టీమిండియాలో అత్యుత్తమ ఆల్ రౌండర్లలో ఒకడిగా వెలుగొందుతున్నాడు. అందుకే నితీశ్ కుమార్ రెడ్డిని ఇంగ్లాండ్ పర్యటనలో ఆడించే అవకాశాలు అధికంగా ఉన్నాయి. బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో అతను ఐదు టెస్ట్ మ్యాచ్‌ల్లో 298 పరుగులు చేసి, 5 వికెట్లు కూడా తీసుకున్నాడు. శార్దూల్ ఠాకూర్ టీమిండియాలో అత్యుత్తమ ఆటగాళ్లలో ఒకడిగా ఉన్నాడు. టీమ్ క్లిష్ట పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో వికెట్లు తీయగలడు. అలాగే, బ్యాటింగ్‌తో తన వంతు సహకారం అందిస్తాడు. 11 టెస్ట్ మ్యాచ్‌లలో 31 వికెట్లు తీశాడు. దీంతో అతడు ఇంగ్లాండ్ పర్యటనలో ఆడతాడని భావిస్తున్నారు.

# బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ ఓటమి
### సింధు ఓటమి.. క్లీన్ స్వీప్ నుండి తప్పించిన క్రాస్టో-శ్రుతి జోడీ




**న్యూఢిల్లీ:** ప్రతిష్టాత్మక సుదిర్మన్ కప్ ప్రపంచ మిక్స్‌డ్ టీమ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత్‌కు తొలి రోజు నిరాశే ఎదురైంది. గ్రూప్ డిలో భాగంగా చైనాలోని జియామెన్‌లో జరిగిన తొలి మ్యాచ్‌లో టీమిండియా 1-4 తేడాతో డెన్మార్క్ చేతిలో ఓడింది. ఈ పరాజయంతో భారత్ జట్టు నాకౌట్ దశకు చేరుకోవాలంటే తదుపరి రెండు మ్యాచ్‌లో తప్పనిసరిగా గెలవాల్సి ఉంటుంది. గాయాల కారణంగా పురుషుల డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి జోడీ, మహిళల డబుల్స్‌లో పుల్లెల గాయత్రి-ట్రెసా జాలి ద్వయం ఈ మెగా ఈవెంట్‌కు దూరంగా ఉన్నాయి. దాంతో భారత్ జట్టు విజయవకాశాలన్నీ రెండు సింగిల్స్, మిక్స్‌డ్ డబుల్స్ మ్యాచ్‌ల ఫలితాలపైనే ఆధారపడ్డాయి. అయితే ఈ రెంటింలోనూ భారత్ స్టార్‌లు ఆశించదగ్గ ప్రదర్శన చేయలేకపోయారు. వెరసి ఈ టోర్నీలో భారత్ జట్టు పరాజయంతో ప్రారంభించింది. తొలి మ్యాచ్‌గా జరిగిన మిక్స్‌డ్ డబుల్స్‌లో తనీసా క్రాస్టో-ధ్రువ్ కపిల జంట 13-21, 14-21తో జెస్పర్ టాఫ్ట్-అమెలీ మేగ్‌లండ్ జోడీ చేతిలో ఓటమిపాలైంది. రెండో మ్యాచ్‌గా జరిగిన పురుషుల సింగిల్స్‌లో భారత్ రెండో ర్యాంకర్ హెచ్‌ఎస్ ప్రణయ్ 15-21, 16-21తో ప్రపంచ మూడో ర్యాంకర్ అండెర్స్ అంటోన్సెన్ చేతిలో పరాజయం పాలయ్యాడు. మూడో మ్యాచ్‌గా జరిగిన పురుషుల డబుల్స్‌లో హరిహరన్-రూబన్ కుమార్ ద్వయం 7-21, 4-21తో ప్రపంచ నంబర్ వన్ అండెర్స్ స్కారప్-కిమ్ అస్‌ట్రుప్ ద్వయం చేతిలో ఓడిపోవడంతో భారత్ పరాజయం ఖరారైంది. నాలుగో మ్యాచ్‌గా జరిగిన మహిళల సింగిల్స్‌లో భారత్ నంబర్‌వన్ పీవీ సింధు 20-21, 21-23తో లినె హోమార్క్ జార్స్‌ఫెల్డ్ చేతిలో ఓటమిపాలైంది. రెండు గేమ్‌ల్లోనూ సింధు ఒక దశలో ఆధిక్యంలో ఉన్నా దాన్ని సద్వినియోగం చేసుకోలేకపోయింది. చివరిదైన ఐదో మ్యాచ్‌గా జరిగిన మహిళల డబుల్స్‌లో తనీషా క్రాస్టో-శ్రుతి మిశ్రా ద్వయం 13-21, 18-21తో నటాషా-అలెగ్జాండ్రాబొయె జంటను ఓడించి భారత్ క్లీన్ స్వీప్ కాకుండా కాపాడింది. ఇక ఈ నెల 29న జరిగే రెండో లీగ్ మ్యాచ్‌లో మాజీ ఛాంపియన్ ఇండోనేషియాతో భారత్ తలపడనుంది.

# హోమ్ లోన్ ఇఎంఐకి కొన్ని టిప్స్!

**ముంబై, ఏప్రిల్ 28:** ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రెపో రేటును తగ్గించింది. ఈ నిర్ణయం వివిధ రుణాలపై, ముఖ్యంగా గృహ రుణాలపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. ముఖ్యంగా ఫ్లోటింగ్ వడ్డీ రేట్ల ఆధారంగా రుణాలు తీసుకున్న వారి ఇఎంఐలు భారీగా తగ్గుతాయి. గృహ రుణాలను దీర్ఘకాలిక అవసరాలకు అనుగుణంగా తిరిగి చెల్లించాలి. కాబట్టి వడ్డీ రేట్లలో చిన్న తగ్గింపు కూడా రుణగ్రహీత నెలవారీ భారాన్ని గణనీయంగా తగ్గిస్తుంది. తక్కువ రెపో రేటు సాధారణంగా బ్యాంకులు తమ సొంత రుణ రేట్లను తగ్గించుకోవడానికి ప్రోత్సహిస్తుంది. అయితే అన్ని బ్యాంకులు ఈ ప్రయోజనాన్ని కస్టమర్లకు త్వరగా బదిలీ చేయవు, ఎందుకంటే ఇది వారి లాభాల మార్జిన్లపై ప్రభావం చూపుతుంది. దీని వల్ల రుణగ్రహీతలు ఇలాంటి సమాచారంపై చురుగ్గా ఉండటం చాలా కీలకం. ఈ నేపథ్యంలో గృహ రుణాల ఇఎంఐలను తగ్గించుకునేందుకు నిపుణులు చెప్పే టిప్స్ గురించి తెలుసుకుందాం. మీ ప్రస్తుత బ్యాంకు తగ్గించిన రెపో రేటు ప్రయోజనాలను అందించడం లేదని మీరు భావిస్తే, మీ గృహ రుణాన్ని మెరుగైన నిబంధనలను అందించే మరొక రుణదాతకు బదిలీ చేయడాన్ని పరిగణించండి. మంచి రీపేమెంట్ హిస్టరీ మరెక్కడైనా తక్కువ వడ్డీ రేటును పొందే అవకాశాలను పెంచుతుంది. మారే ముందు ఏవైనా



ప్రాసెసింగ్ లేదా ఫోర్‌క్లోజర్ ఛార్జీలను తనిఖీ చేయాలి. మీ రుణంపై పాక్షిక ముందస్తు చెల్లింపులు చేయడానికి బోనస్‌లు, పొదుపులు, అదనపు ఆదాయాన్ని ఉపయోగించండి. ఇది నేరుగా అసలు మొత్తాన్ని తగ్గిస్తుంది. అలాగే వడ్డీ భారంతో పాటు ఇఎంఐ రెండింటినీ తగ్గిస్తుంది. మీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడితే మీ గృహ రుణాన్ని పునర్నిర్మించడం గురించి ఆలోచించాలి. అధిక డౌన్ పేమెంట్, మెరుగైన వడ్డీ రేటు రుణ వ్యవధి, మీ ఈఎంఐలను తగ్గించడంలో సహాయపడుతుంది. స్థిర వార్షిక ముందస్తు చెల్లింపుకు కట్టుబడి ఉండాలి. మీ రుణంలో వార్షిక ఏక మొత్తాన్ని చేర్చడానికి మీ ఆర్థిక ప్రణాళికలు వేసుకోవడం వల్ల మీ బకాయి ఉన్న అసలు మొత్తాన్ని త్వరగా తగ్గించవచ్చు, తిరిగి చెల్లింపును వేగవంతం చేయవచ్చు. ఈఎంఐలను తగ్గించవచ్చు.


# సిల్వర్‌లో పెట్టుబడికి మార్గాలివే..

**ముంబై, ఏప్రిల్ 28:** బంగారం ధరలు భారీగా పెరుగుతున్నాయి. ఇప్పటికే లక్ష రూపాయల సమీపానికి చేరుకుంది. ఈ నెల ప్రారంభం నుంచి చూస్తే బంగారం భారీగా పెరిగింది. అమెరికా, చైనా మధ్య కొనసాగుతున్న వాణిజ్య యుద్ధం కారణంగా బంగారం ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. పెట్టుబడిదారులు బంగారాన్ని ఒక సురక్షితమైన పెట్టుబడి సాధనంగా భావించి ఇందులో పెద్దెత్తున ఇన్వెస్ట్ చేస్తున్నారు. దీంతో బంగారం ధరలు విపరీతంగా పెరుగుతున్నాయి. అయితే బంగారంతో పాటు మరో లోహం కూడా విపరీతంగా పెరుగుతోంది. భవిష్యత్తులో బంగారం కన్నా కూడా ఎక్కువ స్పీడుతో పెరిగే లోహం వెండి అని నిపుణులు చెబుతున్నారు. బంగారంతో పోలిస్తే వెండి ధర తక్కువగా ఉన్నప్పటికీ దీని పరిశ్రమలో కూడా ఎక్కువగా వినియోగిస్తుంటారు. ఈనేపథ్యంలో వెండిని ఇండస్ట్రీయల్ ప్లస్ ఇన్వెస్ట్‌మెంట్ రెండు లాభాలు కలిగి ఉన్న లోహంగా పేరు కలిగి ఉంది. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా ఎలక్ట్రిక్ వెహికల్స్ డిమాండ్ పెద్దఎత్తున పెరిగింది. ఈ నేపథ్యంలో సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, ఎలక్ట్రానిక్స్ తయారిలో వెండిని విరివిగా ఉపయోగిస్తుంటారు. పెరుగుతున్న ఈ డిమాండ్ కారణంగా వెండికి మంచి ధర లభిస్తుంది. వాల్యూయేషన్ పరంగా చూస్తే వెండి బంగారం కన్నా తక్కువ ధర ఉన్నా సుదీర్ఘకాలం పెట్టుబడి పెట్టే వారికి వెండి మంచి లాభాలను అందించే ఛాన్స్ ఉందని నిపుణులు చెబుతున్నారు. ఫిజికల్ రూపంలో వెండి కొనుగోలు చేయాలంటే వెండికాయిన్స్, బార్లుకొనుగోలు చేయాల్సి ఉంటుంది. అయితే వీటిని తిరిగి మళ్లీ విక్రయించి నగదుగా చేసుకోవడం చాలా కష్టమైన పని. లేదంటే వెండి సామాన్యుల రూపంలో కొనుగోలు చేసుకోవాలి. వెండి సామాన్లు ముఖ్యంగా వెండి పళ్లాలు, వెండి చెంబులు ఆభరణాల రూపంలో వెండిని కొనుగోలు చేయాలి. అయితే వీటికి మేకింగ్‌ఛార్జీలు అదనంగా ఉంటాయి. వీటితో పాటు వీటిని విక్రయించి మళ్లీ డబ్బుగా మార్చుకోవడం అనేది చాలా కష్టతర మైన పని. ఎందుంటే మార్కెట్ ధరకు తగ్గట్టుగా మీకు ధర లభించక పోవచ్చు. స్టాక్‌మార్కెట్లో కూడా మీరు వెండిపై పెట్టుబడి పెట్టేఛాన్స్ ఉంది. ఇందుకోసం ఎక్ఛేంజ్‌ట్రేడేడ్ ఫండ్స్ అందుబాటులో ఉంటాయి. వీటిని సిల్వర్ ఇటిఎఫ్ ఫండ్స్ అంటారు.




# 'స్కామ్' యాప్‌లు డౌన్‌లోడ్ చేస్తే డబ్బులు మాయం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** సైబర్ నేరస్తులు రోజురోజుకూ కొత్త పద్ధతులతో వినియోగదారుల డేటాను దొంగిలిస్తున్నారు. ఫేక్ ఎపికె ఫైల్స్ ద్వారా జరిగే స్కామ్‌లు ఇందులో అత్యంత ప్రమాదకరమైనవి. ఈ ఎపికె ఫైల్స్, ఆండ్రాయిడ్ డివైస్‌లలో యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఉపయోగించే ఫార్మాట్, సాధారణంగా వాట్సాప్, టెలిగ్రామ్ లేదా ఇతర మెసేజింగ్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా పంపుతుంటారు. ఈ ఫైల్స్ బ్యాంకింగ్ యాప్‌లు, కొరియర్ సర్వీస్‌లు లేదా యుటిలిటీ సర్వీస్‌ల వంటి చట్టబద్ధమైన యాప్‌లుగా కనిపిస్తాయి, కానీ వాస్తవానికి అవి మీ వ్యక్తిగత, ఆర్థిక డేటాను దొంగిలించే మాల్వేర్‌తో నిండి ఉంటాయి. ఈ జాగ్రత్తలు పాటిస్తే మీరు మీ డేటాను సురక్షితంగా ఉంచుకోవచ్చు. ఎపికె (ఆండ్రాయిడ్ ప్యాకేజ్ కిట్) ఫైల్స్ ఆండ్రాయిడ్ డివైస్‌లలో యాప్‌లను ఇన్‌స్టాల్ చేయడానికి ఉపయోగించే ఫైల్ ఫార్మాట్. సైబర్ నేరస్తులు చట్టబద్ధమైన యాప్‌లను అనుకరిస్తూ మాల్వేర్‌తో నిండిన ఫేక్ ఎపికె ఫైల్స్‌ను సృష్టిస్తారు. ఈ ఫైల్స్ తరచూ వాట్సాప్, టెలిగ్రామ్, లేదా ఎస్ఎంఎస్ ద్వారా కొరియర్ ట్రాకింగ్, బ్యాంక్ అప్‌డేట్, లేదా ప్రభుత్వ యోజన వంటి మోస పూరిత సందేశాలతో పంపబడతాయి. ఒకసారి ఈ ఫైల్‌ను డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేస్తే, అది మీ డివైస్‌లోని వ్యక్తిగత డేటా, బ్యాంక్ వివరాలు, ఓటీపీలను దొంగిలించవచ్చు. ఉదాహరణకు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్బీ) ఇటీవల ఈ స్కామ్‌ల గురించి హెచ్చరించింది, వినియోగదారులు అనుమానాస్పద లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచించింది. సైబర్ నేరస్తులు సోషల్ ఇంజినీరింగ్ టెక్నిక్‌లను ఉపయోగించి వినియోగదారులను మోసం చేస్తారు. వారు బ్యాంక్ అధికారులు, కొరియర్ సర్వీస్ ప్రతినిధులు, లేదా ప్రభుత్వ అధికారులుగా నటిస్తూ, మీ ప్యాకేజీని ట్రాక్ చేయండి లేదా మీ బ్యాంక్ అకౌంట్ అప్‌డేట్ చేయండి వంటి సందేశాలతో ఎపికె ఫైల్‌ను డౌన్‌లోడ్ చేయమని కోరతారు. ఈ ఫైల్స్ ఇన్‌స్టాల్ అయిన తర్వాత, అవి మీ డివైస్‌లో మాల్వేర్‌ను విడుదల చేస్తాయి, ఇది ఎస్ఎంఎస్‌లు, ఒటిపిలు, బ్యాంక్ వివరాలు, లేదా కీస్ట్రోక్‌లను రికార్డ్‌చేస్తుంది. కొన్ని సందర్భాల్లో, మాల్వేర్ డివైస్‌ను పూర్తిగా నియంత్రిస్తుంది, ఫలితంగా ఆర్థిక నష్టాలు లేదా గుర్తింపు దొంగతనం జరుగుతుంది. టెలిగ్రామ్ గ్రూప్‌లలో ఈ మాల్వేర్‌ను సర్వీస్‌గా విక్రయిస్తున్నట్లు కూడా కనుగొనబడింది. ఫేక్ ఎపికె ఫైల్స్ ద్వారా సైబర్ నేరస్తులు వివిధ రకాల సున్నితమైన డేటాను లక్ష్యంగా చేస్తారు. వీటిలో బ్యాంక్ అకౌంట్ వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డ్ నంబర్లు, సివివి, ఆధార్ లేదా పాన్ వివరాలు, ఎస్ఎంఎస్‌లు ఉంటాయి. కొన్ని మాల్వేర్‌లు, ఉదాహరణకు, ఎన్‌గేట్, ఎన్ఎఫ్‌సి (నియర్ ఫీల్డ్ కమ్యూనికేషన్) డేటాను దొంగిలించి, ఎన్ఎఫ్‌సి ఎనేబుల్డ్ ఎటిఎంల నుండి నగదును ఉపసంహరించడానికి ఉపయోగిస్తాయి. అదనంగా, ఈ మాల్వేర్‌లు డివైస్‌లో కీలాగర్‌లను ఇన్‌స్టాల్ చేస్తాయి, ఇవి మీరు టైప్ చేసే ప్రతి కీని రికార్డ్ చేస్తాయి, దీనివల్ల ఐడెంటిటీని చోరీ చేయడం, ఆర్థిక నష్టాలు సంభవిస్తాయి. మీ డేటాను సురక్షితంగా ఉంచడానికి, కొన్ని సాధారణజాగ్రత్తలను అనుసరించడం చాలాముఖ్యం. సెక్యూర్ యాప్‌ల నుండి మాత్రమే యాప్‌లను డౌన్‌లోడ్ చేయండి, గూగుల్ ప్లే స్టోర్ లేదా ఆఫీషియల్ వెబ్‌సైట్‌ల వంటివి. అనుమానాస్పద వాట్సాప్, ఎస్ఎంఎస్ లింక్‌లలోని ఎపికె ఫైల్‌లను క్లిక్ చేయవద్దు. మీ డివైస్ ఆపరేటింగ్ సిస్టమ్‌ను రెగ్యులర్‌గా అప్‌డేట్ చేయండి, ఎందుకంటే అప్‌డేట్స్ సెక్యూరిటీ లోపాలను పరిష్కరిస్తాయి.



# కల్తీ పెట్రోడీజల్‌ను చెక్ చేయండిలా..


**ముంబై, ఏప్రిల్ 28:** ఈ రోజుల్లో చాలా బంకుల్లో పెట్రోల్, డీజిల్ కల్తీ జరుగుతుంది. కల్తీపై వాహనదారులు ఆందోళనకు దిగిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఏదైనా వాహనం ఫిట్‌నెస్‌ను కాపాడుకోవడానికి అనేక విషయాలను జాగ్రత్తగా చూసుకోవాలి. వీటిలో ఒకటి పెట్రోల్‌డీజిల్. వాహనాలు పెట్రోల్, డీజిల్ శక్తితో మాత్రమే నడుస్తాయి. అందువల్ల మీరు మీ కారులో పెట్రోల్‌డీజిల్ నింపినప్పుడల్లా మీరు కొన్ని విషయాలను తనిఖీ చేయడం ముఖ్యం. ఎందుకంటే పెట్రోల్, డీజిల్‌లో కల్తీ కేసులు చాలా వెలుగులోకి వచ్చాయి. మీరు మీ కారులో కల్తీ పెట్రోల్‌డీజిల్ ఉపయోగిస్తే, ఇంజిన్ జీవితకాలం తగ్గిపోతుంది. ఇతర భాగాలు కూడా ప్రతికూలంగా ప్రభావితమవుతాయి. అందువల్ల ఇంధన బంకులో పెట్రోల్‌డీజిల్ నింపేటప్పుడు కొన్ని విషయాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం చాలా ముఖ్యమంటున్నారు టెక్‌నిపుణులు. అనేక ఇంధన బంకులలో లాభాల కోసం పెట్రోల్, డీజిల్‌ను కల్తీ చేస్తున్నారు. దీనివల్ల వినియోగదారులకు నష్టం వాటిల్లుతోంది. ఇంధన కేంద్రాలు చౌకైన, సులభంగా లభించే ద్రవాన్ని కలిపి పెట్రోల్, డీజిల్ పరిమాణాన్ని పెంచు తాయి. సాధారణంగా నాఫ్తాను పెట్రోల్‌లో కలుపుతారు. నాఫ్తా ఒక పెట్రోకెమికల్, పెట్రోల్ లాగా కనిపిస్తుంది. అయితే, దాని ధర తక్కువగా ఉంటుంది. అందుకే దానిని పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ఇది కాకుండా కిరోసిన్ నూనెను కూడా పెట్రోల్‌లో కలిపి అమ్ముతారు. ద్రావకాలు, పారిశ్రామిక ఆల్కహాల్ కూడా పెట్రోల్‌లో కలుపుతారు. ఇవన్నీ పెట్రోల్‌లో కలుపుతారు. వాహనం మైలేజ్ తగ్గుతుంది. ఇంజిన్ కుదుపులకు గురవుతుంది. వాహనం స్టార్ట్ అవ్వదు. ఇంజిన్‌లో కార్బన్ పేరుకుపోవడం ప్రారంభమవుతుంది. ఇంజిన్ జీవితకాలం తగ్గడం ప్రారంభమవుతుంది. వాహనం అకస్మాత్తుగా ఆగిపోతుంది. సైలెన్సర్, స్పార్క్ ప్లగ్ దెబ్బతింటాయి. వాహనం పికప్ తగ్గుతుంది. ఇంధనం నింపేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి: ఎల్లప్పుడూ గుర్తింపు పొందిన ఇంధన స్టేషన్ నుండి మాత్రమే పెట్రోల్ లేదా డీజిల్ వేసుకోండి. ఇంధనం నింపే ముందు మీటర్‌ను తనిఖీ చేయండి. ప్రిస్క్రిప్షన్ తీసు కోకుండా వెళ్లవద్దు. శుభ్రమైన కంటైనర్‌లో ఇంధనాన్ని పోయాలి. పెట్రోల్‌డీజిల్ నమూనాలో హైడ్రోమీటర్‌ను చొప్పించండి. పెట్రోల్ సాంద్రత 730 నుండి 800 మధ్య ఉంటుంది. అటువంటి ఇంధనాన్ని స్వచ్ఛమైనదిగా పరిగణిస్తారు. డీన్నీటి సాంద్రత 730 కంటే తక్కువ, 800 కంటే ఎక్కువ ఉంటే, అటువంటి ఇంధనం కల్తీ కావచ్చు. డీజిల్ సాంద్రత 830 నుండి 900 మధ్య ఉంటుంది.



# వాణిజ్యం

## సీనియర్ సిటిజన్లకు టాక్స్ రిటర్న్ దాఖలులో రకాలెన్నో!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 28:** సీనియర్ సిటిజన్లకు ఐటీఆర్ ఫారమ్ ఎంపిక వారి ఆదాయ వనరు మొత్తం ఆదాయంపై ఆధారపడి ఉంటుంది. ఆదాయపు పన్ను శాఖ వివిధ రకాల ఆదాయాల కోసం వేర్వేరు ఫారమ్‌లను ఉన్నాయి. వీటిని తమ పరిస్థితిని బట్టి ఎంచుకోవచ్చు. 60ఏళ్లు, 80ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లకు ఆదాయపు పన్ను శాఖ అనేక రకాల రాయితీలు, వివిధ నిబంధనలు ఉన్నాయి. కానీ మీరు మీ ఆదాయాన్ని సరిగ్గా ప్రకటించడానికి, పన్ను మినహాయింపు ప్రయోజనాన్ని పొందడానికి సరైన ఐటిఆర్ ఫారమ్‌ను ఎంచుకోవడం చాలా ముఖ్యం. సీనియర్ సిటిజన్లకు రూ.3,00,000 వరకు మినహాయింపు లభిస్తుంది. అయితే ఎక్కువ




మంది సీనియర్ సిటిజన్లకు (80 ఏళ్లు పైబడిన వారికి) రూ.5,00,000 వరకు మినహాయింపు లభిస్తుంది. సీనియర్ సిటీజన్లు కాని వారికి మినహాయింపు పరిమితి రూ. 2,50,000కు పరిమితం. 75 ఏళ్లు పైబడిన సీనియర్ సిటిజన్లు, వారి ఏకైక ఆదాయ వనరు పెన్షన్. ఒకే బ్యాంకులో వడ్డీ, ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేయడం నుండి మినహాయింపు పొందుతారు. కానీ మీరు గుర్తుంచుకోవాల్సిన విషయం ఏమిటంటే ముందుగా మీరు ఫారమ్ 12బిబిఎ ద్వారా డిక్లరేషన్‌ను పూర్తి చేసి, దానిని ఒక నిర్దిష్ట బ్యాంకుకు సమర్పించాలి. వారు దీన్ని పూర్తి చేసిన తర్వాత మాత్రమే వారు తమ ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయకుండా ఉంటారు. జీతం, అద్దె ఆదాయం, పెన్షన్, ఇతర వనరుల నుండి మొత్తం ఆదాయం రూ.50 లక్షల కంటే తక్కువ ఉన్న నివాసితుల కోసం ఐటిఆర్-1ను చాలామంది ఉపయోగించుకోగలుగుతారు. గత సంవత్సరంలో ఎప్పుడైనా ఒక కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్న లేదా ఈక్విటీషేర్లను కలిగిఉన్న ఏ సీనియర్ సిటిజన్ కూడా దీనిని ఉపయోగించలేరు. దీనితోపాటు భారత దేశం వెలుపల ఆస్తి ఉన్నవారు లేదా దేశం వెలుపలి వనరుల నుండి ఆదాయం సంపాదిం చే వ్యక్తులు ఈ ఫారమ్‌ను ఉపయోగించలేరు. ఐటిఆర్-2 సీనియర్ సిటిజన్ ఆదాయంలో షేర్లు, మ్యూచువల్ ఫండ్ల నుండి వచ్చే ఆదాయాలు లేదా ఒకటి కంటే ఎక్కువ ఇళ్ల యాజమాన్యంలోని ఆస్తిఉంటే, అప్పుడు అతను ఐటిఆర్-2 ఫారమ్‌ను ఎంచుకోవాలి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.